Issued on 20-2-'62

Volume V

No. 5

24th March, 1961
(Friday)

3rd Chaitra 1883 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

		Pages
Messages from the Council	...	570
re : The Andhra Pradesh (Telangana Area) Jagirs (Commutation) Regulation (Amendment) Bill, 1961	..	,,
re : The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1961	...	570–571
Calling attention to matters of urgent public importance.		
re · Licence given to Messrs Parry & Co , for opening a Fertiliser Factory at Visakhapatnam	...	571–574
Presentation of the Report of the Committee on Subordinate Legislation :	...	574
Point of information :		
re : Supply of copies of the Annual Reports of the Road Transport Corporation	...	574–578
Privilege motion :		
re : Inclusion of Sugarcane Cess in the General Fund of the State (Post-poned)	..	578–579
Annual Financial Statement (Budget, for 1961-62 :		
Voting of Demands for Grants :		
Demand No. XXVIII — Electricity — Rs. 7,05,83,800	...	579–597
Demand No. XLV—Capital outlay on Electricity Schemes—Rs 9,56,48,300 (Passed)		
Supplementary Estimates of Expenditure for 1960-61		
Demands for Grants for further expenditure for the year 1960-61 (Passed)	...	598–715
Government Bills :		
The Andhra Pradesh Contingency Fund (Amendment) Bill, 1961 (Passed)	...	715–717
The Andhra Pradesh Agricultural Produce and Livestock Markets Bill, 1961 (Referred to Joint Select Committee)	...	717–723

NOTE : *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II - Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Thirty sixth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 24th March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

MESSAGES FROM THE COUNCIL

re: The Andhra Pradesh (Telangana Area) Jagirs (Commutation) Regulation (Amendment) Bill, 1961.

Mr. Speaker: I have to announce that I received the following message from the hon. Chairman of the Legislative Council:

"In accordance with rule 174 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh (Telangana Area) Jagirs (Commutation) Regulation (Amendment) Bill, 1961 (L.A. Bill No. 3 of 1961) as passed and agreed to by the Legislative Council on the 21st March, 1961, without any amendment and signed by me".

re : The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1961.

Mr. Speaker. I have to annouce that I received the following message from the hon. Chairman of the Legislative Council:

"In accordance with rule 174 of the Rules of Procedure and conduct of Bussiness in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1961. (L. A. Bill No. 1 of 1961) as passed and agreed to by the Legislative Council on the 21st March, 1961 without any amendment and signed by me".

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUPLIC IMPORTANCE

re. Licence given to Parry & Co., for opening a Fertiliser Factory at Visakhapatnam.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, ఈ Fertilisers Factory గురించి ఈ మధ్యనే paper లో వచ్చింది. అమెరికా కంపెనితో కూడినటువంటి వారికి కేంద్రప్రభుత్వంవారు దానికి లైసెన్సు ఇచ్చినదని వ్రాయడంకూడా జరిగింది. మన ఆంధ్రరాష్ట్రములో ప్రత్యేకించి ఈ Fertilisers Factory ని ప్రభుత్వరంగములో, కొత్తగూడెంలో ఒకటి పెట్టాలని గత సంవత్సరం మన Finance మంత్రిగారు పేర్కొన్నారు కాని అటువంటిది ఏదీ తలపెట్టలేదు. దానికేమీ ఏర్పాట్లు చేయలేదు దాని విషయంలో ప్రభుత్వము ఈ నాటికి కూడా ఒక నిర్ణయం తీసుకోలేదు ఈమధ్య పత్రికలలో వచ్చినటువంటిదానిని బట్టి చూస్తే, అసలు దానిని జారవిడిచినట్లుకూడా అర్థం అవుతుంది విశాఖ పట్టణంలో ఉన్నటువంటి factory ని అమెరికా కంపెనీతో collude అయినటు వంటి వారికి ఇచ్చి వారికి లైసెన్సు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది తరువాత కొత్తగూడెముదికూడా వారికే ఇవ్వబోతున్నారని కూడా తలుస్తున్నాను. దీనిని public రంగములో నెలకొల్పాలని, అవసరమైతే రైతులవద్దనుంచి shares రూపములోనైనా డబ్బు వసూలుచేసి దానిని ప్రభుత్వ యాజమాన్య మున నడిపించాలని చెప్పినటువంటిది, ఈనాడు కనీసం అది మన ఆంధ్ర పెట్టుబడి దార్లకు కూడా దక్కకుండా ఇతరులకు ఇవ్వడమనేది ఏమాత్రం న్యాయం కాదు, సరిఅయినది కాదు. మన రాష్ట్రములో పరిశ్రమలు నెలకొల్పాలనేటు వంటి దానికి ఇది దోహదం ఇవ్వదు రెండవది, ఆంధ్రరాష్ట్రములోనే అనేక మంది పారిశ్రామికవేత్తలు మేము దీనిని నెలకొల్పుతామని ముందుకు వచ్చి నప్పటికి కూడా వారి కోర్కెను ప్రభుత్వము అంగీకరించక, వారికికూడా ఇవ్వక విదేశ వ్యక్తులకు ఇవ్వడానికి పూనుకొంటున్నది. అందులో ప్యారీకంపెనీ

వారితో ఒడంబడికకు వచ్చినారు అనేది చాలా విచారకరము. ప్రభుత్వరంగంలో ఎటూ నడవడంలేదుగదా, పోనీ ఆంధ్రదేశములో ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలు ముందుకువచ్చి మేము దీనిని నడుపుతామని అంటే అటువంటి అవకాశం వారికికూడా కలుగజేయకుండా పేరీకంపెనీకి దీనిని ఇవ్వడం ఏమాత్రం సరిఅయినటువంటిది కాదు ఇటువంటి చర్య మన ఆంధ్రదేశంలో పరిశ్రమలను నెలకొల్పుటకు ఏమాత్రం ప్రోత్సహించదు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రతించకుండా కేంద్రప్రభుత్వమే ఇటువంటి వైఖరి తీసుకోవడం చాలా విచారకరము. ఇదివరకు ఒకసారి చెప్పుతూ, కనీసం ఈ పరిశ్రమలను ఆంధ్ర రాష్ట్రములో ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలకైనా ఇవ్వాలని అసెంబ్లీ తరఫున మన ప్రభుత్వము కేంద్రప్రభుత్వానికి చెప్పేవిధంగా ప్రకటించారు. కనుక ఈ విషయంలో ఈ శాసనసభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానంకూడా తీసుకువచ్చి, ఆంధ్రదేశములో ఉన్న పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదార్లకు ఈ పరిశ్రమలు ఇవ్వవలెనని, ఆ విధముగా చేసినప్పుడే ఆంధ్రదేశములో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రోత్సాహం కలుగుతుందని, ఆ దృష్టితో చూచి ఈ పరిశ్రమను అమెరికావాళ్ళతో కూడినటువంటి పేరిస్ కంపెనీకి ఇవ్వకుండా, మన ఆంధ్ర పెట్టుబడిదార్లకే ఇవ్వవలెనని కేంద్రప్రభుత్వానికి తెలియపరచవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

*ముఖ్యమంత్రి (శ్రీ సంజీవయ్య) : అధ్యక్షా, గౌరవనీయసభ్యులు, విశ్వేశ్వరరావుగారు విశాఖపట్టణం Fertilisers Factry గురించి మాట్లాడుతూ కొత్తగూడెం విషయంకూడా దీనిలో చేర్చారు. కాని దానికి సమాధానం చెప్పవలసిన అవసరం లేదని భావిస్తున్నాను విశాఖపట్టణానికి సంబంధించి, అక్కడ Caltex శుద్ధి కర్మాగారం నుంచి వచ్చినటువంటి ఒక by-product, నేఫ్తా అనేటటువంటిది ఉన్నది దానిని ఉపయోగించి ఎరువును తయారు చేయడానికి అవకాశం ఉన్నది. అందువల్ల private రంగములో ఎవరికైనా licence ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని కేంద్రప్రభుత్వంవారు తెలియజేశారు. అంతేకాకుండా వారు applications కూడా call for చేశారు అవి 30-8-60 తేదీలోగా వారికి చేరవలెనని తెలియజేశారు దానికి Messers Birla Private Ltd., Messers, Seshasayi Brothers Ltd., Messers International Minerels and Chemical Corporation, Messers Kandeliwala Brothers, Messers Shaw Walles & Co., ఈ అయిదు కంపెనీల వారు applications పెట్టుకొన్నారు. అవన్నీకూడా కేంద్రప్రభుత్వం వారు పరిశీలన చేశారు. ఈ లోగా ఈ సమాచారము తెలిసి, ఇక్కడ ఆంధ్ర

ప్రాంతములో ప్రముఖ పారిశ్రామిక వేత్తగా ఉండేటటువంటి హరిశ్చంద్ర ప్రసాద్‌గారు 14-10-60 తేదీన ఒక అర్జీ కేంద్ర ప్రభుత్వం వారికి దాఖలా చేసుకొన్నారు. కాని కేంద్రప్రభుత్వంవారు 30-8-60 లోగా అర్జీ పెట్టుకోవాలని అన్నారు గనుక, అది అంతలోపల చేరని కారణంగా దానిని అంగీకరించడానికి వీలులేదని అన్నారు. ఆంధ్ర ప్రభుత్వంవారు, కొంత ఆలస్యమైనా ఆంధ్ర పారిశ్రామిక వేత్తకు కొంత సహాయం చేయాలనే ఉద్దేశంతో దానిని consider చేయాలని వ్రాసినా, దానిని వారు నిరాకరించినారు. ఈ విషయంలో లైసెన్సు మంజూరు చేసేటటువంటి అధికారము యావత్తూ కేంద్ర ప్రభుత్వమువారి సొత్తు. దాంట్లో మేము ఏమిచేయగలిగింది లేదు మేము చేయగలిగింది సిఫార్సు, ఆ సిఫార్సు చేయడం తటస్థించింది

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, కొత్తగూడెం గురించి చెప్పవలసినటువంటి అవసరం లేదన్నారు. కాని దానినికూడా విశాఖ పట్టణము Factory ని ఇచ్చిన వారికే ఇవ్వకుండా, ఒకవేళ దానిని ప్రభుత్వ రంగములో తీసుకొంటె సరే, లేకపోతే, ఆంధ్రదేశములో ఉండే పారిశ్రామిక వేత్తలకే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : 174 Rule క్రింద మామూలుగా మినిస్టరు Statement ఇచ్చిన తరువాత, మరేమీ లేదు. తమరు అనుమతి ఇస్తే చెప్పు తాను. కొత్తగూడెము విషయములో, అది ప్రభుత్వ రంగములో ఏర్పాటు చేయడానికి తలపెట్టబడినటువంటిది. అది అట్లా ఉన్నది అయితే ఈ లోగా ప్రభుత్వము దీనికి ఇంత ధనము ఎందుకు ఖర్చుపెట్టవలెను, ఇదే ధనాన్ని ఇంకా అనేక చిన్నచిన్న పరిశ్రమలకు ఉపయోగించవచ్చును. దానికి 4 కోట్లు వెచ్చించ డము కంటె, ఎవరైనా private రంగములో తీసుకొంటే, వారికి ఇస్తే మంచి దనే ఉద్దేశంతో ఉన్నది ఒకవేళ ఆ విధంగానే నిర్ణయం చేసుకొన్నట్లయితే, అది కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తాము. అప్పుడు కేంద్రప్రభుత్వము applications call for చేస్తారు ఆ సందర్భంలో కావలసివస్తే ఆంధ్ర పారిశ్రామిక వేత్తలకు Preference ఇవ్వాలని చెప్పుతాము, every thing being equal.

*شری مادهو راؤ (حوکل) ۔ سحر لینڈس کی تقسیم کے تعلق سے ڈسکشن کے لئے دو گھنٹه کا وقت جو عنایت فرمایا گیا ہے اسکے متعلق اسك هم کو سرکیولر اور جی۔ او۔ تقسیم نہیں کیا گیا ہے۔ وہ تقسیم کردیں تاکہ اوسکی روشنی میں هم بحث کرسکیں ۔

మిస్టర్ స్పీకర్ : 15 copies వచ్చినాయి ఇక్కడకు. అవి discuss చేసే వారు తీసుకొంటే సరిపోతుంది

شری مادھو راؤ - یہہ ایك اہم مسئلہ ہے اسلئے پورے ممبرس کو تقسیم کریں تو اچھا ہے -

శ్రీ డి. సంజీవయ్య 300 copies వచ్చినాయని అంటున్నారు

మిస్టర్ స్పీకర్ . అట్లయితే, అందరికి distribute చేస్తారు

Presentation of the Report of the Committee on Subordinate Legislation

**Sri R. Lakshminarasimham Dora (Tekkali) :* Sir, I beg to present to the House a copy of the fourth report of the Committee on Subordinate Legislation.

Mr. Speaker . Report presented.

POINT OF INFORMATION

re . Supply of Copies of the Annual Reports of the Road Transport Corporation

మిస్టర్ స్పీకర్ : రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ యొక్క annual reports, అది ఏర్పడి మూడు సంవత్సరాలయినా, యింతవరకు సభ ఎదుట ఉంచినారా ?

*విద్య, మోటారు రవాణాశాఖల మంత్రి (శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు): అది inquire చేయించాను. ఇంకా A. G. approval యివ్వలేదట. వారి approval లేనిదే annual report తయారుకాదు

మిస్టర్ స్పీకర్ : అయితే Public Accounts Committee పంపి విచారణ చేయించవచ్చునుకదా

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : అవి final stage లో ఉన్నవని Accountant-General చెప్పారు

మిస్టర్ స్పీకర్ . ఈ సెషన్ లోపల వస్తుందా ? లేక next meeting కు ready గా ఉంటే మెంబర్సు discuss చేయవచ్చును. మంచివి, useful recommendations చేయబడినవి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు · Ready అయితే యిస్తాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మంత్రిగారు చెబుతూ A. G. యొక్క పర్మిషన్ రాలేదని అన్నారు. ఆ కార్పొరేషన్ యొక్క బడ్జెట్సు ఉంటాయి కదా? అది మూడు సంవత్సరములనుంచి పనిచేస్తోంది. ఆ బడ్జెట్సు యిస్తే మనం చర్చించవచ్చునుకదా?

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వానికి ఆర్థిక సంబంధంగల యిటువంటి సంస్థల రిపోర్ట్సు ఏ పటి కాయేడు యీ హౌస్ టేబిలుమీద ఉంచాలి. A G తగాదాలు ఉంటే ఉంటాయి ఆడిట్ అబ్జెక్షన్సు సంగతి వేరు. ఏది ఎట్లావున్నా మనం ఒక కన్వెన్షన్ పెట్టుకొందాము మన బడ్జెటు టైముకు, ఇటువంటి సంస్థలకు సంబంధించి, ఆ సంవత్సరమునకు కాకపోయినా, క్రితం సంవత్సరానికి గవర్నమెంటుకు వచ్చిన Annual Reports, budget తో సహా యీ హౌసు టేబిల్ పైన ఉంచాలి. ఇకనుంచి ప్రభుత్వం ఆ విధంగా చేయాలి A. G. యొక్క objections, తగాదాలు నడుస్తూ ఉంటాయి త్వరగా తేలవు.

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు . గవర్నమెంటుకు వచ్చిన రిపోర్ట్సు తప్పక పెడతాము

మిస్టర్ స్పీకర్ . వస్తున్నవికదా!

శ్రీ ఎస్. బి పి. పట్టాభిరామారావు . ఇంకా రాలేదు, అదే తమకు మనవి చేశాను A G కంప్లీట్ చేస్తేగాని గవర్నమెంటుకురావు.

మిస్టర్ స్పీకర్ మూడేళ్ళనుంచి రాలేదా?

శ్రీ ఎస్. బి.పి. పట్టాభిరామారావు : రాలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు . బడ్జెట్ A G. కంప్లీట్ చేయటం ఏమిటో నాకు అర్థం కావటం లేదు

శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు · Annual Report మాట మనవి చేశాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు బడ్జెటు కాపీ యివ్వాలని స్పీకర్ గారు అడుగుతున్నారు. దానికి A. G. యొక్క పర్మిషన్ అక్కరలేదు. మన శాసన సభకు ఇచ్చేవాటికి A. G. పర్మిషన్ కావాలంటే ఏట్లా కుదురుతుంది? బడ్జెట్ ఇవ్వటానికి అభ్యంతరం చెప్పటం చాల fishy అనిపిస్తోంది

శ్రీ ఎస్. బి పి. పట్టాభిరామారావు . Annual Report ఇవ్వాలని స్పీకర్ గారు సెలవిచ్చారు

మిస్టర్ స్పీకర్ Annual Report అని చెప్పారు. ఏటేటా రిపోర్ట్సు వస్తూంటాయి కదా ? అందులో బడ్జెటు, Annual Report ఉంటాయి—

శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు అదికాదు. R T C అనేది autonomous body మనవద్ద మనం వారికి ఎంత డబ్బు ఇచ్చేది ఉంటుంది అంతకంటే మనవద్ద ఏమీ వుండదు వారి బడ్జెటు, వారి Annual Report లో ఉంటుంది. వేరే ఉండదు,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య R T. C వారికి బడ్జెటు ఉంటుంది, ఆ బడ్జెటు ప్రకారం work చేస్తారు—Annual Report గవర్నమెంటుకు పంపిస్తారు, ఒక కాపీ A. G కి కూడ పంపిస్తారు A G. దానిని పరిశీలించుటకు చాల టైము తీసుకుంటాడు లోకసభలో జరుగుతున్న పద్ధతి ఏమంటే—వారి బడ్జెటుయొక్క gist copy పార్లమెంటుయొక్క టేబుల్ మీద పెడుతున్నారు. Annual Reports budget తో present చేస్తున్నారు. A. G టైము తీసుకొనే దానికి మనం అభ్యంతరం చెప్పనవసరం లేదు కాని దానికోసం ఇది ఆగవలసిన అవసరం లేదు

మిస్టర్ స్పీకర్ : అది అక్కడ ఆచారమైతే మనంకూడ అనుసరిద్దాము If that is the practice there, I am going to adopt it here. We shall see. రేపు చూద్దాము. ఇంకా టైము ఉంది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అది ఎస్టిమేట్సు కమిటీకి యిచ్చారు, మంత్రిగారు తమకు కాపీ రావటంలేదు అంటారు ఇది ఏమిటో మాకు అర్థం కావటంలేదు. There is a budget of the R. T. C, and that has to be given to the Estimates Committee

మిస్టర్ స్పీకర్ అది Estimates Committee విచారణలో ఉన్నది కాబోలు

శ్రీ పి రాజగోపాల్‌నాయుడు (తవనంపల్లి). A. G. గారు వాటిని finalise చేయకుండ మూడేళ్ళ వరకు ఉంచుకుంటే ప్రభుత్వం త్వరగా పంప మని వారిని అడిగే అధికారం లేదా ?

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : మనకు Audited Statement రావాలి. A. G, final గా ముద్రవేస్తే Annual Statement అనిపించుకొంటుంది తప్ప, R. T. C. వారు ఏవో అంకెలు ఇచ్చి దానికి Annual Report క్రింద అంగీకరించాలంటే వీలులేదు. కాని Audited Statement కొరకు మరీ

రెండు, మూడు సంవత్సరాలు తీసుకోనకుండా పది, పన్నెండు మాసాలలో తెప్పించి సభముందు ఉంచాలి

The Minister for Finance (*Sri K. Brahmananda Reddy*): If you can kindly excuse my intervention, I will let you know by tomorrow or day after the position in the matter so that on some facts we can discuss.

శ్రీ యన్. పి. చెంగల్వరాయనాయుడు (వేపంజేరి): ఈ Road Transport Corporation కు ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఆ కమిటీ రిపోర్టు మనకు రాదు. సరిగా రిపోర్టు పంపని కమిటీలను రద్దుచేసి వేరే కమిటీని ప్రభుత్వం ఎందుకు వేయకూడదు ?

శ్రీ యస్ బి పి. పట్టాభిరామారావు ఆ కార్పొరేషన్‌కు Board of Directors ఉన్నారు. గవర్నమెంటు nominate చేసింది. Chief Secretary మొదలైనటువంటివారు ఉన్నారు. ఆ బోర్డు క్రింద వారు పనిచేస్తున్నారు

శ్రీ యన్. పి. చెంగల్వరాయనాయుడు . రిపోర్టు పంపుటలో కాలహరణం చేస్తున్నప్పుడు కార్పొరేషన్ అధికారులపైన చర్య తీసుకొనే అధికారం లేదా? సక్రమంగా రిపోర్ట్సు వచ్చేట్లు ఎందుకు చేయకూడదు ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : మనం appoint చేసినంత మాత్రాన వారు మన subordinates కాదు. అది autonomous body అయి ఉన్నది. తప్పులుచేస్తే కమిటీని వేసి విచారణ చేయవచ్చు. వారే Expert Committeeని వేసుకొన్నారు. ఆ రిపోర్టు వచ్చింది , disscuss చేస్తున్నారు వారియొక్క replies తో తమముందు పెడతారు తేడాలు ఉంటే సరిదిద్దుకోవచ్చును. మనం ఊహించి వారు తప్పు చేస్తున్నారనంటే, అది న్యాయంగా కనిపించుట లేదు. అది అటానమస్ సంస్థ I take exception. They are not our subordinates You must give them freedom. After all, it is a very big scheme. Nationalisation of transport is not a very small scheme. When done, that magnitude is also difficult.

మిస్టర్ స్పీకర్ · ఇన్ని కోట్ల రూపాయలు గవర్నమెంటు ఖర్చుపెట్టేటప్పుడు, దానిని గురించి తెలుసుకొనే హక్కు శాసనసభకు ఉన్నది. తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు దానిని గురించి మనకేమీ తెలియదు. మూడు సంవత్సరాలైంది. మనదగ్గరకు ఒక యాన్యువల్ రిపోర్టు రాదు.

దాని బడ్జెటు ఏమిటో తెలియదు. దాంట్లో రోజు రోజుకు నష్టము వస్తున్నది, లాభం రావటంలేదు. ప్రజలకు ఇన్‌కన్వీనియన్స్ కలుగుతున్నదనే అభిప్రాయము ఉన్నది. ఈ పరిస్థితుల్లో ఉన్నప్పుడు, శాసనసభయొక్క ఒపీనియన్ ప్రభుత్వము తీసుకోవటము మంచిది ప్రభుత్వం కూడ ఏమి చేస్తున్నారో శాసనసభకు చెప్పటం మంచిది ఎంత త్వరగా వీలయితే, అంత త్వరగా శాసనసభ ముందుకు తీసుకురండి

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు . అధ్యక్షా, తమరు చేసిన సూచన చాలా విలువైనది నెక్స్టు సెషన్‌లో చూద్దాము అని తమరు అన్నారు అది మంచిగా ఉన్నది.

శ్రీ ఎన్.పి చంగల్రాయనాయుడు . బస్సులు నేషనలైజ్ చేశారు. అక్కడ మూడు సంవత్సరాలుగా లాభం వస్తున్నదో, నష్టము వస్తున్నదో తెలియదు. కృష్ణాజిల్లాలో ప్రజలెంత కష్టడుతున్నారో తమకు తెలుసు కాబట్టి దానికి సంబంధించిన విషయాలు మనముందుకు రాకపోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : వచ్చే మీటింగులో వెంటనే ఆ సబ్జక్టు తీసుకొందాము. ప్రభుత్వం శ్రద్ధవహించి, అప్పటికి అది తీసుకువస్తే బాగుంటుంది. అనంతరామ కృష్ణన్ కమిటీ వేశారు. వారిచ్చిన అభిప్రాయం ఏమిటో, అదికూడ అసెంబ్లీ ముందుకు తీసుకువస్తే గౌరవసభ్యులందరకు తెలుస్తుంది

PRIVILEGE MOTION

re . Inclusion of Sugarcane Cess in the General Fund of the State

మిస్టర్ స్పీకర్ · ఇక తర్వాత సబ్జక్టుకు వెడదాము— ఇప్పుడు సభాహక్కుల తీర్మానము ఒకటి ఉన్నది సుగర్ కేన్ సెస్సు, సుగర్ కేన్ సెస్సు యాక్టు ప్రకారంగా కొన్ని పనులకే వినియోగించాలిగాని, అట్లా వినియోగించకుండా జనరల్ బడ్జెటులో కలపటం సరైనదా, కాదా, అనే విషయం ఉన్నది. "జనరల్ బడ్జెటులో కలపము, చెఱుకుపంట ఏరియాలలో ప్రత్యేక పనులకు వినియోగిస్తాము" అని చెప్పటం జరిగింది. లైబ్రరీ సెస్సు, ఎడ్యుకేషనల్ సెస్సు, లోకల్ సెస్సు, లాండ్ సెస్సు— మొదలైనవి ఉన్నవి అవి ఆయా పనుల కొరకే ఖర్చుపెట్టబడుతుందనే ప్రిజంప్షన్ మీద నేను రూలింగ్ ఏమి ఇచ్చానంటే— సెస్సు టాక్సు కాదుకాబట్టి, సుగర్ కేన్ సెస్సు బిల్లు మనీ బిల్లు కాదని రూలింగ్ ఇచ్చాను. ఇప్పుడు మంత్రిగారు సుగర్ కేన్ సెస్సు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో జమకట్టుకొన్నామని చెప్పారు ఉయ్యూరు సుగర్ ఫ్యాక్టరీ

పంచవర్ష ప్రణాళికలో మొత్తము భారతదేశము విద్యుచ్ఛక్తి పథకాలక్రింద కేటాయించిన మొత్తము 975 కోట్లను 1112 కోట్లకు పెంచుటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు తెలిసిన వార్తలు కొంత ఆశాజనకంగా ఉన్నవని మనవిచేస్తున్నాను విద్యుచ్ఛక్తి శాఖలో ప్రస్తుతం ఉన్న కన్‌స్ట్రక్షన్ మరియు ఆపరేషన్ భాగములు విడివిడిగా ఉండటంవల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నవని, యీ రెండు భాగాలకు సరైన కో-ఆర్డినేషన్ ఉండటంలేదని గౌరవ సభ్యులు కొంతమంది—శేషాద్రిగారు, రాజగోపాలనాయుడుగారు—నొక్కి వక్కాణించారు ఆ రెండుశాఖలను కలిపి, ఒకే సూపరెంటెండింగ్ ఇంజనీర్ క్రిందకు తెచ్చి రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థ అధ్వర్యము క్రింద ఆ సర్కిల్సును పునర్నిర్మాణము చేయటానికి ఒక పథకాన్ని విద్యుచ్ఛక్తిసంస్థ పరిశీలన చేస్తున్నది. త్వరలోనే దీనిపైన ఒక నిర్ణయము తీసుకొంటాము

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ప్రభుత్వంయొక్క అధ్వర్యము, క్రిందను, distribution system రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుక్రిందను ఉన్నాయి. ఇట్లుగాక విద్యుచ్ఛక్తికి సంబంధించిన అన్ని విషయాలను తమరే ఒప్పగించవలసింది అని అట్లు చేసిన ఎడల చాల విషయాలలో త్వరిత పురోగతికి అవకాశాలు ఉంటాయని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఈ మధ్యనే ఒక తీర్మానాన్ని pass చేశారు. అదికూడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. Department ఉద్యోగులకు తగినన్ని అధికారాలు లేనందువలన agreement విషయంలోను, విస్తరణ పథకాల మంజూరు విషయంలోను చాల జాప్యం జరుగుతోంది అని ఈ అధికారాలను వికేంద్రీకరించ వలెనని శ్రీ రాజగోపాలనాయుడుగారు ప్రత్యేకంగా సూచించినారు ఈ విషయమై కొన్ని ప్రతిపాదనలు Chief Engineer గారు యీ మధ్యనే పంపినారు, అవి ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉన్నాయి త్వరలోనే నిర్ణయాలు తీసుకోగలమని గౌరవసభ్యులు రాజగోపాలనాయుడు గారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను వ్యక్తిగతంగా ఆ సూచన బాగా ఉన్నదని నేను భావిస్తున్నాను Department లోని అవినీతి, లంచగొండితనాలవల్ల service connection ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోంది అని పలువురు సభ్యులు ప్రస్తావించారు అవినీతి లంచగొండితనం నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగుచర్యలు యిదివరకే తీసుకుంటున్నది. Specific cases ను, ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకువచ్చినట్లయితే తగు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వానికి మరింత సహాయపడగలరు అని సభ్యులకు మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయపు పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటలో తగినంత ప్రాముఖ్యం ఇవ్వడం లేదని కొందరు పేర్కొన్నారు. ఇది సరైనటు

వంటి అభిప్రాయంకాని, విమర్శగాని కాదని తమకు మనవి చేస్తున్నాను. సేద్యానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయు విషయానికి ఎప్పుడూ తగిన ప్రయారిటీ ఇవ్వబడుతూనే ఉన్నది. దీని విషయమై నేను చాలసార్లు ప్రకటనను చేసినాను. ప్రకటనలు చేయడం మాత్రమే కాదు ఈ శాఖకు సంబంధించిన ఉన్నతాధి కారులతో కూడ ఈ విషయం చెప్పినాము. దానికే ప్రత్యేక ప్రయారిటీ ఇస్తూ ఉన్నాము. గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు రాబడిని 10% నుంచి తగ్గిస్తేగాని వెనుకబడిన ప్రాంతాలకు త్వరితగతిని సరఫరా చేయడం కాదనికూడ పలువురు సభ్యులు పేర్కొన్నారు లోగడ ఈ రాబడి 11% నుంచి 10% కు తగ్గించబడింది ఇట్లా చేయడానికి కారణం—వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా సరఫరా చేయాలనే ఉద్దేశ్యమేగాని మరొకటికాదు 10% rate ను నిర్ణయించడానికి ఈ క్రిందివిషయాలు పరిగణనలోకి తీసుకోవలసిఉంటుంది పెట్టుబడిమీద వడ్డీ తరుగుదల operation మరియు maintenance charges, ఈ పథకాలయొక్క విద్యుచ్ఛక్తి కిమ్మత్తు, ఖర్చుచేసిన ధనమునకు తగురాబడి రానిఎడల అది నష్టదాయకంగా ఉంటుంది. కాబట్టి దీనిని ఇంకా తగ్గించడం ఉచితంగా నేను భావించడం లేదు. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించుట అనుచితం కాదు అనుకుంటాను. శ్రీ బసవమానయ్యగారువిద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతముతో పోలుస్తూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రాంతం గురించి ప్రభుత్వం ఏమి శ్రద్ధ వహించడం లేదని ఆరోపణ చేసినారు ఈ క్రింద ఉదహరించిన అంకెలు వారు చెప్పిన విషయం సరైనది కాదని ఋజువు చేస్తాయని నేను భావిస్తున్నాను, 1-11-56వ తేదీనాటికి ఆంధ్ర ప్రాంతంలో 800 గ్రామాలకుగాని పట్టణాలకుగాని విద్యుచ్ఛక్తి సరఫరా ఉండగా తెలంగాణా ప్రాంతంలో 20 గ్రామాలకు పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది అనే విషయం గౌరవ సభ్యులు గుర్తుంచుకోవలసి యున్నది రెండవ ప్రణాళిక అంతమునకు (31-3-61 తేదీనాటికి) ఆంధ్రప్రాంతంలో 2320 గ్రామాలకు, తెలంగాణా ప్రాంతములో 480 గ్రామాలకు పెరిగింది. పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో 2 వ ప్రణాళికలో తెలంగాణా ప్రాంతములో గ్రామ విద్యుదీకరణకు 70 లక్షల 90 వేల రూపాయలు కేటాయించబడి 77 గ్రామాలకు మాత్రమే సరఫరా చేయుటకు ఉద్దేశించబడింది ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం మొత్తం 460 గ్రామాలకు సరఫరా చేయబడి షుమారు 5 కోట్లు ఖర్చు చేయబడింది. అనగా ప్రభుత్వం తెలంగాణాకు ప్రత్యేకమైన కృషి చేసినదని దీనివల్ల సుస్పష్టమవుతున్నది. ప్రతిపక్షంలో ప్రముఖ సభ్యులైన కాశిరెడ్డిగారు మద్రాసు రాష్ట్రంలో రెండవపంచవర్ష ప్రణాళికలో మొదలు కేటాయించబడిన మొత్త 55 కోట్ల రూపాయలు కాగా 78 కోట్లు

ఖర్చుచేయబడింది అని ఆంధ్రలో 35 కోట్లు మాత్రమే ఖర్చు అయింది అని. మద్రాసులో విద్యుదుత్పాదకశక్తి 5,75,000 కిలోవాట్లు కాగా సరఫరా చేయబడ్డ గ్రామాలు 10 వేలు, ఆంధ్రరాష్ట్రంలో ఉత్పత్తి 2,20,000 కిలోవాట్లు కాగా 1500 గ్రామాలకు మాత్రమే సరఫరా చేయబడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద మొదట కేటాయించబడిన మొత్తం రు. 27,58,00,000 అయినప్పటికి మొత్తం 32 కోట్ల 50 లక్షలరూపాయలు ఖర్చు అయిందని అంచనా వేయడం జరిగింది మద్రాసురాష్ట్రంలో నీటిపారుదల పథకాలకు తక్కువమొత్తం కేటాయించ బడడంవల్ల విద్యుచ్ఛక్తి పథకాలకు ఎక్కువమొత్తం లభిస్తున్నది మన రాష్ట్రం కన్నా అనేక సంవత్సరాలకు పూర్వమే మద్రాసులో విద్యుచ్ఛక్తి అభివృద్ధి ప్రారంభించబడింది అందుచేత అక్కడ ఎక్కువ అభివృద్ధి కనుపించుచున్నది 1—10—1953 తేదీన ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు 300 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా పొంది ఉండగా గత 7½ సంవత్సరాలలో 2500 గ్రామాలకు అదనంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది 1960-61 లో తలపెట్టిన 400 గ్రామాలలో డిశంబరు ఆఖరకు 220 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది అని, మిగిలిన గ్రామాలు మార్చిలోగా పూర్తిచేయబడునా అనే సందేహము కలుగుతోంది అని కూడ కాశిరెడ్డిగారు చెప్పినారు ఇప్పటికి 350 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడము జరిగిపోయింది మిగిలిన గ్రామాలకు సంబంధించిన పనులు కూడ చాలవరకు పూర్తి అయినాయి ఈ నెలాఖరు లోగానే మిగతా వాటికి కూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది అని తెలపడానికి సంతోషిస్తున్నాను కాబట్టి గౌరవ సభ్యులకు అందులో ఏమి సందేహము ఉండవలసిన అవసరము లేదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో నీటి పారుదలకు 76 కోట్ల రూపాయలు కేటాయించగా విద్యుచ్ఛక్తికి రూ. 64 కోట్ల 94 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించ బడింది అని యిందులో గ్రామీణ విద్యుద్దీకరణకు 9 కోట్ల 25 లక్షల రూపాయలు లభిస్తున్నదని, ఇది ఏ మాత్రము చాలదు అని కూడ సభ్యులు చెప్పినారు. నాగార్జునసాగర్ వంటి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు రాష్ట్ర ఆధ్వర్యమున జరుగుతూ ఉండడము వల్ల నీటి పారుదల పద్దుక్రింద అధిక కేటాయింపు తప్పనిసరి అయింది ప్రణాళిక కాలములో యితర పద్దులనుండి సర్దుబాటువల్ల విద్యుచ్ఛక్తి పథకాలకు అదనపు మొత్తమును కేటాయించడానికి ఇదివరకు నేను మనవిచేసినట్లుగా ప్రత్యేక ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. మొత్తం మనకు 305 కోట్లు మాత్రమే కేటాయించబడి ఉండగా దేనిలోనుంచి తీసివేయమంటారో దీనికి వేయమంటారో నిర్మాణాత్మకంగా సూచనలు చేయ

మని గౌరవ సభ్యులను నేను అడిగినాను. దాని ఫలితంగానే కాబోలు నాగార్జున సాగర్ ను State Sector లో నుంచి తీసివేసి Central sector లో వేయవలసిందిగా భారతదేశానికి సంబంధించిన దానిగా వేయమని చెప్పినారు. ఇది క్రొత్త విషయం ఏమీకాదు. దానికోసం మనరాష్ట్ర ప్రభుత్వం ఎంతైనా ప్రయత్నంచేసినది. ఈ సందర్భంలో ఒక విశేషణం నేను వాడినప్పటికీ తప్పులేదని అనుకుంటున్నాను భగీరథ ప్రయత్నము చెసినాము. ఆ ప్రయత్నము కొనసాగలేదు. Damodar Valley project విషయం భక్రానంగల్ విషయము, యింకా యితర విషయాలు ఉదాహరణగా చూపి కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పడం కోసం ప్రయత్నం చేసినాము. మొదటి పంచవర్ష ప్రణాళికలో చేసినటువంటి కార్యాలను పట్టుకొచ్చి అంతా సర్దుబాటు చేసుకున్న తరువాత రెండవ పంచవర్ష ప్రణాళికలో యిప్పుడు మళ్ళీ చేయమంటే సాధ్యం కాదు అని వారు నిరాకరించడం జరిగింది. భారతదేశ ప్రాజెక్టులలో దానిని చేర్చుకుని భారతదేశానికంతకు సంబంధించిన ప్రాజెక్టుగదా అని వారు treat చేసి ఉంటే చాల బాగా ఉండేది. సుమారు 50-56 కోట్ల రూపాయలు కలిసి రావడానికి వీలు ఉండేది హెచ్చు భాగం electricity మీద వేయడానికి వీలు ఉండేది. ప్రయత్నలోపం ఏమాత్రం చేయలేదు. సభ్యులు అందరియొక్క సహకారంతో శాసనసభ యొక్కబలంతో తమయొక్క ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పడంకోసం, కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడంకోసం సర్వవిధాల ప్రయత్నం చేసినాము. ప్రయత్నం కొనసాగనప్పుడు దేనిలోనుంచి తీసివేయమంటారు. విద్యలోనుంచి తీసివేయమంటారా? వైద్యంలోనుంచి తీసివేయమంటారా? వ్యవసాయంలో నుంచి తీసివేయమంటారా? Civil works లో నుంచి తీసివేయమంటారా? రోడ్లలోనుంచి తీసివేయమంటారా? లేకపోతే భవనాలలో తగ్గిద్దాము అంటారా? ఏమి చేద్దాము అనే విషయం చెప్పకుండా ప్రత్యేకంగా దీనికి కేటాయించలేదు అంటే అది కొంచెం కష్టమైనటువంటి విషయమే. అయితే ఒక అవకాశం ఉన్నది. ప్రణాళిక మంత్రిగారితో, ఆర్థిక శాఖామాత్యులతో చర్చించినాను. కొన్నికొన్ని డిపార్టుమెంటులలో ప్రత్యేకంగా కొన్ని శాఖలలో కొంత మిగల డానికి అవకాశం ఉన్నది. అది అంతా ప్రత్యేకంగా విద్యుచ్ఛక్తికి ఉపయోగిస్తాము పునశ్చరణ చేసినందుకు మన్నించండి.

తరువాత వెనుకబడిన ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాకు కావలసిన 10% return కు తగ్గించవలసిందిగా వారు చెప్పారు. దానికి ముందే నేను సమాధానం చెప్పాను. పంపు సెట్సు విషయంకూడ నేను ఇంతకుముందే చెప్పడము జరిగింది. వెనుకబడిన ప్రాంతాలైన పొదిలి, దర్శి, గిద్దలూరు ప్రాంతాలలో చాలాకాలం క్రితమే స్కీమ్సు మంజూరు అయినప్పటికి యింతవరకు

అమలు జరుపలేదని శ్రీ కాశిరెడ్డిగారు చెప్పారు. మంజూరైన స్కీమ్ములను బడ్జెటులో సొమ్మునుబట్టి వీలైనంత త్వరలో అమలు జరుపడానికి ప్రయత్నాలు జరుపబడుతున్నాయి పొదిలి నుండి కంభానికి తదుపరి గిద్దలూరుకు లైన్సు వేయబడుతున్నాయి.

బిల్లుకలెక్టర్సు యొక్క రివైజ్డు స్కేలును 1-11-58 నుండి అమలు జరుపవలసి ఉండగా 18-8-60 నుండి అమలు జరుపుతున్నారు-ఇది న్యాయము కాదు అన్నారు. బిల్లుకలెక్టర్సు యొక్క కాడర్ నిర్ణయం Pay Committee Report లో లేనందువలన వారి స్కేల్సు తిరిగి 18-8-60 న ప్రభుత్వం రివైజు చేయడంవలన ఆ వేదిక నుండియే యివ్వడానికి వీలవుతుంది. 1953 55 మధ్య కాలములో హెచ్చు మొత్తములకు కంట్రాక్టు యిచ్చినట్లుగా ఆడిట్ రిపోర్టు వలన తెలియుచున్నది అన్నారు లోగడకూడ పనులు తక్కువ టెండర్సుకే యివ్వండి 1956 నుండి క్రమేణా విస్తరణ పథకాలన్నీ కూడ డిపార్టుమెంటు నిర్వహించుతున్నారు శ్రీమతి రుక్మిణీదేవిగారు ద్వితీయ ప్రణాళికాకాలములో మడకసిర తాలూకాలో ఒక్క మడకసిరకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిందని, యితర గ్రామాలకు యివ్వబడలేదని చెప్పారు 1961-62 వ సంవత్సరములో మడకసిర తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం సుమారు రెండు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. మిగిలిన గ్రామాలకుకూడా స్కీమ్సు తయారవుతున్నాయి. కొన్ని గ్రామాలలో యిండస్ట్రియల్ లైసెన్సెస్ స్థానికసంస్థల ద్వారా ఎలక్ట్రిసిటీబోర్డుకు ఇవ్వబడుతున్నవి. తద్వారా అగ్రిమెంటు ఇచ్చిన పార్టీస్ నష్టపడుతున్నాయని, అందుచేత స్థానికసంస్థలు లైసెన్సు ఇస్తేనే గాని ఎలక్ట్రిసిటీబోర్డు లైసెన్సు తీసుకొనగూడదని వారు సూచించారు అగ్రిమెంటు యిస్తేనేగాని పని ప్రారంభించడానికి వీలులేదనే విషయాన్ని నేను పునశ్చరణ చేయనవసరంలేదు. స్థానికసంస్థల నుండి లైసెన్సు వచ్చేదాకా ఆగితే పని ఎంతో ఆలస్యం అవుతుంది. పని త్వరగా పూర్తిచేయక పోతే కన్స్యూమర్ నష్టపడతాడు. అయితే ఇవన్నీ సాధ్యమైనంత శీఘ్రంగా కావడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను

మిత్రులు, గౌరవసభ్యులు, శ్రీ పి. గోపాలురెడ్డిగారు మద్రాసు నుండి ఆంధ్రకు బదలాయింపబడిన సత్యవేడు ప్రాంతానికి కావలసిన పదిలక్షల ప్రత్యేక గ్రాంటుగూర్చి మాట్లాడారు. అది పరిశీలనలో ఉంది అది సాధ్యమవుతుందేమో ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను.

తృతీయ ప్రణాళికాంతం వరకు రాష్ట్రంలోని ప్రస్తుతపు విద్యుదుత్పాదక శక్తి లోడిమాండునకైనా సరిపోతుందా; తరువాత—యీ పద్దుక్రింద కేటా

యించబడిన ధనం సరిపోతుందా? అని వారు ప్రశ్నించారు దానిని సాధించ డానికి కనీసం 90 కోట్ల రూపాయలైనా అవసరమవుతుంది కాని, ధనాభావం వలన 64 కోట్ల 94 లక్షలరూపాయిలు మాత్రమే కేటాయించడం జరిగింది ఇంకా ఎక్కువ సొమ్మును కేటాయించడానికి ప్రయత్నిస్తున్నామని నేను పునరుద్ఘాటన చేయవలసివస్తున్నది

నల్లగొండ జిల్లాలో చాలా అభివృద్ధి జరిగిందని, అయినా యింకా ఎక్కువ స్కీమ్సు మంజూరు చేయాలని నరసయ్యగారు అన్నారు కేటాయించబడిన సొమ్ము తెలంగాణాలోని అన్ని జిల్లాలకు రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంస్థద్వారా రూపొందించబడి కొన్ని సూత్రాల ప్రకారం సమానంగా పంచబడుతుంది ఈ సంస్థ నల్లగొండ జిల్లాలో పదిలక్షల రూపాయలు ఖరీదుచేయు 13 పథకాలు మంజూరుచేయడం జరిగిందని వారికి తెలుపడానికి సంతోషిస్తున్నాను అన్ని జిల్లాలకంటె నలగొండజిల్లా వెనుకబడింది గనుక ఆ జిల్లాగూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మనవిజేస్తున్నాను

గ్రామాలలో వ్యవసాయపు పంపుసెట్లకు సంబంధించి విద్యుచ్ఛక్తిసరఫరా వెంటనే జరగడంలేదని విమర్శచేశారు. దానికి కూడా నేను యింతకు ముందే సమాధానం చెప్పాను. స్కీమ్సు మంజూరు అయిన వెంటనే ఆయా ప్రాంతాలకు వెంటనే సరఫరా చేయబడుతుందని మనవిజేస్తున్నాను

శ్రీ శేషాద్రిగారు భైరవానితిప్ప ప్రాజెక్టునుండి వేయవలసిన లైన్సు నుండి యిరుప్రక్కలనున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరినారు. ఈ లైను యిర్రిగేషన్ డిపార్టుమెంటు అధ్వర్యాన వేయబడినవి అంతే గాక, యీ లైన్సు పోవు త్రోవలో గ్రామాలు లేవు. అందుచేత రాయదుర్గం నుండి తాళ్ళకిర్ వరకు వేరే లైన్సుద్వారా సప్లయి చేయడానికి స్కీము శాంక్షన్ చేయబడింది. అందువలన గౌరవ సభ్యులు తమదగ్గర గ్రామాలకు విద్యుచ్ఛక్తి రాదేమోనని అనుమానపడవలసిన అవసరము లేదని హామీ యిస్తున్నాను

శ్రీమతి జయలక్ష్మిదేవమ్మగారు మొత్తం రాష్ట్రంలో అనగా—ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఒకే విద్యుచ్ఛక్తి రేట్లు అమలుజరగాలని చెప్పారు. ఈ విషయం రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంస్థయొక్క పరిశీలనలో ఉంది త్వరలోనే ఒక నిర్ణయం గైకొనబడుతుంది మహబూబ్‌నగర్ జిల్లాలో ఆంధ్రరేట్లు అమలుజరపడానికి ఉత్తర్వులు జారీచేయబడ్డాయని తెలుపుతున్నాను.

శ్రీ బసవమానయ్యగారు ప్రభుత్వంచే జారీచేయబడిన శ్వేతపత్రములో తెలంగాణా ప్రాంతంలో 19 గ్రామాలనుండి 384 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిందని—యీ లెక్కలు తప్పు అన్నారు. ఇదే కాలంలో ఆంధ్ర ప్రాంతంలో 150 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిందనే విషయాన్ని అనుమానించారు ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయానికి తెలంగాణా ప్రాంతములో 19 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా అయినదనే మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం తెలంగాణా ప్రాంతంలో సమగ్రమైన విద్యుచ్ఛక్తి ప్రణాళిక లేనందువలన ఆంధ్ర ప్రాంతములో జరిగినంత త్వరగా తెలంగాణా ప్రాంతములో విద్యుచ్ఛక్తి సరఫరా జరగనిమాట వాస్తవము అయినప్పటికి ఆంధ్రప్రదేశ్ అవతరణ అయిన వెంటనే తెలంగాణా హైడ్రో థర్మల్ స్కీము అనే పథకంక్రింద త్వరితగతిని కొన్ని గ్రామాలకు లైన్సు రూపొందించడం జరిగింది. డీసెల్ యంత్రాల ద్వారా విద్యుచ్ఛక్తి సరఫరా జరిగింది తదుపరి లైన్సు వేయగానే యీ డీసెల్ యింజన్సు మరి కొన్ని మారుమూల ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడము జరిగింది. ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం తెలంగాణా విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించినంతవరకు తగినంత ప్రయత్నం జరిగిందని చెప్పడంలో నా కెంతమాత్రం సందేహం లేదు

నారాయణఖేడ్ తాలూకాలో ఒక్క గ్రామానికి మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా జరిగిందని చెప్పారు. ఈ తాలూకాలో మర్దా, కల్లేరు, రేగోడి మొదలగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు పథకాలు రూపొందించబడ్డాయని, త్వరలోనే యీ గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి లభ్యం కావచ్చునని వినవిచేస్తున్నాను

నర్సపూర్ తాలూకాలో ఒక గ్రామానికి యివ్వబడిందని, తక్కిన గ్రామాల విషయం అశ్రద్ధ చేయబడిందని చెప్పారు. నర్సపూర్ తాలూకాలో సిరిపోతె, తనుగుంట్ల, సివంపేట, దొంతి, పెద్ద గొట్టిముక్కల, ఎదులాపురం, మసరాలపల్లె, దౌలతాబాద్, దోమారం, చాంది మొదలగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి పరఫరా చేయుటకు యిన్వెస్టిగేషన్ చేయబడిందని త్వరలోనే పథకాలు మంజూరుచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవి జేస్తున్నాను. ఆందోల్ తాలూకాలో పాపన్నపేట మొదలగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడలేదన్నారు పాపన్నపేట తాలూకాలో తక్మల్, దామారం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు స్కీమ్సు రూపొందించబడుతున్నాయి.

అప్లికేషనులిచ్చినతరువాత వీరు సప్లయి చేయడంలో చాల ఆలస్య మవుతోందని చెప్పారు. Current వున్న గ్రామాలలో సాధ్యమైనంత త్వరలోనే సప్లయి యివ్వబడుతున్నది. 1961 వ సం. లో రాష్ట్రి విద్యుచ్ఛక్తి సంస్థకు యిచ్చిన 385 లక్షల రూపాయలలోను 150 గ్రామాలు ఆంధ్రలోను, 25 గ్రామములు మాత్రమే తెలంగాణాలోను విద్యుచ్ఛక్తి సౌకర్యములు పొంద బడునని చెప్పబడినది. దీనికి ఆధారమేమిటని అడిగారు. 1961-62 లో రాష్ట్రి విద్యుచ్ఛక్తి సంస్థకు లభ్యమగు 385 లక్షల 25 వేలలోను ఆంధ్రలో 150 గ్రామాలకు, తెలంగాణాలో 75 గ్రామాలకు సప్లయి యిచ్చుటకు వీలుంటుంది. గౌరవసభ్యులు 75 కు బదులు 25 అనుకున్నారనుకొంటున్నాను. మహబూబ్ నగర్ ఎలక్ట్రికల్ అండర్ టేకింగువారికి యింతవరకు compensation యివ్వ బడలేదనే విషయంకూడ చెప్పారు. వీరి accounts తేలనందువల్ల compensation విషయం అంచనా వేయడానికి కొంతకాలం పడుతుంది దీనిని శీఘ్రం గానే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

స్వతంత్రపార్టీ నాయకులైన శ్రీ రాజగోపాల నాయుడుగారు జిల్లాలలో వున్న వ్యవసాయ బావులనుబట్టి జిల్లాలకు బడ్జటు కేటాయించాలనీ, చిత్తూరు జిల్లాలో ఎక్కువ బావులు ఉన్నాయి కాబట్టి అట్టి ప్రాంతాలకు ఎక్కువగా కేటాయించాలనీ చెప్పారు వారు అట్లు చెప్పడం సహజం. వారు ప్రత్యేకంగా రైతుపక్షపాతి కూడాను. అందులో న్యాయం ఉన్నమాట వాస్తవమే. కాని, అన్ని జిల్లాలలోను బావుల ద్వారానే వ్యవసాయం కొనసాగించబడడం లేదు. కాబట్టి జిల్లాలవారిగా బడ్జటు విభజన చేయడం సమంజసం కాదని అనుకొంటు న్నాను. ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో current rate ను సమానం చేయా లనీ, ఇప్పుడున్న అగ్రికల్చర్ రేటుకు బదులు 6 నయాపైసల రేటు ఇవ్వాలనీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి విద్యుచ్ఛక్తి సరఫరా పొందుతున్న గ్రామాలకు మాత్రమే తెలంగాణా రేట్లు అమలులో ఉన్నాయి. ఆ తరువాత విద్యుచ్ఛక్తి పొందిన అన్ని గ్రామాలకుకూడ ఆంధ్ర రేట్లు ఉంటున్నాయి. అగ్రి కల్చర్ రేటు చాల తక్కువ అగుటచేత రాష్ట్రి విద్యుచ్ఛక్తి సంస్థకు గిట్టుబాటు అవడం లేదు. అందువలన ఇంకా తక్కువ రేటు పెట్టడానికి ప్రస్తుతం సాధ్యంకాదని మనవిచేయుటకు చింతిస్తున్నాను. Agriculture tariff క్రింద ఉన్న Horse Power కి ప్రస్తుతం అమలులో వున్న guarantee ని తగ్గించాలనే విషయంకూడ రాజగోపాలనాయుడుగారు చెప్పారు. ఇది ప్రస్తుతం general tariff తో ముడి పడి వుండడంవల్ల సాధ్యం కావడంలేదు. మొట్టమొదట సప్లయి తీసుకున్న వారికి guarantee rates నిర్ణయిస్తారు. తరువాత ఆ lines నుంచి సప్లైతీసుకున్న వారికి

మామూలు గ్యారంటీ నిర్ణయిస్తున్నారు ఇది అన్యాయం కాబట్టి consumers ఎక్కువ వచ్చినప్పుడు మొదటివారికికూడ మామూలు గ్యారంటీ వర్తింప చేయాలని చెప్పారు, గ్యారంటీ రేటు ఆయావథకముల నిర్మాణమునకయ్యే ఖర్చుమీద ఆధారపడి వుంటుంది. ప్రప్రథమంలో lines నిర్మాణానికి ఎక్కువ ఖర్చు అయినప్పుడు ఆ lines వల్ల లాభం పొందేవారు ఆ ఖర్చు నిష్పత్తిలో గ్యారంటీ యివ్వవలసిన అవసరం వుంటుంది కాబట్టి వారికీ, వీరికీకూడ ఒకే విధంగా చేయడానికి సాధ్యం కాదు కొత్తగా extend చేసినప్పుడు దాని కయ్యే ఖర్చు తక్కువగా వుంటుంది కాబట్టి వారినుంచి మామూలు గ్యారంటీలు వసూలు చేయబడుతూంటాయి, ఈ సిద్ధాంతం మార్చడం ఆచరణ యోగ్యం కాదు అగ్రికల్చర్ సర్వీసు క్రింద అదే రేటు క్రింద అధమం ఒక్క దీపానికయినా వేరే సర్వీసు లేకుండా సప్లయి యివ్వాలని కూడ రాజ గోపాలనాయుడుగారు అన్నారు. ఇప్పుడు అమలులో వున్న tariff ప్రకారం వ్యవసాయానిక వినియోగించు units లో దీపాల నిమిత్తం 5% వరకు వాడుకోవడానికి వీలున్నది. ఐప్పర్ల ఎలక్ట్రికల్ కంపెనీని ప్రభుత్వం తీసుకున్న తరువాత ఆ కంపెనీ తాలూకు staff ను యింకా regularise చేయలేదన్నారు ఆ విషయం యింకా పరిశీలనలో వున్నది శీఘ్రంగానే తగు చర్యలు తీసుకుంటాము చిత్తూరు ఎలక్ట్రికల్ కంపెనీని స్థాపించినప్పుడు రైతులనుంచి contributions వసూలు చేయబడ్డాయనీ, యిప్పుడు ఆ కంపెనీకి కాంపెన్సేషను యిస్తున్నారు కనుక రైతులకు వారిచ్చిన సొమ్మును వాపస్ చేయాలని సూచించారు వారు ప్రత్యేకంగా యింకా వివరాలు చెప్పినట్లయితే తగుచర్య తీసుకుంటాము. లేకపోతే మేమే తెప్పించటానికి ప్రయత్నం చేస్తాము Pay Committee రికమెండ్ చేసిన జీతపు స్కేళ్లు ఎలక్ట్రిసిటీ సూపర్వైజరులకు యివ్వడంలేదనీ, వాటిని త్వరలో అమలు చేయాలనీ చెప్పారు. విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటులోని first grade, second grade cadres కు సంబంధించిన సూపర్ వైజర్స్ విషయం పేకమిటీ రిపోర్టులో పేర్కొనబడనందున ఇంతవరకు ఆ scales అమలు జరుపబడలేదు ఈ విషయమై Chief Engineer నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి త్వరలోనే దీనిమీద చర్య తీసుకుంటాము. ఒక సంవత్సరంలో 10% return ఇవ్వని స్కీములను 10 సంవత్సరాలలో 10% returns ఇచ్చే స్కీములుగా తయారుచేయాలన్నారు మొదట పథకం అమలు జరుపకముందు 10% లాభదాయకంగా వుంటేనే సదరు పథకం చేపట్టబడుతున్నది. తరువాత సంవత్సరాలలో ఎక్కడ సర్వీసు కనెక్షనులు తీసుకుంటారనే అపోహను ఆధారం చేసుకొని 10% return అనే సిద్ధాంతాన్ని తగ్గించడం ఆచరణసాధ్యం కాదు. Main grid lines ముందు నిర్మించి వాటి

మీద హెచ్చు ధనం వెచ్చించే బదులు ఆ పథకం తోనే 11 కి వి లైనులు నిర్మించి అదనంగా గ్రామాలకు సరఫరాచేయడం మంచిది కాదా అని అడిగారు. గ్రామాలు ఎక్కువైనకొద్దీ load కూడ ఎక్కువ అవుతూ వుంటుంది క్రమబద్ధంగా సప్లయి చేయుటకు పెద్ద గ్రిడ్ లైనులు ముందుగా నిర్మించుట అవసరమౌతుంది Grid lines లేకపోయినా అధిక గ్రామాలకు సప్లయిచేయుటకు వీలుండదు మిత్రులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ప్రసక్తి తెచ్చారు. ఈ పథకాన్ని గురించి మహారాష్ట్ర శాసనసభలో చావన్‌గారు చేసిన ప్రసంగం ఏమాత్రం సమంజసంగా లేదనీ ప్రభుత్వ ఉపేక్ష రాష్ట్రప్రజల్లో అసంతృప్తిని కల్గిస్తోందన్నారు మన ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఏ విధమైన ఆటంకాలు లేకుండా ప్రాజెక్టు నిర్మాణం సాగించవలెననీ, అన్ని పార్టీలవారు ప్రభుత్వానికి అండగా ఉండగలరనీ చెప్పారు ఈ శ్రీశైలం, నాగార్జునసాగర్ జలవిద్యుచ్ఛక్తి పథకము ప్రస్తుతము కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. Technical clearance కేంద్రంనుండి రావలసి యున్నది రెండవ ప్రణాళిక ఆఖరు సంవత్సరము 1960-61 లో కేంద్రప్రభుత్వ అనుమతితో ప్రాథమిక కార్యక్రమాల క్రింద 15 లక్షలు ఖర్చుపెడుతున్నాము. మూడవ పంచవర్ష ప్రణాళికలో కూడ ఈ ప్రాజెక్టు క్రింద 8 కోట్లు రూపాయలు కేటాయించడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది 1960-61 లో యిందులో 3,85,000 రూపాయలను ఖర్చుచేయడానికి కేటాయించడంకూడ జరిగింది. ఈ ప్రాజెక్టు విషయమై శ్రీ శేషాద్రిగారు అడ్జరన్‌మెంటు ప్రతిపాదన తేగా, నేను జవాబివ్వగలనని వాగ్దాన మిచ్చిన తరువాత వారు ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నారు. ఇప్పుడు నేను చెప్పే సమాధానం వారికికూడ వర్తిస్తుందని తెలియచేస్తున్నాను. ఈ పథకానికి కేంద్రప్రభుత్వం తుది అనుమతి త్వరలోనే లభిస్తుందనే విశ్వాసంతో ఉన్నాను. ఇందుకై రాష్ట్రప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వం దీని నిర్మాణం విషయంలో అచంచల విశ్వాసంతో పనులు సాగించగలదని మాత్రమే నేను మనవి చేస్తున్నాను గౌరవసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎంత ఆవేదనతో, ఆవేశముతో ఈ విషయంపైన ఉపన్యసించారో నేను చూడగలిగాను. ఈ విషయంలో ఆంధ్రజాతిలో పార్టీ విభేదాలేమీ లేవు. అందరూ ఐక్యకంఠంతో ఆవేదన వెలిబుచ్చుతున్నారని నేను మనవిచేస్తున్నాను, ఇందులో నా కెట్టి సందేహమూ లేదు. దీనికి సంబంధించి కేంద్రప్రభుత్వమువారిలో కూడ పొరపాటు అభిప్రాయాలేమీలేవు. ఈ సందర్భంలో కొన్ని వివరాలుకూడ తెలియచేయడం మంచిదని భావిస్తున్నాను. నాగార్జునసాగర్ దగ్గర ప్రథమదశలో లక్ష కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. శ్రీశైలం దగ్గర 3 లక్షల కిలోవాట్లు ఉత్పత్తి అవుతుంది. సాధార

ణంగా ఒక కిలోవాటుశక్తి ఉత్పత్తికి 1500 నుండి 2000 రూపాయల వరకు ఖర్చు అవుతూవుంటుంది దీనిని బట్టి శ్రీశైలం ప్రాజెక్టులో తయారయ్యే విద్యుచ్ఛక్తి ఉత్పాదన ఎంత లాభదాయకమో కూడ సభ్యులు తెలుసుకోవడం మంచిదనుకొంటున్నాను ఈ ప్రాజెక్టు ట్రాన్స్‌మిషను లైనుల నిర్మాణంతోసహా అగు ఖర్చు అంచనా 49 కోట్ల 77 లక్షల రూపాయలు రెండవదశలో నాగార్జున సాగర్ దగ్గర మరొక లక్ష కిలోవాట్లు, శ్రీశైలం దగ్గర 4,45,000 కిలోవాట్లు ఉత్పాదన చేయవచ్చును ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రస్థలంలో వుండడం వల్ల యిచ్చట ఉత్పత్తయ్యే విద్యుచ్ఛక్తిని కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు సులభంగా సరఫరాచేయవచ్చును. ఇది మొత్తం రాష్ట్రానికేకాకుండ భారతదేశం మొత్తానికే ప్రాముఖ్యమైన ప్రాజెక్టు అని నేను వేరే చెప్పనక్కరలేదు మన రాష్ట్రంలో ప్రస్తుతం వున్న విద్యుచ్ఛక్తి కొరతను పోగొట్టుటకు చాల తోడ్పడుతుంది ఇందులో ఎట్టి సందేహములేదు. ఏదో ఒక రాష్ట్రానికో, జిల్లాకో, ప్రాంతానికో సంబంధించిన ప్రాజెక్టుగా కాకుండా కేంద్రప్రభుత్వం వారుకూడ గమనించడం వల్లనే యింత డబ్బు ఖర్చు చేయడానికి అవకాశం వచ్చింది అందుచేత యీ విషయంలో నేను ఏ మాత్రంకూడ భయపడడం లేదు దీనిపైన బొంబాయిలోవున్న P. W. D. మంత్రిగారు ఏమిచెప్పినా, లేక వారికేసును represent చేసుకోడానికి కేంద్రప్రభుత్వంతో ఏమేమి చెప్పినా ఆంధ్ర ప్రజానీకంయొక్క కోరికకు, భారతదేశ సంపదకు అడ్డుపడే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికికూడ ఉండకూడదు. లేదనికూడ నేను భావిస్తున్నాను మొట్టమొదట 15 లక్షల రూపాయలు శాంక్షను చేసినప్పటికీ భవనాలకుగాని, రోడ్డులకు గాని యిప్పటికప్పుడే 17 లక్షలుదాటి ఖర్చయింది. మన శాన్క్షన్ ఉండనే ఉంది టెక్నికల్ శాన్క్షన్ రాకపోయినంత మాత్రాన ఇతర రారాష్ట్రాలవారు అడ్డములుకల్పించాలని ప్రయత్నం చేయరని ఇప్పటికీ ఆశిస్తున్నాను. భారతదేశానికింతటి శ్రేయస్సును కోరవలసిన భారత ప్రభుత్వం ఇటువంటి అడ్డంకులను లెక్కచేయకుండా వారిని వారించి, భారత దేశ సంపదకు అభివృద్ధికి అడ్డుపెట్టడానికి ఎవరికీ వీలులేదు, పరస్పరం రాష్ట్రాలు ఒకరిసంపదనుండి మరొకరు పెంచుకోవడానికి ప్రయత్నంచేయాలి కాని ఒకరి సంపదను ఇంకొకరు అడ్డుపెట్టడానికి ప్రయత్నం చేయకూడదని వారిని వారిస్తుందని నేను సుస్పష్టంగా భావిస్తున్నాను తరువాత ఎస్. వి కె ప్రసాదుగారు దేవనూరు జల విద్యుచ్ఛక్తి పథకం అమలు జరుపనందున నిజాం సాగర్ జల విద్యుచ్ఛక్తి కేంద్రమునకు ఒక థర్మల్ స్టేషన్‌ను చేర్చడం అవసరమని చెప్పినారు. నిజాం సాగర్ జల విద్యుచ్ఛక్తి కేంద్రం హుస్సేన్‌సాగర్ థర్మల్

స్టేషన్‌తో 66 కె. వి. ట్రాన్స్మిషన్ లైన్ ద్వారా కలుపబడింది మరియు, రామగుండం థర్మల్ స్టేషన్ హుస్సేన్‌సాగర్ థర్మల్ స్టేషన్ తో గ్రిడ్ లైనుల ద్వారా కలుపబడింది ఈ గ్రిడ్ లైనులద్వారా ఒక పవరు హౌస్ నుండి మరొక దానికి అవసరమగుకాలములో విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది మూడవ ప్రణాళికలో క్రొత్తగూడెం కేంద్రం అమలు లోనికి వచ్చినపుడు పై కేంద్రం గ్రిడ్ లైను ద్వారా కలుపబడుతుంది అందువలన, గౌరవ సభ్యులు మనవిచేసినట్లు నిజాం సాగరు వద్ద ప్రత్యేక థర్మల్ స్టేషన్ అవసరం లేదని తెలుస్తోంది. తెలంగాణా తలసరి విద్యుచ్ఛక్తి ఉత్పాదకం 5 అని, ఇది చాలా తక్కువ అని కూడా చెప్పారు తలసరి విద్యుచ్ఛక్తి ఉత్పాదకం రెండవ ప్రణాళిక చివరి కాలమునకు పది యూనిట్లు అవుతుంది మూడవ ప్రణాళికాంతమునకు రాష్ట్రం మొత్తం మీద తలసరి విదుచ్ఛక్తి వాడకం 40 యూనిట్లు అగునని అంచనా వేస్తున్నారు కనుక దానిపై ఇంతవరకు సభ్యులు చేసిన సూచనలనండి, సలహాలనండి— అన్నింటిని దృష్టిలో పెట్టుకుంటాను. ఒక విషయం మాత్రం తమ ద్వారా మన సభకు మనవిచేయాలనుకుంటున్నాను. విద్యుచ్ఛక్తి ప్రాధాన్యతను నాగరిక ప్రపంచం అంతా గుర్తించిన విషయమే. వ్యవసాయానికి ప్రాధాన్యత కలిగిన భారతదేశంలో దీని ప్రాముఖ్యత గుర్తించినదే. అన్నిచోట్ల సరస్సులు లేవు, నదులులేవు, కాలువలు లేవు అందుచేత భూగర్భంలో నుంచి నీటిని పైకి తీసి నీటి సౌకర్యంలేని ప్రాంతాలలో వ్యవసాయం చేయడానికి దానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని వేరే నేను చెప్పనక్కరలేదు. కాశిరెడ్డిగారు చెప్పారు— సోవియట్ సిస్టమ్—ఎలక్ట్రిసిటీ— సోషలిజం అవుతుందని వారు చెప్పారు వారు చెప్పడంమాత్రమేకాదు, సోవియట్ సిస్టం అని నేను ప్రత్యేకంగా చెప్పనుకాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు కూడా చెప్పారు ఏదేశమైనా, ఆదేశ నాగరికతను సభ్యతను అంతస్థును కొలవాలంటే రెండుమూడు విషయాలు చూడవలసి ఉంటుందని ఒకప్పుడు వారు చెప్పారు "ఎక్కడికోవెళ్ళి చూడనక్కరలేదు. ఆ దేశంలో ఎంత విద్యుచ్ఛక్తి ఉత్పాదన అవుతున్నది, ఎంత ప్రజానీకం వాడుకుంటున్నారు అనేది ఒక కొలత బద్ద ఆ దేశంలో స్త్రీలవిద్య ఎలా ఉన్నది, వారికి పురుషులతోబాటు ఎటువంటి ఆర్థిక, సాంఘిక సమానత్వం ఉన్నది అనేది ఒక కొలబద్ద వీటినిబట్టి ఆ దేశం ఏ పరిస్థితిలో ఉన్నది చెప్పగలను" అన్నారు. సోవియట్‌సిస్టమ్ అని చెప్పనక్కర లేకుండానే, దానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని స్పష్టం అవుతుంది. సోవియట్ దేశంకంటె ఎంతో అభివృద్ధి, విద్యుచ్ఛక్తి విషయంలో, సాధించిన అమెరికాను గురించి కాని ఏ ఇతరదేశంగురించి కాని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు మన దేశ పరిస్థితి ఇలా ఉన్నపుడు విద్యుచ్ఛక్తికి ప్రాధాన్యత

ఇవ్వాలి మనకు ఉన్న బడ్జెటు అంచనాలలో ఎంత అవకాశం ఉన్నదో మొదటే మనవిచేశాను. ఏ డిమాండు వచ్చినా ఆ డిమాండుకు సరిపోయిన డబ్బులేదు అంటున్నామంటే ఉన్న చక్రంలోనే మనం తిరుగవలసి వస్తోంది ఆ 305 కోట్ల రూపాయిలలోనే తిరుగవలసి వస్తోంది. విద్య, వైద్యం, మార్గసౌకర్యాలు, వ్యవసాయం, ప్రాజెక్టులు అన్నీ అందులోనే చేసుకుంటున్నాము భూగర్భంలో నుంచి నీళ్ళు తేవడమే కాదు, ఉన్న ప్రతి నీటిచుక్కను వాడుకోవడంకూడా నాగరికతకు, సభ్యతకు, దేశ అభివృద్ధికి లక్షణంగా ఉంటుంది. ప్రాజెక్టులను ఏవిధంగాను త్రోసివేయడానికి లేదు పెద్ద ప్రాజెక్టులతోబాటు చిన్న ప్రాజెక్టులు మధ్యతరహా ప్రాజెక్టులను చేసుకోవాలి పాతచెరువులకు మరమ్మతులు చేయడం లేదని ఇప్పుడే గౌరవసభ్యులు ఒకవమానయ్యగారు చెప్పారు వేలకొలది చెరువులు ఉండిపోయాయని చెప్పారు ఈ కార్యక్రమాలన్నీ సాగుతున్నపుడు, అన్ని కార్యక్రమాలు సమన్వయం చేసుకోవలసి వచ్చినపుడు, ధనం పరిమితి కొంతమాత్రమే ఉన్నపుడు కొంత లోపం ఉన్నా ఆలోచించవలసి ఉంటుంది ఒక రాష్ట్రంతో పోల్చేటప్పుడు ఆ రాష్ట్రంలోని అన్ని సమస్యలతో పోల్చాలి కాని ఒక విషయంలో అభివృద్ధినే పోల్చడంవల్ల సరియైన నిర్ణయాలకు రాలేము అయినప్పటికి గౌరవసభ్యులు ఈ విషయంపై ఇంత ఆసక్తి చూపడం శుభ సూచకం. అందులో ఏమాత్రం సందేహం లేదు సభ్యుల సహకారం, ప్రజానీకం సహకారం తీసుకుని మిగతా శాఖలలో మిగిలిపోయిన డబ్బును ఇందులో వినియోగించాలని ప్రత్యేకంగా ఆలోచన చేస్తున్నాము. Tempo ను చంప కూడదని, పెంచుకుంటూనే పోవాలని కూడా చెప్పారు. గౌరవసభ్యులు వావిలాలగోపాలకృష్ణయ్యగారు ఆంధ్రప్రజానీకం తరఫున ఒక హామీకూడా ఇచ్చారు మీరు ముందుకు పొండి, మీరు ఎంతైనా ఖర్చు పెట్టండి అనే మాట చెప్పారు. మాకు ఏమీ సందేహం లేదండి, కీర్తిశేషులు, పూజ్యులు, పెద్దలు అయిన బులుసు సాంబమూర్తిగారు ఒక మాట చెబుతూండేవారు. ఆంధ్ర జాతీయ నాయకులలో తమతో సమకాలికులుగా ఉండి చాలా ప్రఖ్యాతిపొందిన వారు చెబుతూండేవారు ఏదైనా మనం ఖర్చు చేయాలనుకున్నప్పుడు, అప్పు ఎలా తీరుస్తామని కాదు ఆలోచించవలసినది, ఎంతమంది అప్పు ఇచ్చేవారు దొరుకుతారు అనేది చూసుకుంటూ పోవాలి మనం అని చెప్పేవారు. ఇటువంటి అప్పులు దొరికితే ఏ కార్యక్రమం ప్రారంభించడానికైనా ప్రభుత్వం సందేహించడం లేదు అప్పులు చేసి అయినా కార్యక్రమం ముందుకు సాగించాలనే ప్రయత్నం చేస్తున్నది. ఈవేళ మనం తీర్చలేకపోతే, భావిపౌరులైన మన బిడ్డలు తీరుస్తారు; మనవలు, మునిమనవలు తీరుస్తారు ఆ దృష్టితోనే మనం పోవలసి ఉంటుంది ఆ పరపతిని నిలబెట్టుకునే మనం పోవలసి ఉంటుంది. అందువల్లనే,

ప్రభుత్వం ఏదైనా అప్పులను తలపెట్టితే, స్వపక్షభేదాలు లేకుండా సభ్యులు యావన్మంది సహకారం చేస్తే ఈ కార్యక్రామాలు చేయడానికి సాధ్యం అవుతుందని మనవిచేస్తూ, ఈ డిమాండుపై కట్ మోషన్ల నన్నింటిని ఉపసంహరించుకుని ఏకగ్రీవమైన ఆమోదాన్ని ఇవ్వాలని సభవారిని కోరుతున్నాను

శ్రీ పి. రాజగోపాలనాయుడు : Unconnected minimum charges ను exempt చేయాలని Essential Articles Bill చర్చించినపుడు చెప్పాము ఆ విషయం గురించి ఏమైనా చెబుతారా ?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : ఆ విషయం పరిశీలన చేస్తామని, సానుభూతితో ఆలోచిస్తామని చెప్పాను కదా

శ్రీ ఎస్ కాశిరెడ్డి (దర్శి) Heavy Electrical Plant గురించి చెబుతారా !

శ్రీ ఎ. సత్యనారాయణరాజు ముఖ్యమంత్రిగారు అన్ని వివరాలతో కూడిన స్టేట్ మెంటు చేశారు కనుక, మరల పునశ్చరణ చేయవలసిన అవసరం లేదని నేను చెప్పాను. దానికై సర్వ ప్రయత్నాలు చేస్తామని తప్ప అంతకంటె చెప్పే దేమీ లేదు

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(For the failure of the Government to get mor grants from the Central Government for Rural electrie fication.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 7,05,83,800 for Electricity by Rs. 100

(To criticise the Government for not allotting funds for rural Electrification as per the number of irrigation wells in the districts.)

The motion was negatived.

Sir. P. Rajagopal Naidu. I demand a division, Sir.

The House divided.

Ayes: 21; Noes. 89.

The motion was negatived.

Mr. Speaker : The question is :

(హుజూరునగరు తాలూకాలో ముఖ్యంగా కృష్ణానది ప్రాంతంకు రాకపోక సౌకర్యాలు గురించి ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికి రెండు ప్రణాళికలలోనూ చివరకు మూడవ ప్రణాళికలో కూడా ఒక రోడ్డు చేర్చనందుకు)

Mr. Speaker Motions moved.

Sri Nagineni Venkiah : Sir, I beg to move,

To reduce the allotment of Rs. 64,56,600 for Civil works by Rs. 100

(పాతమద్రాసురోడ్డు ఇంకొల్లునుంచి సొగులుప్పలపాడు వరకు హైవేస్ క్రిందకు తీసుకుంటామని హామీ యివ్వనందుకు)

To reduce the allotment of Rs. 64,56,500 for Civil works by Rs. 100

(సెంట్రల్ రైల్వే కార్యస్థానం బొంబాయినుంచి హైవేస్ క్రిందకు తీసుకుంటామని హామీ యివ్వనందుకు)

To reduce the allotment of Rs. 64,56,500 for Civil works by Rs. 100

(సెంట్రల్ రైల్వే కార్యస్థానం బొంబాయినుంచి హైదరాబాదు మార్చమని కోరనందుకు)

To reduce the allotment of Rs. 64,56,500 for Civil works by Rs.

(ప్రయాణీకుల బండ్లు ఆంధ్రప్రదేశ్ ప్రయాణీకులకు అనుకూలముగ మార్పించనందుకు)

Mr. Speaker : Motions moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 64,56,500 for Civil works by Rs. 100

(To impress upon the Government to give additional grant of one crore).

Mr Speaker : Motion moved.

DEMAND No. XXVIII—Electricty - Rs. 28,10,300

Sri S. Vemayya : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 28,10,300 for Electricity by Rs. 100

(నెల్లూరుజిల్లా, పొదిలి, దర్శి, కనిగిరి మొదలగు మెట్టతాలూకాలలో బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయనందుకు)

Mr. Speaker Motion moved

Sri C. Venkat Reddy : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 28,10,300 for Electricity by Rs. 100

(హుజూరునగరు తాలూకా చిలుకూరుగ్రామంలో కరెంటు కనక్షన్ ఇచ్చివున్నప్పటికి వ్యవసాయమునకు కనక్షన్సు ఇవ్వమని కోరుచున్న రైతులకు రెండు సంవత్సరాలు జరిగివున్నప్పటికి ఇంతవరకు కరెంటు ఇవ్వకపోవడం గురించి)

To reduce the allotment of Rs. 28,10,300 for Electricity by Ks. 100

(మునగాల పరగణాలో భారతీయ రహదారివెంట కేవున లైను పోతున్నప్పటికి ప్రక్క గ్రామాలకు వ్యవసాయ అవసరాలకు కరెంటు సప్లయి చేయకపోవడం గురించి)

To reduce the allotment of Rs. 28,10,300 for Electricity by Rs. 100

(వెనుకబడివున్న మెట్టప్రాంతాలలో వ్యవసాయ అభివృద్ధికి కరెంటు ఇచ్చుటలో గిట్టుబాటుసూత్రం సడలించకపోవడంవల్ల ప్రభుత్వపాలసీయే వ్యవసాయాభివృద్ధికి సుముఖంగాలేని విషయమును విమర్శించుటకు)

To reduce the allotment of Rs. 28,10,300 for Electricity by Rs. 10

(కరెంటు డిపార్టుమెంటులో లంచగొండి విధానం రైతాంగంలో వ్యవసాయ అభివృద్ధిమీద పెరుగుచున్న కాంతను నిరుత్సాహపరచేందుకు దారితీస్తున్న విషయం గురించి)

Mr. Speaker : Motions moved.

DEMAND No. XIX—Famine - Rs. 90,07,000.

Sri P. Rajagopal Naidu : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 90,07,000 for Famine by Rs. 100

(For not claiming the grant from the Central Government for the permanent protection of famine effected areas).

Mr. Speaker : Motion moved.

Sri C. Venkata Reddy : I beg to move :

To reduce the allotment of Rs. 90,07,000 for Famine by Rs. 10

(కరువు నిబంధనలు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పరిపాలన చేస్తున్న రోజులలో తయారుచేయబడ్డవే, అవి ఇంతవరకు మార్చి ప్రజల ఉపయోగంకు పూనుకోనందుకు)

Mr. Speaker : Motion moved.

Sri Vavillala Gopalakrishnayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 90,07,000 for Famine by Rs. 100

(To impress upon the Government to start famine works in Bellamkonda, Pedakampadu, Sattenapalli and Achampet firka of Sattenapalli taluq, Guntur district)

Mr. Speaker : Motion moved.

Sri S. Vemayya : Sir, I beg to move .

To reduce the allotment of Rs. 90,07,000 for Famine by Rs. 100

(నెల్లూరుజిల్లా, పొదిలి తాలూకాలో, మేకలేరు, అల్లేరు, ముక్కుపాపయ్య చెరువులకు గత ౕ, ౖ సంవత్సరములు నుండి కొలతలువేస్తున్నా, యింతవరకు పూర్తి చేయనందుకు)

Mr. Speaker : Motion moved.

DEMND No. XXXVI—Community Development Projects, National Extension Service and Local Development Works - Rs. 19,94,100

Sri C. Venkata Reddy Sir, I beg to move .

To reduce the allotment of Rs. 19,94,100 for Community Development Projects, National Extention Service and Local Development Works by Rs. 10

(ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రవేశపెట్టిన తర్వాత సి డి బ్లాక్ గ్రామములో 50 పర్సెంటు ప్రజలు భరించాలనే సూత్రము ప్రవేశపెట్టి ప్రజాప్రతినిధులు అసమర్థులనే నిర్ణయానికి వచ్చే ప్రజాస్వామ్య వ్యతిరేక పాలసీ అనుసరించు చున్నందుకు)

To reduce the allotment of Rs 19.94,100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100

(జిల్లాపరిషత్తుల నిర్మాణంలో రాజకీయ పక్షపాతంతో లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులను తీసుకొచ్చి దూర్చడం ద్వారా బలాబలాన్ని తారుమారు చేసినందుకు)

To reduce the allotment of Rs. 19,94,100 for Community Development Projects, National Extension Service and Local Development works by Rs 10

(జిల్లాపరిషత్తు ద్వారా ఉద్యోగులను సెలక్టుచేయుటకు నియమించిన కమిటీ కేవలం అధికారపార్టీ వారినే నియమించి ఉద్యోగవృత్తిని కల్పించుటలో కూడా రాజకీయ పక్షపాతం ప్రదర్శిస్తున్నందుకు)

To reduce the allotment of Rs. 19,94.100 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 10

(జిల్లాపరిషత్తు బ్లాకుసమితులు ద్వారా ఉపాధ్యాయులను హద్దుపద్దులు లేకుండా మార్పిడిచేయడం గురించి)

Mr. Speaker . Motions moved.

DEMAND No. XXXIX—Captial Outlay on Irrigation Rs. 2,77,100.

Sri P. Rajagopal Naidu : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,77,100 for Capital outlay on Irrigation by Rs. 100

(For not able to close the breaches of beg tanks in the State till now).

Mr. Speaker : Motion moved :

DEMAND No. XLI—Capital Outlay on Schemes of Agricultural Improvement and Research Rs. 18,06,000

Sri S. Vemayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 18,06,000 for Capital Outlay on Agricultural Improvement and Research by Rs. 100

(రాష్ట్రములో తగినన్ని బుల్ డోజర్లు, పంపుసెట్లు, ఇంజన్లు లేక రైతులు ఒక ప్రక్క బాధపడుతుంటె, ప్రస్తుతము వున్నవికూడ పనిచేయక మూలపడి పోతువుంటే ప్రభుత్వము తగుశ్రద్ధ వహించనందుకు)

Mr. Speaker : Motion moved.

DEMAND No. XLIV—Capital Outlay on Civil Works Rs. 2,28,200.

Sri S. V. K. Prasad : I beg to move.

To reduce the allotment of Rs. 2,28,200 for Capital Outlay on Civil works by Rs. 100

(To discuss the failure to take up Palempet-Lakshmidevipet Road across the Ramappa tank Ayacut in Warangal District).

Mr. Speakar : Motion moved.

DEMAND No. XLIX—Loans and Advances by State Government. Rs. 8,94,17,600.

Sri S. Vemayya : I beg to move.

To reduce the allotment of Rs. 8,94,17,600 for Loans and Advances by State Government by Rs. 100

(For not giving loans to dig now irrigation wells).

To reduce the allotment of Rs. 8,94,17,600 for Loans and Advances by State Government by Rs 100

(పేద మధ్యతరగతి ప్రజలు యిండ్లు కట్టుకొనుటకు వసతి కలుగచేయుటలో తీరని జాప్యము జరుగుచున్నందుకు)

Mr. Speaker . Motions moved.

(Srimathi T Lakshmikantamma in the Chair)

* శ్రీ డి. వి. సుబ్బారావు (పిఠాపురం) : అధ్యక్షా, అదనపుఖర్చుకి పద్దులు శాంక్షనుచేయవలసినదని డిమాండ్సు పెట్టారు ఆర్థికశాఖ మంత్రిగారు. ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బే అనుకోండి అయినప్పటికి సభ యొక్క ఆమోదం ఉంటే తప్ప ఖర్చుపెడితే చట్టరీత్యా సరియైనది అవదు అందుకోసం సభవారి ఆమోదం కోసం మంజూరుచేయడానికి పెట్టారు ఇందులో శాఖలు సద్వినియోగం చేస్తే దుర్వినియోగం లేకుండా ఉంటే తప్పకుండా ఆలోచించవలసినదే. మనకు ఇచ్చిన గ్రంథరాజమును రాత్రంతా చూచాను. దీనిలో అనేక డిమాండ్సు, వ్యవసాయం, ఫిషరీస్, పోలీసు, సివిల్‌వర్క్సు అనేకం ఉన్నవి ఒక్కొక్క డిమాండు చూస్తే కొన్ని గంటలు, రోజులు–గవర్నమెంటులోపాలు చెప్పడానికి ఎంతయినా ఉంది లోపభూయిష్టం కాని ప్రభుత్వం యేదీలేదు. కాని సవరణ చేసుకోడానికి వీలున్న లోపాలను కళ్లుతెరచి చూడకపోవడం వల్ల ఎంతో డబ్బు దుబారా అవుతోందని ఎన్నిసార్లు మనవిచేసినప్పటికీ శ్రద్ధవహించలేదు కనుక ఈ పద్దులను మంజూరుచేయడానికి వీలులేదని అపోజిషన్ తరఫున మనవి చేస్తున్నాను. ఒక్క వ్యవసాయం డిమాండు చూడండి. స్వతంత్రం వచ్చినప్పటి నుంచీ ఆహారోత్పత్తి పెంచాలి, పెంచాలి అని చెబుతూనేఉన్నారు ఆహారోత్పత్తి జరగడంలేదు, ఆకలి మాత్రం పెరుగుతోంది సంపద ఉత్పత్తి పెరగడంలేదు గాని సంతానోత్పత్తి పెరుగుతోంది. అందుచేత గర్భనిరోధం కోసం గవర్నమెంటు నియంత్రణ శాఖలు పెట్టారు ఆహారోత్పత్తి పెరగడంలేదు. 500కోట్ల రూపాయలు పెట్టి అమెరికా నుంచి ధాన్యం, తిండివస్తువులు తెచ్చుకొనే పరిస్థితిలోనే ఉన్నాం వ్యవసాయం కేవలం రాష్ట్ర సబ్జెక్టు. రాష్ట్రప్రభుత్వం శ్రద్ధవహించినట్లయితే కరువు ఆంధ్రదేశంలో ఉండనే ఉండకపోవచ్చు పెద్దాపురం తాలూకాలో ఏలేటి రిజర్వాయరు అనేమాట ఇక్కడ సభ్యులకు అనేకసార్లు సభావేదిక మీద మా జిల్లాసభ్యులు చెప్పడం జరిగింది అక్కడ పోల్ ఒకటి పెట్టారు. పదేళ్లయినది. కుతుబ్‌మినార్‌లాగ పోల్‌ను చూసి హిస్టారికల్ మాన్యుమెంటు లాగ చూడడమే గాని అంగుళం పని కూడా జరగడంలేదు. పరిశోధన చేశామన్నారు. కొన్నివేలు ఖర్చుపెట్టాం అన్నారు. కాశీపటమంత

మ్యాపులు తయారుచేశారు ఇంజనీర్లు, సర్వేయర్లు, నీరంతా నూటికి 95 వంతులు సముద్రగర్భంలోకి పోతూఉంటే చూస్తూ ఊరుకోవలసివస్తున్నది గాని వాడుకోడానికి వీలులేకుండాఉంది ఎన్నిసార్లు చెప్పడం? కీర్తిశేషులు కళా వెంకటరావుగారు స్వయంగా వచ్చిచూశారు ప్రకాశంపంతులుగారు స్వయంగా వచ్చిచూశారు ముఖ్యమంత్రిగారియొక్క ప్రభుత్వోద్యోగుల మంత్రుల దృష్టికి తీసుకువచ్చి కనపరచాము. కాని యేమీ ఇంప్రూవ్‌మెంటు లేకుండాఉంది. మరి, ఇరిగేషన్ పద్దు శాంక్షనుచేయమంటే ఎలా వీలవుతుంది ఆహారోత్పత్తి చేయాలి, కమర్షియల్ క్రాప్స్ ఉత్పత్తిచేయాలి అంటూఉండడం, దానికి కావలసిన దోహదం ప్రభుత్వం యివ్వడంలేదు చెరకు విషయం చూద్దాం విశ్వేశ్వరరావు గారు చెప్పినట్లు అమ్మోనియాసల్ఫేటు చాలఅవసరం అది ఎవరికైనా సరఫరా అవుతోందా? సొసైటీలకు యిచ్చామన్నారు పంచాయితీ సమితులకు యిచ్చామన్నారు కాని చిన్నరైతుకు ముట్టడంలేదు. పెద్దవారు ఎలాగుతెచ్చుకుంటారు చిన్నరైతు బోలెడు పెట్టుబడి పెట్టి చెరకు వేయడం అమ్మోనియా లేక ఎండిపోవడం జరిగింది బినామీ అంకెలు వేసి దొంగపద్దు వ్రాసి చేయవలసివస్తోంది దానివల్ల ప్రాసిక్యూషను పెట్టడం యివన్నీ నానాగోలా అవుతోంది ఏమి చేస్తాడు లేకపోతే. అమ్మోనియా వేస్తే జుత్తట్టుకు పైకి లాగినట్లు లేస్తుంది వేయకపోతే దిగుబడిరాదు ఏమిచేస్తాడు దొంగ పద్దులు వ్రాయించుకుని కరణంగారి నుంచి మునసబుగారినుంచి సర్టిఫికెట్లు తెచ్చుకుంటాడు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు యిచ్చిన అమ్మోనియా సరిపోవడం లేదు మూడు బస్తాలు వేయాలంటారు డిమానిస్ట్రేటరుగారు ఒక బస్తాకే నానా తంటాలు పడవలసివస్తోంది ఎన్నోసార్లు జిల్లా పరిషత్తు మీటింగులలో చెప్పాను. ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. కాని సరఫరా చేయకుండా ఊరుకుంటున్నారు. ఏకారణంచేతనో తెలియకుండా ఉంది ఇక సివిల్ వర్క్సు గురించి చెప్పాలి. తూర్పుగోదావరి జిల్లా పరిషత్తువారు రోడ్ల కొరకు 14 లక్షలు కోరితే 6 లక్షలు శాంక్షను చేశారు. లక్షలు శాంక్షను అవుతూనే ఉన్నాయి. పనులు ఎందుచేత జరగడంలేదు. పెద్దాపురం నుంచి వడ్లపూడికి షార్టుకట్ 1½ మైళ్ళు బాట ఉంది అది ప్రస్తుతం జిల్లాపరిషత్తు ప్రెసిడెంటుగారి పెదతండ్రిగారు తోట వరహాలు నాయుడుగారు 30 ఏళ్ళ క్రితం వేయించినది. 1½ మైలు రోడ్డు బాగుచేయించడానికి ఎన్ని సంవత్సరాలనుంచి చెప్పినా వినిపించుకోవడం లేదు. చెరుకు బండ్లు విరిగిపోతున్నాయి. లారీలు గోతిలోపడి ఆగిపోతున్నాయి. ఆ తోవన నాకో బెత్తెడు భూమి ఉంది. నా కారు ఆతోవని వెళుతుంది. నాది హెవీ కారు. అస్తమానం కమాను కట్టలు విరిగిపోవడం జరుగుతోంది. వాటి ఖరీదు వసూలు చేయడానికి గవర్నమెంటు మీద దావా

వేయాలనుకుంటున్నాను రోజు రోజుకి విరిగిపోతూ ఉంటే నా డబ్బంతా కారు బాగుచేయడానికే అయిపోతోంది నేను రోజూ ఆ త్రోవను వెళ్ళడంవల్ల ప్రజలు నన్ను తిట్టడం మొదలెట్టారు ప్రెసిడెంటూ వాళ్ళూ డైవర్షన్ రోడ్డు మీద పోతూ ఉంటారు. ప్రజలలో ఒక అభిప్రాయం ప్రబలింది ఏ మంత్రిగారి కొడుకు పెళ్లో జరిగితే బాగుండును రోడ్డయినా బాగుపడేది అనుకుంటారు నే నేమంటానంటే మంత్రిగారి కొడుకుకి నాలుగు పెళ్ళిళ్ళు చేసుకుంటే యింకా బాగుంటుంది. (కాశీశ్వరరావుగారి ఆక్షేపణ ఉటంకిస్తూ), నాలుగు నాళ్లు నాలుగు ఊర్లలో పెళ్ళి చేసుకుంటే నాలుగు రోడ్లు బాగుపడతాయి

ఆ పరిస్థితి ఆ అభిప్రాయం కల్గింది అన్నమాట కొంచెము గోతులలో మట్టి అయినా వేయమంటే వేయకపోవడము జరుగుతోంది అన్నిరోడ్లు అలాగే ఉన్నవి మా జిల్లాలోని main roads ను repair చేస్తున్నారుకాని ప్రక్క రోడ్లను repair చేయమంటే చేయకుండా అశ్రద్ధగా వూరుకొంటే ప్రజలలో ఏ అభిప్రాయము కలుగుతుందో చెప్పండి దీనికి లక్షలు, కోట్లు రూపాయలు sanction అవుతూనేవుంది. కాని సద్వినియోగం అవుతున్నట్లు కనుపించదు, Fisheries 8 demand పెట్టారు. సెట్టి బలిజలలో చాలామంది చేపల వృత్తి చేసి జీవనము చేసేవారున్నారు వారందరిని Fisheries Society గా form చేయవలసినదని మా జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డిగారితో మాట్లాడాను. సొసైటీలకు ఇవ్వమని జి. ఒ వుంది దానికి Preference ఇస్తాము అందులో ఎక్కువ లాభము పొందాలని గవర్నమెంటుకు ఉద్దేశములేదు. వారికి జీవనో పాధి కల్పించాలి కనుక వారికే ఇస్తాము అని అన్నారు అప్పుడు సొసైటీలు form చేయించాను చేస్తే ఏమి అయింది పంచాయతీలకు ఇచ్చాము అన్నారు. ఎవరో పెద్దరైతు లనడము లేక వారు ఎదో బకాయి పెట్టారని ఏదో విధముగా చెప్పి local tanks అన్నీ వీరికి ఇవ్వకపోవడం జరిగింది, చెరువుగట్ల మీద గడ్డి F. L society లు పాడడం, ఆగడ్డిని కోసుకోకపోనివ్వడం, ఏరైతు భూమిదగ్గర గడ్డి పెరుగుతుందో ఆ భాగము అంతా ఆరైతే కోసుకొని పోవడం జరుగుతోంది. ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తెచ్చాము కాగితాలు, సిరాఖర్చు అయిందికాని జరిగినపని ఏమీ కన్పించడములేదు పోలీసు డిమాండు మరీ చిత్రం. ప్రొహిబిషన్‌ను విడదీశారు, 4, 5 సంవత్సరాల క్రిందట కర్నూలులో వున్నపుడు పోలీసు ప్రొహిబిషన్ కలిపి ఒక్కటే డిపార్టుమెంటు అయితే బాగుంటుందని అంటే నేను అనుకూలముగా వోటు చేసిన వారిలో ఒకణ్ణి. కాని అనుభవములోచూస్తే. I P. C crime ఒక్కటి ముట్టుకోవడం మానివేసి పోలీసువారి దృష్టి ప్రొహిబిషన్‌మీద పడింది గవర్నమెంటు

కూడ ఆదివారము అయితే మన్నాడు ఇస్తుంది జీతాలు. కాని ఇక్కడ ఒక రోజు ముందుగానే advance గానే పుచ్చుకోవడం మామూలు అలవాటై పోయింది "From the frying pan in to the fire" అని ఇంగ్లీషులో ఒక సామెత వుంది పెనంమీదనుంచి పొయ్యిలో పడ్డాడు అన్నమాట. Permission తీసుకోని కాచేవారికయినా ఇప్పుడు రెండు payments వచ్చాయి పోలీసువారికి ఇదివరకు ఇచ్చే 200 రూపాయలు ఇద్దరికి చెరొక రు 100 లు ఇస్తాము అంటే "మాకు 200 రూపాయలు అలవాటయి పోయింది. మాది మాకు ఇచ్చేసేయండి వారికి రు. 75 లు మాట్లాడుకొంటారో రు, 150 లు మాట్లాడుకొంటారో అది మాకు సంబంధం లేదు" అని చెపుతున్నారు ఇది law ప్రకారము cognizable offence, ఎవరుపడితే వారు కేసు పెట్టవచ్చు వారికి వీరికి డబ్బు ఇచ్చి మధ్యలో వాడు నలిగి పోతున్నాడు. తీరా కేసు పెడితే సీరియస్‌గా punish చేయాలనే అర్డర్సు వచ్చాయని చెప్పి జైలుశిక్ష వేసేస్తూ వుండడం జరుగుతూ వుంటుంది కల్లుగీతవారికి ఏమీపనిలేక చేను కోయడానికి వెళ్ళి చెయ్యి కోసుకొన్నాడు దొంగసారా కాచకుండా చేను కోద్దామని వెళ్ళాడు చేనుకోయడం చేతకాక చేయికోసుకున్నాడు, చేయి కోసుకొన్న తరువాత దొంగసారా కాచాడు. అప్పుడు అతనిమీద కేసు పెట్టారు. తరువాత దోవలు కాయడం, ఇలాంటి పాడు వృత్తిలోకి దిగాడు ఏ పద్దు క్రింద చూసినప్పటికి కోట్లకొలది రూపాయలు sanction చేయడం అది సద్వినియోగం అవుతోందా లేదా అని చూడడములేదు పొదుపు ఉద్యమం వుంది. దేశభవిష్యత్తుకు ఆదాయము పొదుపు చేయడం మంచిదే. జట్కా వాడి దగ్గరికి వెళ్ళి రు 5 లు savings కోసము ఇవ్వమంటే ఏమి ఇస్తాడు? మంత్రులు ఏదైనా medical colleges open చేయడానికి రావచ్చు. బాగానే వుంది కుగ్రామాలలో చిన్న ఎలిమెంటరీస్కూలును open చేయడానికి, మరుగుదొడ్డికి మెట్లు కట్టాలని చెప్పిదానిని open చేయడానికి మంత్రులు రావడం, వారి వెనకాల కలెక్టరు వారివెనుక క్రింద ఆఫీసర్లు అంతా వెళ్ళడం జరుగుతుంది. వీరంతా అక్కడ గండిపడితే మూసేస్తారా? అనవసరముగా ఇలా మంత్రులు రావడమువల్ల 5, 6 వేల రూపాయల ఖర్చు. ప్రజలు ఏమి అనుకుంటారో ఆలోచించుకోవద్దూ నూటికి 70 పాళ్ళు దుర్వినియోగం అవుతోందని చెప్పడానికి ఏమీ సందేహము లేదు. ఈ పద్దులు sanction చేయడానికి వీలులేదని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి - రిజర్వుడ్) : అధ్యక్షా, ఫైనాన్సు మినిష్టరుగారు ప్రతిపాదించిన సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని

సూచనలు చేయదలచుకొన్నాను రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ విషయములో అనేకసార్లు చెప్పుకొన్నాము బోర్డు ఆఫ్ రెవిన్యూను రద్దుచేయాలా, రద్దు చేయకూడదా అనేవిషయం. అదిరద్దుచేయదలచుకోలేదని, యథాతథముగా కొనసాగించబడుతుందని ఈ మధ్య ఫైనాన్సు మినిష్టరుగారు ఒక క్లారిఫికేషన్ ఇచ్చారు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కమీషనర్లను ఏర్పాటు చేస్తామన్నది "బోర్డుఆఫ్ రెవిన్యూను రద్దుచేసేవిషయము ఆలోచిస్తున్నాము" అని చెప్పారు. బోర్డు ఆఫ్ రెవిన్యూను disintegrate చేసి కలెక్టరుపైన appeallate authority గా కమీషనర్లను ఏర్పాటుచేసి దానిపైన గవర్నమెంటు అధికారము వుంచుకొంటే బాగుంటుంది కాని బోర్డు ఆఫ్ రెవెన్యూలో మెంబర్సు experienced అని చెప్తూ వారి opinion పైన గవర్నమెంటుకు appeal కు refer చేసినపుడు వారు తెలియచేసిన అభిప్రాయాలను ఎవరు scrutinise చేస్తున్నారో చూడండి సెక్రటేరియట్‌లో అసిస్టెంటు సెక్రటరీలు, సూపరెంటుసు చూస్తున్నారు బోర్డు మెంబర్లు చెప్పినది final అయినా చేయండి లేకపోతే, వారి హోదాను తక్కువ పరచినట్లు అవుతుంది కదా! బోర్డు ఆఫ్ రెవెన్యూ ఏ విధముగా పనిచేస్తున్నద అంటే కాబినెట్ ఓవర్ కాబినాట్‌లాగ పనిచేస్తున్నది అందుచేత అది సరియైన విధానము కాదు. బోర్డు ఆఫ్ రెవెన్యూను disintegrate చేసి కమీషనర్లను ఏర్పాటు చేస్తే ప్రజలు తమ అవసరాలను వెంటనే తీర్చుకొనేందుకు వీలుంటుంది బోర్డు ఆఫ్ రెవెన్యూలో అయితే ఇప్పుడు సంవత్సరాల తరబడి కాగితాలు కూర్చొంటున్నవి ప్రభుత్వం దగ్గరవున్న కాగితాలు తొందరగా dispose of అయిపోతున్నవి Subsidy wells ఏర్పాటు చేస్తున్నాము. తక్కావీ లోన్సు ఇస్తున్నాము Land improvement loans ఇస్తున్నాము ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రతి తాలూకాలో కూడ వేలకొలది దరఖాస్తులు మంజూరు కాకుండా వున్నవి 10 సంవత్సరాలనుంచి ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నపుడు తక్కావీ ఋణాలు కావాలని దరఖాస్తులు మంజూరుకాకుండా వుండకూడదే దీన్నిబట్టి చూస్తే ఇచ్చినవారికే ఇవ్వడం జరుగుతోంది ఇదివరకు తీసుకొంటున్న పెద్దరైతులే తమ పలుకుబడిని వినియోగించి వారే ఎక్కువగా తీసుకొంటున్నారు విలేజి ఆఫీసర్లకు ఎక్కువగా ఈ తక్కావీ ఋణాలు, subsidy wells పోతున్నవి వారు ఎవరిని అయితే సిఫార్సు చేస్తారో వారికే వెళ్లిపోతున్నవి. కాని తాలూకాలో వున్న ప్రతిరైతుకు benefit రావడంలేదు. అందరికి అందేస్థితిలో వుండాలి. దీనిని ఋజువుపరిచే పరిస్థితి వుండదు. ఈ విధమైన కార్యక్రమము యథాతథముగా జరుగుతోందని మంత్రిగారికి తెలుసు. కాని దీనిని చక్కపరిచేదానికి ప్రభుత్వము పూనుకోకుండా వున్నది

తక్కావీ లోన్స్‌కు, సబ్సిడీలకు వేలకొలది ధరఖాస్తులు వస్తున్నాయి తాలూకా level లో ఇచ్చిన ఎలాట్‌మెంట్ తక్కువగా వుంటుంది అందువల్ల కొద్దిమందికే ఇవ్వటం జరుగుతున్నది కాబట్టి కరప్షన్ జరుగుతున్నది అది పోగొట్టటానికిగాను ఈ సంవత్సరం వచ్చిన ధరఖాస్తుదారులకు వరుసక్రమంలో వచ్చే సంవత్సరం ఇవ్వాలి ఆ సంవత్సరం వచ్చిన ధరఖాస్తులకు ఆ పైవచ్చే సంవత్సరం ఇచ్చే ఏర్పాట్లు చేయించాలి ఈ విధానాన్ని కొనసాగించటానికి ప్రభుత్వం పూనుకోవాలి కౌలుదారి శాసనం మనముందుకు వచ్చినప్పుడు వివరంగా కొన్ని విషయాలను చెబుతాను. ఇప్పటికే విపరీతంగా ఎవిక్షన్స్ జరుగుతున్నాయి. ఇప్పుడు ఎక్కడచూచినా ఎవిక్షన్స్‌కు సంబంధించిన పిటిషన్స్ కన్పిస్తున్నాయి. తాలూకా లెవెల్‌నుండి స్టాటిస్టిక్స్ తెప్పిస్తే ఎన్ని వున్నవో తెలుస్తుంది ఆ జ్యూరిస్టిక్షన్ తహసిల్దార్లకు ఇవ్వటంవల్ల అన్యాయం జరుగుతున్నది జ్యూడిషియల్ న్యాయం లభించటంలేదని చెప్పటానికి అవకాశం ఏర్పడుతున్నది. ఫైనాన్స్ మినిష్టరుగారు న్యాయశాఖను నిర్వహిస్తున్నారు వారు రాష్ట్రంలో పర్యటించినప్పుడు బార్ ఎసోసియేషన్ రిప్రజెంట్ చేసింది. ఆ జూరిస్టిక్షన్ తహసిల్దారుకు ఇవ్వకుండా జ్యూడిషియల్ ఆఫీసర్‌కు అప్పగిస్తే మంచిదని వారు అందరూ కోరారు. ఫైనాన్స్ మినిష్టర్‌గారుకూడ ఎడ్వకేట్ కనుక దీని implementation వారికి బాగా అర్థం కాగలదు వారు రాబోయే బిల్లులో తహసిల్దారును కాకుండా జ్యూడిషియల్ ఆఫీసర్‌ను చేయించాలని కోరుతున్నాను.

బంజరుభూముల విషయంలో ఇదివరకే చూచాము. Preferential Treatment చూపించినప్పుడు హరిజనులకు న్యాయం కల్గుతుంది.

ప్రభుత్వ సెక్రటేరియట్ బేగంపేటలో ఏర్పాటుచేయటానికి నిర్ణయించుకొన్నందుకు చాలా సంతోషం డైరెక్టరేట్స్ ప్రస్తుతం నలుమూలలా వ్యాపించి వున్నాయి. వాటన్నింటిని కూడా సెక్రటేరియట్ వున్నచోటనే వుంచేప్రయత్నం చేయాలి. ప్రజలకు ఏది represent చేసుకోవాలన్నా వీలుగా వుంటుంది. బోర్డ్ ఆఫ్ రెవెన్యూను (దానిని తీయకుండా వుంటే) కూడ అక్కడే పెట్టడం మంచిది. Towns లో offices ఎక్కువగా పెరుగుతున్నాయి. వాటితోపాటు ఉద్యోగులసంఖ్య పెరుగుతున్నది. వారికి ఇండ్లసౌకర్యం లభించకుండా వుంది. Low income Housing Scheme ను వెంటనే ప్రవేశపెట్టి వారికి ఇండ్లు కట్టటానికి ప్రభుత్వం పూనుకోవాలి.

జిల్లాపరిషత్తుల విషయములో అనేక విమర్శలు వచ్చాయి. ఉపాధ్యాయులను ఇష్టం వచ్చినట్లు transfer చేస్తున్నారనే అభిప్రాయాన్ని కొందరు

వెలిబుచ్చారు ఆమాట అతిశయోక్తిగా చెప్పినట్లు కన్పిస్తున్నది. అది యదార్థం కాదు. మా శ్రీకాకుళం జిల్లాలో అటువంటివేమీ జరగలేదని స్పష్టంగా చెప్ప గలను కాని పోలీసు ఎడ్మినిస్ట్రేషన్ సరిగా లేదనిమాత్రం స్పష్టంగా చెప్పదలచు కొన్నాను అనేకమైన ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ తీసుకురాదలచుకొన్నప్పుడు పోలీసుశాఖకు సంబంధించి ఎందుకు ప్రభుత్వం మాట్లాడకుండా వూరుకొన్నదో తెలియటంలేదు Investigation విషయంలో శ్రద్ధలేకుండా వుండి ఎఫిషియన్సి లేకుండా పోతున్నది Sub Inspectors గా గ్రాడ్యుయేట్స్‌ను రిక్రూట్ చేస్తున్నారు ఏదైనా కంప్లయింట్ వచ్చినప్పుడు వారు వెంటనే వెళ్ళటానికి వీలులేకుండా వుంది కనుక వారికి జీప్స్ ఏర్పాటుచేయిస్తే త్వరగా ఇన్వెస్టిగేట్ చేయటానికి వీలుంటుంది Sub Inspectors Deputy Superintendents మధ్య Circle Inspectors వుండవలసిన అవసరం లేదని భావిస్తున్నాను. Circle Inspectors చేసే పనులు ఎక్కువగా లేవు, పోలీస్ కానిస్టేబుల్స్‌కు qualifications ను అధికం చేయాలి కనీసం S S L C. పాస్ అయినవారిని రిక్రూట్ చేయాలి. షెడ్యూల్డ్ కాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ welfare కు ప్రతి సంవత్సరం చేస్తున్న ఎలాట్ మెంట్స్ తగ్గిపోతున్నాయి. ఆ విషయాన్ని ప్రభుత్వం అంగీకరించింది అలా అంగీకరించటం కాక దానిని make up చేయాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) . అధ్యక్షా ! బైట చాలా వేడిగా వుంది ఇక్కడ చాల చల్లగావుంది ఇప్పుడు సప్లిమెంటరీ డిమాండ్స్ గురించి మాట్లాడాలంటే గతనెల 20 తేదీనుండి ఇక్కడ అనేక పార్టీలు పడుతున్న గొడవలన్నీ మాట్లాడవలసి వుంటుంది యింకా రెండుమూడు డిమాండ్స్ Vote చేయవలసివుంది. కరప్షన్ గురించి అనేకమంది మిత్రులు చెప్పారు, దాని కంతటకు మూలకారణ మేదో అందరకూ తెలుసు ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యత వహించిన మంత్రులు సవ్యంగావుంటే ఎక్కడివక్కడ మాయమై పోతాయని చెబితే కోపం వస్తుందేమో ! నేను జనరల్ డిస్కషన్‌లో చెప్పిన సంఘటనలన్నీ ఈ మధ్యకాలంలో జరిగాయి, 44 చార్జీలను తమలోతామే పెట్టుకొని మాట్లాడే కాంగ్రెసు వాదులు బైట కాకుండా ఈ అసెంబ్లీలోనే బాధ్యతాయుతంగా మాట్లాడుకొన్న కాంగ్రెసువారు చెప్పిన విషయాలు చూస్తే ఆత్మవంచన కాకపోతే ఏమిటని అడుగుతున్నాను ఇప్పుడు ఆ చార్జీలన్నీ ఎక్కడకు పోయాయి ? గాలిలో ఎగిరిపోయాయా ? ఆ అవినీతి అంతా ఎక్కడకు పోయింది ? మంత్రులు వారిలోవారు తెచ్చుకొన్న చార్జీలు మంత్రిపదవుల పంపకంలో ఎగిరిపోయాయా ? అందుకే పేరిగాడి రాజ్యం అని ఆరోజు మనవి

చేశాను దానిపై point of order కూడా వచ్చింది, ఈ పద్ధతి ఏరాష్ట్రంలో నైనా చూశామా ? ముఖ్యమంత్రి ఒకరు. పేర్లు ప్రపోజ్ చేయటం యింకొకరు. ఆ మంత్రుల పంపకంలో యింకోస్థానం డిప్యూటి ముఖ్యమంత్రిగారికి యిలా అతుకుల బొంతలా వ్యవహారం జరుగుతూవుంటే...

టెంపొరరీ చైర్మన్ · పేరిగాడి రాజ్యం అనేమాట బాగాలేదు

శ్రీ బి. అప్పారావు : ఆనాడు అధ్యక్షస్థానంలో వున్నవారు Un-Parliamentary కాదని ruling ఇచ్చారు

టెంపొరరీ ఛైర్మన్ : Un-Parliamentary కాకపోయినా అసభ్యంగా వుంటుంది,

శ్రీ బి అప్పారావు : ఆ రూలింగ్‌కు వ్యతిరేకంగా మీరు ruling ఇస్తే నేను ఉపసంహరించుకొంటాను. నాకు అభ్యంతరంలేదు.

అనుభవజ్ఞులైనటువంటి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, Finance శాఖా మంత్రిగారి హయాంలో ప్రతిపక్షంవారు పెట్టుకున్నటువంటి గాలిమేడలు కూలిపోయాయని నేను మనవిచేస్తున్నాను. ఆ గాలిమేడలు పడిపోతే పడి పోయాయి, ఆ మేడలు మేఘాలతోనైనా ఉంటే వర్షాలేనావస్తాయి, అదికూడా ప్రజలకు క్షేమమే. సరైన పునాదులులేకనే రాతిమేడ కట్టుకుంటే అది పడిందంటే అందులో ఉన్నవాళ్ళకు చావు తథ్యం, వారు కట్టుకున్న రాతి మేడ బీటలుబారి ఉన్నదని నేను ఇదివరకే ఆవేళ బైటచెప్పినాను ఇపుడు ఇక్కడకూడా చెప్తున్నాను. ఎప్పుడైతే నీతి అనేది పోతున్నదో, అటువంటి నీతి లేనటువంటి మేడలు ఎన్ని కట్టినప్పటికిన్నీ దాని ఫలితం ఎప్పుడైనా అను భవించక తప్పదని నేను మనవిచేస్తున్నాను. ఒక విషయం తమ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. కరప్షన్ కరప్షనో అని చెప్పేసి అంటున్నారు. ఇపుడు అవి నీతి అంతటా ప్రబలిపోయింది. ఇక్కడ ఎంతో ఆవేదనతో శాసనసభ్యులం అందరము గోలపెట్టుకుంటున్నాము. ఇక్కడఉన్నటువంటి Power politicsలో ఉన్నటువంటివారు tactics ను ఉపయోగించి ఓట్లు సంపాదించుకొని majority తెచ్చుకొని శాసనసభ్యులై వచ్చినటువంటి వారని మనం చెప్తున్నంత మాత్రంలో వారు శాశ్వతంగా తమ జీవితాలను అంకితంచేసి సర్వీసులో ఉన్నటువంటివారు మాత్రం కారు. ఇలాంటి సరుకు వస్తూంటారు పోతూం టారు. నేను సరుకు అన్నానని బాధపడనక్కరలేదు. ప్రజలలోకి వెడితే వాళ్లు అంటున్నమాట మాత్రమే నేనూ అంటున్నాను. వారు వస్తూంటారు పోతూం టారు. కాని వారికేమో "మనం శాశ్వతంగా ఉంటాము శాశ్వతంగానే

వ్యక్తిగతంగా నేను దూషిస్తున్నాననికాదు. ఈవేళ అతిప్రధానమైనటువంటి బాధ్యతతో ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు ఈ విషయాలన్నిటినిగురించి ఆలోచించాలి పెద్దలైనటువంటివారు, గౌరవనీయులైనటువంటివారు ఇంకా కొంతమంది అక్కడ ఆ వైపున ఉన్నారు. వారంతా కూడా ఈ విషయాలను గురించి ఆలోచించాలి. ఆలోచించకపోతే దేశానికి చాలా నష్టం కలుగుతుంది. ఏ సంస్థద్వారా అయితే వచ్చారో, ఏ పార్టీ పేరున స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారో ఆ పార్టీ సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి తతిమ్మావాళ్ళను గురించి నేను ఈ విధంగా మాట్లాడేది లేదు. కాంగ్రెస్‌లో ఆయా ఉద్దేశాలతో పవిత్ర లక్ష్యాలను సాధించడానికి జీవితాలను అంకితం చేసినవారిలో, sacrifice చేసినవారిలో నేను ఒకడిని కాబట్టి ఈ విషయముల గురించి బాధపడవలసివస్తున్నది ఈ tactics తోను, కృత్రిమాలతోను ఈ అధికారములను సంపాదించవచ్చును కాని, అంతమాత్రంచేత దేశప్రజలను బాగుచేస్తున్నారన్నమాట మాత్రం కల్ల అని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఆ పార్టీ ప్రభుత్వమైన వీరికి చాలా బాధ్యత ఉన్నది ఈ దేశానికి, లక్షలాది ప్రజలు అష్టకష్టాలుపడి ప్రాణత్యాగాలతో ఈ స్వాతంత్ర్యాన్ని సాధించారు. కాని ఈ పదవుల కొట్లాటలలో, కుమ్ములాటలలో ఈ దేశప్రజలను, అధోగతి పాలుచేసి మొత్తం దేశాన్ని అధోగతి పాలు చేయకండి అని నా మనవి అందుచేత వారు తమ విధానాలను సరిదిద్దు కొనవలెనని నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా! నేను ఒక విషయం మనవి చేయాలి ఇదివరలో ఈ ఎంసెంబ్లీలో వచ్చింది ఒక question అది మా హాస్టలు సమస్య. అసలు మహాత్మాగాంధీగారు స్వతంత్రముకొరకు ప్రాయోపవేశము చేశారు రౌండుటేబిలు కాన్ఫరెన్సుకు వెళ్ళి ఉన్నారు. అపుడు ఆ రోజులలో నేను బాలుడుగ కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించాను. ఈ హరిజన సమస్య అప్పటినుంచీ వస్తున్నది. రాజకీయాలు, ఈ వాగ్దానాలుకూడా అప్పటి నుంచీ వస్తున్నాయి. ఆనాడు మహాత్మాగాంధిగారు మా ఊరు రావడం, అపుడు విద్యార్థిగ నేను వెళ్ళడం జరిగింది. అక్కడ మార్కెటుకు గాంధి మార్కెటు అని పేరు మార్చడం జరిగింది ఆ హాస్టలుకు అక్కడ ప్రజలు 16 వేల రూపాయలు ఇస్తామన్నారు. అక్కడ ఉన్న వర్తకసంఘం 15 వేల రూపాయలు cash ఇవ్వడానికి అపుడు సిద్ధపడింది. వారిపేరు పెట్టుకొన్నారు. కోరు కొండ బుచ్చిరాజుగారు అనేవారు ఒక వెయ్యినూటపదహారు రూపాయలు అప్పుడే ఇచ్చినారు. ఆ ఎకౌంట్లన్నీ అలాగే పడి ఉన్నాయి. ట్రెజరీలో డబ్బు అలాగే ఉన్నది నాటినుంచి నేటివరకుకూడా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఎన్ని సంవత్సరాలైనా ఇంకా అలాగే ఆ హాస్టలు కట్టకుండా

ఉండడం జరిగింది ఎప్పటి స్వతంత్రపోరాట కాలం, అది జరిగి ఎన్ని సంవత్సరాలైంది పైగా మహాత్మా గాంధీగారి పేరుచెప్పుకోవడం సిగ్గుచేటు అంటాను డబ్బు ఉన్నది. 15 వేలరూపాయలిచ్చి జాగాఇచ్చారు ఇంకా డబ్బుఇస్తామన్నారు అయినప్పటికీకూడా ఈ ఒక్క హాస్టలు నిర్మాణం చేయలేక పోతోంది ఈ ప్రభుత్వము ఎన్నో విజ్ఞప్తులు చేస్తున్నాము, దరఖాస్తులు ఇచ్చుకున్నాము ప్రభుత్వ Social Welfare Director గారి దగ్గరకు వెళ్ళాము ముగ్గురు కలెక్టర్లు రిపోర్టులు వ్రాశారు రికార్డు అంతా ఉన్నది మీ ముందు ఇక్కడ పెట్టమంటే పెడతాను. నాకు ఈ విషయంలో చాలా బాధగా ఉన్నది ఇక్కడ రెండు మూడుసార్లు జగడంచేశాను. నేను M. L. A గా వచ్చిన ఈ 8 సంవత్సరాలలో కూడా ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశంలోను చెప్తున్నాను చెప్తే దీనికి వారు పౌరుషం తెచ్చుకుంటారు దీనినిబట్టి వారు చేతకానివారు అని అనుకోవలసి వస్తున్నది లేకపోతే ఎక్కడైనా ఉన్నదా ఇది ? దాని తరువాత ఈ దేశంలో ఎన్ని ఘట్టాలు గతించాయి ? ఇప్పటి పరిస్థితి ఈ విధంగా ఉంది. ప్రస్తుతం ఇక్కడ ఈ శాసనసభలో సభ్యులుగా ఉన్నటువంటివారు ఎంతోమంది అప్పటికింకా రాజకీయంగా పుట్టనికాలంలో జరిగినటువంటి నిర్ణయం అది. Municipality స్థలంకూడా ఇచ్చింది. ఒక మంత్రిగారు, నేడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి మంత్రిగారు ఈ శాఖను నిర్వహిస్తూండేటపుడు వచ్చి—కాదని అనమనండి, పోనీ అక్కడవేసిన పునాదిరాయి అక్కడ ఈనాటికీ అలాగే ఉన్నది కాని గవర్నమెంటు దాని నిర్మాణానికి నేటివరకు ముందుకురాదు. ఈ పతితులను ఉద్ధరిస్తామని వారంటున్న మాటలు ఎలాగ నమ్మమంటారు? ప్రజలు డబ్బు ఇస్తున్నారు. ప్రజలలో సహకారం లేదా ? దానిని నేను M. L A. గా ఉండగా కట్టాలని నాకు ఒక ఆకాంక్ష ఉన్నది. బీసెట్టి అప్పారావు M L A గా ఉండేటప్పుడు, ఆ హాస్టలు కాకూడదని కొంతమంది ప్రతిజ్ఞతో ఉన్నారు. కావచ్చు మా ప్రాంతంలో ఒక సామెత ఉన్నది. ఇక్కడ సామెతలు చెప్తే మీకు కోపం వస్తోంది ఆ సామెత ఏమిటంటే "అంగార్ మే కార్వేటి రాజా, జంగల్ మే సియోల్ రాజా" అని ఇపుడు ఇవరో అధికారంలోకి రావచ్చు. వారు అధికారంలోకి వచ్చినంతమాత్రంచేత ప్రజలు బాగుపడతారాండి ? అధికారులు మారిపోతున్నారు అధికారాలు మారిపోతున్నాయి సామ్రాజ్యములు మారిపోతున్నాయి కాని మంత్రులు చేసిన పనులు, మంచి ఉండిపోయాయి. నే ఇలాగ మాట్లాడుతున్నానంటే అందుకు నా ఆవేదనే కారణం. ఎందువలనంటే గాంధీగారి సిద్ధాంతాల ననుసరించి, బోధనల ననుసరించి నేను స్వయంసేవకుడుగా మా ప్రాంతంలో కొన్ని పనులు చేశాను మా ప్రాంతంలో ఆ బోధలను నమ్మి కొన్ని పనులను చేసినతరువాత వాటి

విషయంలో కొంతవరకు ఒక మార్గం చూపించిన తరువాత ఆ పెద్దల బోధల ననుసరించి వాటిని ఒక నిర్మాణాత్మకమైన రూపంలో పెట్టకపోయిన ప్రతిష్ఠ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది ఆ బాధ్యతలను సక్రమంగా గుర్తించి తన లోపాలను సరిదిద్దుకుంటే కాంగ్రెస్‌ను ప్రజలు కీర్తిస్తారు, కాంగ్రెస్ ప్రతిష్ఠ బాగా ఉంటుంది ఆనాటి కాంగ్రెస్ త్యాగంతో కూడుకున్నది నేటికాంగ్రెస్-పార్టీ పేరిట వీరంతా డబ్బాకొడుతున్నారు మోసం చేస్తున్నారు వీళ్లంతా దొంగలని ప్రజలనుకుంటారు అందుచేత ఇలాంటి అవకతవకలన్నీ వెంటనే సరిదిద్దుకోవాలి అని నేను చెప్పే సలహా అధికారంలోకి ఎవరైనా రావచ్చు, పోవచ్చు మనం ఛాలెంజీలు విసురుకోవచ్చు ఇక్కడ ఇదెవరి forefathers property కాదు, ప్రజారాజ్యం మన రాజ్యాంగంలో ఓటరుకు హక్కు ఇచ్చారు అందుచేతను ఈ ప్రజారాజ్యంలో వస్తూంటారు, పోతూంటారు మంచి మంచిగానే ఉంటుంది చెడు చెడుగానే ఉంటుంది ప్రజా సేవకుల లక్షణాలను మనం చూపించాలి ఈ విషయాన్ని మరొక పర్యాయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో ఆ హాస్టలుకు కేటాయించి నట్లు కన్పించదు ఇది అతి స్వల్పమైన మొత్తమే కనుక departmental గా ఈ విషయం ఆలోచించుకోవచ్చు, ఆలోచించాలని కోరుతున్నాను కొన్ని విషయాల గురించి చెప్పాను చెప్తేవిన్నారు ఇంకా కొన్నివిషయాలనుగురించి నేనుచెప్పవలసి ఉంది చెరుకుపన్ను విషయం మొదలైన ఇలాంటి స్వల్పమైన విషయాలలో ఉన్న లోపాలను సర్దుబాటుచేసుకుంటే అందుకు తగినచట్టాలు ఉన్నాయి ఈ విషయాలన్నీ నేను ఆరుసంవత్సరాలుగా చెప్తున్నాను. ఈ విషయాలన్నీ ఈ విధంగా సాగిపోతూ ఈ tape ఇలాగే పెట్టి ఉంచుతామంటే మా ప్రాంతం లోని హరిజనుల ఓట్లన్నీకూడా కమ్యూనిస్టులకు కూడా పోకుండా నాకు వచ్చి తీరుతాయని నాకు నమ్మకముంది ఎప్పుడైతే ప్రభుత్వం మా ఆ హాస్టలు బిల్డింగు కట్టిస్తారో అప్పుడు ఆ ఓట్లన్నీ కాంగ్రెస్ వాళ్లే గెల్చుకుంటారు. అందు చేత ఆ బిల్డింగులను వెంటనే కట్టించివేయండి ఎవరో M L A గా ఉంటూ ఉండగా అయితేమాత్రం ఏమొచ్చింది? అట్లాంటివిషయాలలో స్థానికంగా ఉన్నటు వంటి grudge లను దృష్టిలో పెట్టుకోవద్దని వినవద్దని నేను మనవిచేస్తున్నాను ముఖ్యంగా గాంధీగారి బోధలను, మార్గములను దృష్టిలో పెట్టుకోవలసి యున్న దని నేను మనవి చేస్తున్నాను. ఇంకొక విషయంచెప్పాలి అధ్యక్షా! Irrigation విషయములో మాకు చాలా అన్యాయం జరిగిందని పదేపదే చెప్పినాము. మా ప్రాంతమునకు సంబంధించిన లెక్కలు ఇవ్వండి అని మంత్రిగారిని అడుగు తున్నాము లెక్కలు ఇవ్వడానికి వీలు లేదండి అన్నారు. మా ప్రాంతానికి బోర్డు పెట్టండి అన్నాం, బోర్డువేస్తే అది అంతా నిరుపయోగం అవుతుంది మాకు

రాయలసీమ అనుభవం ఉందన్నారు సరేఒప్పుకుంటున్నాము. లెక్కలుఇవ్వడానికి ఇబ్బందేమిటి? మేము పాకిస్తానీయులము కాదలచుకోలేదు అన్ని ఉద్యమాల్లోను మా ప్రజల share ఉంది. మంత్రిగారికితెలుసును. ప్రతివిషయంలోను మా ప్రజల share ఉంది Unity విషయంలో, ఆంధ్రరాష్ట్ర సాధన విషయంలో, విశాలాంధ్ర విషయంలో ఎవరికంటే కూడ వెనుకపడిపోలేదు కాని మా ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అరికట్టడానికి తగినచర్యలు తీసుకోవడం జరగలేదు. మా ప్రజలు ఇస్తున్న డబ్బుమీద కూడా ఈ ప్రభుత్వం ఆధారపడి ఉన్నదని చెప్పవలసి ఉన్నది చెప్తూ ఉన్నాము మా ప్రజలకు అన్యాయం జరుగుతోందని మా ప్రాంతంనుంచి వచ్చినటువంటి ప్రజాప్రతినిధుల మందరము ఏక కంఠంతో పార్టీ విభేదాలను విస్మరించి విజ్ఞప్తి చేస్తున్నాము, అడుగుతున్నాము మా ఈ అనుమానాలను Finance శాఖామాత్యులు దూరంచేయడానికైనా కనీసం ఈ విషయాలను పరిశీలించాలి, సేకరించాలి మీ ప్రాంతంలో ఇంత ఆదాయం వస్తోంది. ఇంత ఖర్చు పెడుతున్నామని లెక్కలైనా ఇవ్వాలి

మా అనుమానాలు దూరము చేయడానికైనా మంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించాలి, ఆ లెక్కలు సేకరించాలి ఇదిగో యీ ప్రాంతములో ఇంత ఆదాయము వస్తుంది, ఇంత ఖర్చు పెడుతున్నామని చెప్పడానికి ఏమీ ఇబ్బందిలేదు. పోనీ ఈ ప్రభుత్వాన్ని వదలిపెట్టి ఈ ప్రదేశాన్ని వదలిపెట్టి ఇంకొక దేశానికి మేము పోముకదా అందుచేత ఆ విషయం ఆలోచించండి. అధ్యక్షా ఈ నీటి విషయంలో ఇతర రాష్ట్రాలతో మనకు చాలా తగాదాలు జరుగుతున్నాయి ఇది చాలా దురదృష్టకరమైన విషయము శక్తి గలిగి, అధికారము కలిగినటువంటి కేంద్ర ప్రభుత్వముయొక్క నిర్లక్ష్యమే దీనికి కారణమని ఇక్కడ చెప్పకొంటున్నారు. అనేక విషయాలలో వారు మనకు అన్యాయం చేస్తున్నారు ఉప్పూరు, రామపాదసాగర్ ఇత్యాది ప్రాజెక్టుల విషయంలో ఉవ్విళ్ళూరుతూ, ఉపన్యాసాలు ఇస్తూ ఇదిగో వస్తుందని అన్నారు. కాని అవన్నీ కాల గర్భంలో లీనమవుతున్నాయి. మూడవ పంచవర్ష ప్రణాళికలో మనకు ఏమిటి ఉన్నది? 17½ గజాల గుడ్డ కట్టేటటువంటి బీద ప్రజకు 15½ గజాలు ఇప్పుడు దొరుకుతున్నది మన అభ్యుదయము, అభివృద్ధిన్నీ అది కాదనలేరు. గవర్నమెంటువారు ఇస్తూన్నటువంటి లెక్కలు దొరకటంలేదు, మాకు ఆ గణాంక శాఖవారు ఇస్తున్న లెక్కలను వాటిని వీటిని బయటపెడుతున్నాను ఆహార ధాన్యాల ధరలు ఎట్లా ఉన్నాయంటే ఆకాశాన్ని అంటుకొంటున్నాయి. Fair price shops పెడతారు. wagons లేవంటారు. విశాఖపట్నంలో చౌక డిపోలు నేటివరకు ఏర్పాటు కాలేదు. బెల్లం విషయంలో ధరలు పడి

పోయినాయి. వాళ్లదిక్కు చూచేవాళ్లులేరు, ఎప్పుడో పూర్వం సిలోనుకి, వాటికి వీటికి బెల్లం పోయేది. ఇప్పుడు ధరలు నిలబడిపోయినాయి. అప్పుడు ప్రజాప్రతి నిధులు లేనప్పుడే ఆధరలను నిలబెట్టి వాళ్ళు ఆదుకొనేవారు, ఇప్పుడు పంచాయతీ బోర్డు మొదలుకొని కేంద్ర ప్రభుత్వం వరకు గానుగపన్ను మొదలుకొని అన్నిటి మీద అన్ని పంటలమీద పన్నులు వేస్తున్నారు. సరియైనటువంటి నీటిపారుదల సౌకర్యంలేదు డబ్బుమాత్రం లక్షలులక్షలు తీసుకొనిపోయి ఖర్చుపెడుతున్నారు. అని ఇక్కడ అనుకొంటున్నారు. మాకు డబ్బుఉన్నది, బలము అధికారంఉన్నది. జీపులు ఉన్నాయి మాకు, elections లో తిరగడానికి అని చెప్పుకొంటున్నారు. Tickets కొరకు వ్రేలాడబడుతున్నట్లు మంత్రుల వెనుక M L.A గా వ్రేలాడ బడు తున్నారు. ఆత్మగౌరవము లేనటువంటి M L. A లు ఉంటే, నిజమైనటువంటి పరిస్థితి ఆ మంత్రులకు మాత్రం ఎలా తెలుస్తుంది. అందుచేత ఈ విషయాలన్నింటినిదృష్టిలో పెట్టుకోవాలంటున్నాను. మనము ప్రతిన బూనాము ఎన్నోత్యాగాలు చేశాము, కష్టాలు పడినాము బాపూజీ నాయకత్వంలో సత్యం చెప్పాలని, ప్రజలను ఆదుకోవాలని, ప్రజారాజ్యం పేరిట పార్టీ పేరిట పెత్తనందారులు అధికారాలు అన్ని అనుభవించడానికి వీలులేదు ఇది ప్రజలసొమ్ము. అధికారాలు వస్తూఉంటాయి, పోతూ ఉంటాయి. అందుచేత నేను మనవిచేస్తున్నాను, అన్నికష్టాల్నికూడ చెప్పవచ్చు. Minor irrigation మొదలుకొని, peons విషయం మొదలుకొని అన్నికష్టాలు అందరూచెప్పవచ్చు. ఈ ఈ కష్టాలున్నాయని మరొక పర్యాయం ఏకరువు పెట్టదలచినాము. ఈ corruption పోవాలి ఇక్కడ మనము నీతి మార్గాన్ని అనుసరిస్తే, అన్నిచోట్ల నీతి ఉంటుంది. ఇక్కడ నీతి లేనప్పుడు, ఇతరులకు చెప్పే శక్తి మనకు ఉండదు. అందుచేతనే బాగా ఆలోచించండని విజ్ఞప్తి చేస్తున్నాను. ఉన్నదానిని కప్పి పుచ్చడానికి వీలులేదు. మనకు పత్రికలు ఉన్నాయి. అధికారాలను కులాలను బట్టి కమ్మ, రెడ్డి, నాయుడు, హరిజనుడు అని ఈ విధంగా కులాలవారిగా పంపకాలు చేసుకోవడం, గాంధీజీ ఏదైతే చెప్పాడో దానికి విరుద్ధంగా జరుగుతున్నది. జరగలేదని అనగలరా ? దీన్ని ఏలాగు కప్పిపుచ్చగలరు ? లోకానికి ఇక్కడ ఉన్న లెక్కలు, చర్యలు రుజువుచేస్తాయి. ప్రజలలో విజ్ఞానికులు, చదువుకొన్నవాళ్ళు, నీతిమంతులు లేరా ? వాళ్ళందరు మన చర్యలను పరిశీలిస్తూనే ఉంటారు. ఆ విషయం ఆలోచించండి. కొంతమంది పెద్దలమీద నాకు భక్తి లేకపోలేదు, నమ్మకం లేకపోలేదు, విశ్వాసం లేకపోలేదు అతిరథ మహారథులు అందరు ఉండి కూడా, భీష్మునివంటివాడు ఉండికూడా కౌరవులను రక్షించలేకపోయినారు. అయిదుగురైనా పాండవులు గెలుచుకొన్నారు. అది దృష్టిలో ఉంచుకోవాలి. మనకు చరిత్ర బాగా గుణపాఠాలు

నేర్పినాది. నీతి ఉన్నటువంటివాడు ఎక్కడా జంకనక్కరలేదు. దేనికి దడవడు వాడు. ఏకాకిగా ఉన్నా, ఎక్కడ ఉన్నా పోరాడుతూనే ఉంటాడు గాంధిజీ జీవితము మనకు ఉదాహరణ. ఆయన South Africa నుంచి వచ్చినప్పుడు ఆయనను ఎంతోమంది ఆదరించి కొనియాడారు. తన విధానంతో భారతదేశానికే గాక, ప్రపంచానికంతా ఆదర్శపురుషు డయ్యాడు. కాని ఇప్పుడు ఆయన చెప్పినదానికి, విరుద్ధంగా పరిపాలన జరుగుతున్నది. ఈ విషయాన్నికూడా దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ఈ supplementary demands విషయంలో, తతిమ్మా రాజకీయ భేధాలు వదలి పెట్టి, హారిజన హాస్టల్సు విషయంలో కాస్తా కనికరించవలెనని Finance Minister గారికి మనవి చేస్తున్నాను

**Sri P. Anthony Reddy*: (*Anantapur*). Madam Chairman, I thank the Government for taking up innumerable Governmental activities in almost all the districts of the State; number of villages have been electrified; number of irrigation schemes have been made into a fact and many more are being sanctioned. For all these I have to praise the efforts of the Government. It does not mean that everything is all right. Especially in the month of September when the Rayalaseema districts had drought conditions and there was almost a famine, the Chief Minister and the Finance Minister were very alert and immediately they took steps by which the poor ryot and the poor agricultural labourer had some work and made a living for nearly 3 to 4 months. We expected that thing would change, but unfortunately famine conditions are still rampant especially in Anantapur district and more so in the northern taluks. I am sure that if something is not done immediately things may become worse Our Finance Minister who is always in 'Brahmanandam' may feel that everything is all right throughout the State; but it is not so in Anantapur district. I therefore request the Finance Minister to be alert and immediately do something in order to relieve the poor ryot and the agricultural labourer

Madam, during the course of this year the Government has done two important things. One is the Administrative Reforms Committee and the other is change of Prohibition from police again to Prohibition

Department. Of course, the Government did these two things witn good intention. But I feel that there are innate difficulties in the two things they did. The Administrative Reforms Committee was composed of mainly I.C S. and I A.S. officers. When we want decentralisation and when we want to control red-tapism, these are not the people who could suggest reforms. After all, there are a few experienced non-officials who had suffered under this red-tapism and they would have given us good suggestions; unfortunately, the Government did not appoint any non-official and to that extent the Administrative Reforms Committee was defective; and a casual reading of their report shows that this Committee did not at all tackle redtapism properly, nor did they tackle decentralisation properly. Therefore, I would request the Government to revise this body and take some other step by which decentralisation in administrative set-up could be brought about and red-tapism controlled

With regard to Prohibition, the Government felt a few years back that the Prohibition department had failed in the implementation of prohibition programme. Then they transferred this department to the Police after the experience they had with the Prohibition department. Now we find even the Police have failed. Now again, the Government have transferred it to the Prohibition Department, and the old officers are taken back to the Prohibition department. Do you think, Sir, that these old prohibition officials who failed to implement prohibition will again succeed? I think it is a wrong step. I would request the Government to revise the policy, and if they are sincere in implementing prohibition this is not the proper method.

Sir, during the British regime, all Congressmen and almost all parties used to brand the British regime as bureaucratic as it showed no consideration to the people, not even to the then legislators

I feel, Sir, we have made our system of administration more bureaucratic than it was during the British regime. Our Ministers are almost puppets in the hands of the Secretariat. They think of bringing some legislation and immediately they give their ideas; for drafting of the Bills it goes to the Law Department. If you just

scrutinise all the Bills that have come before the Assembly for the last three or four years, we would see that in every Bill there would be some clause or the other wherein the grip on the implementation of the particular legislation will be in the hands of the Secretaries. It is introduced so stealthily that very few people detect it, and if they fail in introducing a clause in the Bill itself, while drafting the rules they will bring in something or the other whereby the grip of the Secretariat will be introduced in its implementation. For this, I have a suggestion to make The Ministers should have a consultative body of legislators. If the Ministers feel that there is no talent among the legislators, I have no quarrel. I do not think any Minister will dare to say so. Among the legislators, you have got excellent lawyers, fine Doctors, social workers and educationists. In almost every field of activity, we have some people or the other who are interested in that particular activity or who are experts in that line. Supposing, the Minister in charge of Public Health has a consultative body of Doctors and persons who are interested in Public Health, while bringing forward a legislation, at the drafting stage if he consults this consultative body, I am sure, it will be more practicable and more realistic. Why should the Ministers feel shy of consulting the legislators? There is something wrong Either they have not thought about it or they are almost under the grip of the Secretariat. As I said, in the beginning, I give this suggestion to our Ministers of having a consultative body, I do not say advisory body, for if we say that the Ministers may find it difficult - of legislators for consultation.

Next, Sir, I regret to remark, with due deference to some of our officers that in the departments, casteism, nepotism and favouritism are very common. A particular caste official will try to pull up his own caste man, ignoring other castes people, who are efficient, hard-working and sincere. When an appeal goes to the Secretariat, the Secretariat very often simply supports the opinion of the departmental head. If such is the case, I do not see any reason why there should be a Secretariat. The Secretariat is there because the Government wanted a set-up which is not connected with the

public and which can always calmly think over and come to a just conclusion. Unfortunately, our Secretariat is failing in this duty. If we just go round the Districts, we find cases where really efficient people suffer, because they do not belong to the particular community of the departmental head. Such cases are so common that one gets disgusted with this type of administrative set-up. I do not mean to say that there are no good officers who are very fair and who give due importance to efficiency, sincerity and hard work, but unfortunately, they are very few. Therefore, I request the Ministers and also the Secretariat that when an appeal goes to them, they should not blindly pass an order, they must scrutinise the appeal and find out the relation between the Head of the Department and the particular officer who has suffered and considering all these things they must come to a judicious conclusion. If they blindly support the departmental head or if they merely take the recommendation of somebody or the other, they will only be making injustice prevalent in our State. Therefore, at least in these things, a little care is required on the part of the Ministers as well as the Secretariat officials.

Lastly, Sir, I would like to point out that a lot of difficulties are put when an officer is transferred from one place to another. Months pass before he gets his salary. I don't see any reason why such delays occur. You may say the Accountant General is delaying. If the Accountant General is there only to delay the payment of salaries to these officers, I don't see any reason why the Accountant General's office should exist. The Government should draw the attention of the Accountant General's office and make them come to their senses, if they are really delaying these things. In the matter of pensions, the position is much worse. If a good and strict officer retires, he will be without money, and it is this poor fellow who suffers most by reason of his pension being delayed for months and years together. On the other hand, a fellow who had been corrupt, can just make use of his money in various departments and see that his pension is granted quickly, but an honest and strict officer - everybody will be against him - will have no money in order to pacify these people and his

pension is sanctioned after months or even years together! I request the Finance Minister to see that the officers who are transferred and the officers who retire do not suffer. If the Accountant General comes in the way, the Finance Minister must find ways and means by which something is immediately given: some subsistence pay may be given to the transferred officers and some subsistence pensions sanctioned to the retired officers, so that they they may not be put to hardship. I am sure, if these simple sngestions are followed, our administration will be better: there will be less grumbling among the lower officers, there will be less discontentment among the transferred and retired officers.

*శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోల్-రిజర్వుడు) : అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ బడ్జెటుపై కొన్ని సూచనలు యివ్వదలచుకొన్నాను. మొన్న ఆరోగ్యం, వైద్య శాఖామంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు మొత్తంమీద వివరంగానే చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెటులో ఆయుర్వేదానికి, యునానీ వైద్యానికి కొంత డబ్బు ఏర్పాటు చేశారు అయితే హోమియోపతి విషయంలో గుడివాడ కాలేజీకి రు. 12 వేల గ్రాంటు యిస్తున్నామని చెప్పారు; ఇంకా సెంట్రల్ గవర్నమెంటు రు 75 వేలు యిస్తుందని చెప్పారు. హోమియోపతి గురించి గత బడ్జెటు మీటింగులోకూడ శాసనసభలో నలుగురయిదుగురు సభ్యులు మాట్లాడారు. ప్రశ్నలుకూడ వస్తున్నాయి. మన రాష్ట్రంలో గ్రామాలలో లక్షలాది ప్రజలు హోమియోపతి వైద్యం చేయించుకొంటున్నారు. కాని ప్రభుత్వం ఈ వైద్యమునందు తగిన శ్రద్ధ చూపుట లేదు, తనయొక్క విధానం మార్చుకొనుట లేదు. కనీసం ఆయుర్వేదానికి, యూనానీకి allot చేసినంతైనా హోమియోపతి వైద్యానికి allot చేయాలి హైదరాబాదులో కాలెజీకికలిపి ఒక హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలి, అప్పుడే విజయవాడలాంటి రెండు మూడు సెంటర్సులోనైన, ఒకటి రెండు హాస్పిటల్సు ఏర్పాటుచేసి కావలసిన డబ్బు allot చేయాలని యింతకుముందు కొందరు సభ్యులు కోరారు. హోమియోపతి వైద్యం విషయంలో తమ విధానం ఏమిటో ప్రభుత్వం వివరించలేదు. హోమియోపతి వైద్యంఎడల ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ వహించవలసి ఉంటుంది. అలోపతిక్, ఆయుర్వేదముకు కూడ తగ్గని కేసులు హోమియోపతి వైద్యమువల్ల తగ్గుతున్నవి. కాబట్టి ప్రభుత్వం హోమియోపతి ఎడల హెచ్చు శ్రద్ధ చూపవలసిఉన్నది.

హరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి ఇళ్ళస్థలాలు ఇచ్చే విషయంలో చాలా ఆలస్యం జరుగుతున్నది పది, పదిహేను సంవత్సరాలైనప్పటికీ, పరిష్కారం కాని కేసులు ఎన్నో ఉన్నవి పూర్తిడబ్బు కడితే హరిజనులకు ఇళ్లు ఇస్తామంటారు, వారు పూర్తిడబ్బు కట్టినప్పటికీ, త్వరగా వారికి స్థలాలు ఇవ్వటం జరగటంలేదు తణుకుతాలూకా తీయావరం గ్రామంలో హరిజనులు పూర్తిడబ్బు కట్టి ఫలానా సర్వేనెంబరు భూమి ఇప్పించమని అప్లయిచేసి ఆరు సంవత్సరాలైనా, ఇంతవరకు ఆ భూమి వారికి ఇప్పించలేదు ఆ సర్వేభూమి తీసుకొని ఇస్తామని ప్రభుత్వం మొన్న సమాధానం చెప్పింది హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటానికి ప్రభుత్వం భూమి ఎక్వయిర్ చేయటానికి కొన్ని సంవత్సరాలు పడుతున్నది వారు కోరినస్థలం ప్రభుత్వం ఎక్వయిర్‌చేసి యివ్వాలి. తూర్పుగోదావరిజిల్లా తునితాలూకా కృష్ణాపురం గ్రామంలో హరిజనులు ఆరు సంవత్సరాల క్రితమే ఇళ్ళస్థలాలకు రు. 6,300 లు చెల్లించారు. ప్రభుత్వం ఆ భూమి ఎక్వయిర్ చేయటంలో ఆలస్యం చేయటంవల్ల, ఆ భూమిఖరీదు పెరగటం, తిరిగి 35 వందలు కడితేనే వారికి భూమి ఎక్వయిర్‌చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పటం జరిగింది ఆ కూలిప్రజలు, పేదవారు ఎంతో కష్టపడి ఆ 35 వందలు కట్టారు. ప్రభుత్వం ఇంకా ఆ భూమి ఎక్వయిర్ చేయలేదు హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే విషయంలో చాలా దారుణంగా ఆలస్యం జరుగుతున్నది. చాలామంది శాసనసభ్యులు హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వవలెనని ఆందోళన చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం గుర్తించటంలేదు రాజోలుతాలూకా అంతర్వేదిపాలెంలో 57-58 లో 50 మందికి ఒక పేటలో ఇళ్ళస్థలాలు ఇచ్చారు. తర్వాత రెండుసంవత్సరాల అనంతరం 60-61 లో మరొక పేటలో 50 మందికి ఇళ్ళస్థలాలు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌వారు శాంక్షన్ చేశారు అక్టోబరు ఒకటవతేదీనుండి సోషల్ వెల్‌ఫేర్ కార్యక్రమాలు జిల్లాపరిషత్‌కు ట్రాన్స్‌ఫర్ అయినవి. జిల్లాపరిషత్ నాలుగవ స్టాండింగ్‌కమిటీ, సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌వారు ఇచ్చిన శాంక్షన్‌ను రద్దుచేసినారు. భూస్వాముల వత్తిడివల్ల అక్కడ ఉన్న సభ్యులు యీ విధంగా రద్దుచేసినారు. దానివల్ల హరిజనులకు అన్యాయము జరిగింది. ఇళ్ళస్థలాలు 60-61 వ సంవత్సరంలో ఇవ్వకపోయినా, 61-62 వ సంవత్సరంలో అయినా డిశంబరులోగా ఎంక్వయిర్‌చేసి ఇవ్వాలని కోరుతున్నాను స్కాలర్‌షిప్స్‌కు ప్రభుత్వం అదనంగా గ్రాంటు చేసింది. అందుకు మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. తెలంగాణాలో వెనుకబడిన తరగతులవారికి, హరిజనులకు మన రాష్ట్రప్రభుత్వం రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని ప్రొవిజన్ లేదు. ఆ ప్రొవిజన్ ఆంధ్రలో ఉన్నది. ఆంధ్రలో హరిజనులకు, వెనుకబడిన తరగతుల

వారికి, షెడ్యూల్డ్ కేస్సు వారికి రాష్ట్రప్రభుత్వము యొక్క రెసిడెన్షియల్ స్కాలర్ షిప్స్ ఇస్తున్నారు. ఆ విధంగా ఇచ్చే ప్రొవిజన్ తెలంగాణాలో లేక పోవటంవల్ల, తెలంగాణాలో ఉన్న వెనుకబడిన జాతులవారు హరిజనులు సెంట్రల్ గవర్నమెంట్ డబ్బు అయిపోయిన తర్వాత స్టేటుగవర్నమెంట్ నుండి డబ్బు రాక ఎంతోమంది సఫర్ అవుతున్నారు ప్రభుత్వం యీ నెలాఖరులోగా వారికి డబ్బు ఇచ్చేటట్లు చూడాలి ఆంధ్రలో అవలంబించింది తెలంగాణాకుకూడ అప్లయి చేయాలని నేను కోరుతున్నాను. చాలాకాలంనుండి బంజరుభూములను సాగుచేస్తున్నవారిని భూములనుండి తొలగించము, వారికి ఆ భూమిపై పట్టా లివ్వటానికి ఆలోచిస్తున్నాము అని రెవిన్యూమంత్రి రంగారెడ్డిగారు, ముఖ్య మంత్రి సంజీవయ్యగారుకూడ చెప్పారు 20, 30 సంవత్సరాలనుండి హరిజనులు సాగుచేసుకొంటున్న బంజరుభూములు, పోరంబోకు భూములు ఉన్నవి అభ్యం తరం లేని ఎసెస్డ్ వేస్ట్, అన్ ఎసెస్డ్ వేస్ట్‌లాండ్స్ ఉన్నవి వాటిని హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి, పేదవారికి పట్టాలిస్తామని గౌ మంత్రులు చెప్పిన దానిని మేము ఒకహామీగా తీసుకొంటున్నాము. వారిచ్చిన వాగ్దానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నాళ్ళనుండో భూములు సాగుచేసుకొంటున్నవారికి పట్టాలు ఇవ్వటానికి గతంలో ఉన్న జి ఒ. ను సవరించటానికి ప్రభుత్వం వెంటనే పూను కోవాలని కోరుతున్నాను. హరిజనులు, వెనుకబడిన తరగతులవారు ఎఫ్.ఎల్ సి సొసైటీలు పెట్టుకొని, గోదావరి లంకభూములను కౌలుకు తీసుకొని జీవిస్తు న్నారు ఇప్పుడు ఇంకా చాలా సొసైటీలు ఏర్పాపై, హరిజన సొసైటీలకు పోటీగా తయారై, ఇన్‌ఫ్లూయన్స్‌చేసి, ఈ లంకభూములను తీసుకొంటున్నారు హరిజనసొసైటీల నుండి మూడు సంవత్సరాల సగటు రేటు కౌలు వసూలు చేస్తున్నారు ఇంకా 20 పర్సెంట్ అదనంగా కట్టి వారివద్దనుండి వసూలు చేస్తున్నారు. ఆ లంకభూములు వారికి సకాలంలో హెండోవర్ చేయకపోవటం వల్ల సరైన సీజన్‌లో పంటలు వేయలేకపోతున్నారు వరదలవల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు, వారు పన్ను కట్టలేకపోతున్నారు. వారు తమ పుస్తె, పుడక తాకట్టుపెట్టి పన్ను చెల్లించినప్పటికీ, మార్చినెలలో కట్టలేదని చెప్పి, వారిని డిఫాల్టర్స్ లిస్టులో చేర్చారు వారు తమ ఆరువేలరూపాయల బకాయి చెల్లించి నప్పటికీ, లంకభూములు మూడు సంవత్సరాల వరకు పొందని సొసైటీలు ఉన్నవి. వారికి సకాలంలో సక్రమంగా లంకభూములు కౌలుకిప్పించాలని కోరు తున్నాను. పది పదిహేను సంవత్సరాలనుండి హరిజనులు సాగుచేసుకొంటున్న భూములను రాజకీయబాధితులకు మంజూరుచేశారు హరిజనులు ఆందోళన చేసిన ఫలితంగా, రాజకీయబాధితులకు కొంతమందికి ఆ భూమిపై పట్టా ఇవ్వ లేదు. కొంతమందికి పట్టాఇచ్చారు. అక్కడ భూమిసాగుదార్లను తొలగించటానికి

ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఎవరూ సాగుచేసుకోనటువంటి భూములను రాజకీయబాధితులకు ఇవ్వండి. తమ పుస్తె, పుడక అమ్ముకొని, ఎంతోకష్టపడి ఎంతోకాలంనుండి హరిజనులు సాగుచేసుకొంటున్న భూమిని రాజకీయబాధితులకు ఇవ్వటం న్యాయంకాదు ఎంతోభూమిగల ధనవంతులకుకూడ రాజకీయ బాధితుల పేరుతో వారికి భూములు ఇస్తున్నారు కాని, పేదవారు ఎంతో కష్టపడి పోరంబోకులు సాగుచేసుకొంటూంటే "రూల్సు ప్రకారం అవి అబ్జక్షనబుల్ లాండ్స్" అని చెప్పి, వారిని ఎవిక్ట్‌చేసి, వారిపై కేసులుపెట్టి పెనాల్టీలు విధిస్తున్నారు. అదే భూమిని రాజకీయబాధితులకు మంజూరుచేస్తున్నారు. ఎవరి ఆక్రమణలోలేని భూమిని రాజకీయబాధితులకు ఇవ్వండి అందుకు ఎవరికీ ఆక్షేపణలేదు.

గోదావరి షట్టర్స్‌ను పెంచటానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. షట్టర్స్ విషయంలో చాలా డబ్బు ఖర్చుపెడుతున్నది. కృష్ణానదిపై బేరేజ్, రెగ్యులేటర్ కట్టినట్లుగానే, గోదావరిపైనకూడ రెగ్యులేటర్ బ్రిడ్జి కట్టినట్లయితే వరదలను కంట్రోల్ చేయడానికి, రహదారి సౌకర్యాలకుకూడ చాలా ఉపయోగపడుతుంది. ఆలమూరు దగ్గర బ్రిడ్జి కడుతున్నాముకదా, మళ్ళీ రహదార్లకొరకు యీ బ్రిడ్జి ఎందుకు ?— అని అడగవచ్చును. కాని రాజమండ్రి చేరటానికి— షట్టర్స్‌ను పెంచటానికి అయ్యే ఖర్చుకంటే, అదనంగా ఇంకో 50 లక్షలు ఖర్చుపెడితే, రెగ్యులేటర్ బ్రిడ్జిని నిర్మించటానికి అవకాశం ఉన్నది. అది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, అక్కడ రెగ్యులేటర్ బ్రిడ్జి నిర్మించే విషయం ఆలోచించాలని నేను కోరుతున్నాను.

*శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) : అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన **Suplementary demand** ను బలపరుస్తూ రేపెల్లె తాలూకాలో నా నియోజకవర్గంలో ప్రజలుపడే బాధలు కొన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. మా తాలూకాలో రెండు మురుగుకాలవలు ఉన్నాయి. మా తాలూకా సముద్రపు ఒడ్డున ఉన్నది. అందువలన గుంటూరు తాలూకానుండి, తెనాలినుండి ఎక్కువగా వరదలు వస్తూ ఉంటాయి. దానివలన అక్కడ ఉన్న రైతులకు ప్రతి సంవత్సరము చాలనష్టం వస్తున్నది. మేము అర్జీలు పెట్టుకొనగా గవర్నమెంటు రేపెల్లె రేవు అనే మురుగుకాలవను మొన్ననే **sanction** చేసినది. అందుకు రేపెల్లెతాలూకా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. భట్టిప్రోలు మురుగు డ్రైనేజీకాలవ ఒకటి ఉన్నది అదికూడ చాల అవసరం దానిని కూడ ప్రభుత్వం తొందరగా **sanction** చేస్తుందని ఆశిస్తున్నాము. రేపెల్లెతాలూకాలో జిల్లాబోర్డు హాస్పిటల్‌ను గవర్నమెంటు హాస్పటల్‌గా చేశారు. కాని

దానిని గవర్నమెంటు హాస్పిటల్ అనుకోడానికే వీలులేదు. లక్షజనాభా కలిగిన తాలూకా head quarters hospital లో ఎంతమంది రోగులు ఉన్నారో తెలియదు. ఆ హాస్పిటల్ భవనాలు పెంచి beds ఎక్కువ చేయవలెనని గవర్నమెంటును కోరుతూ ఈ time యిచ్చినందుకు మీకు అభినందనలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ఎన్. పెద్దన్న (ఖమ్మం-రిజర్వ్‌డ్) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ ప్రవేశపెట్టిన Supplementary demands పైన, యిదివరకు నా అభిప్రాయాలు చెప్పినప్పటికీ, మళ్ళి వాటిని పమీక్షచేస్తూ ఒకటి, రెండు క్రొత్త విషయాలు చెప్పదలచుకున్నాను Shedule castes కు Harijans కు కేటాయించిన డబ్బు రు 91,56,000 ఉన్నది దీనిలో మంచినీటిబావుల కొరకు రు 1,60,000 కేటాయించబడింది నిజంగా హరిజనులకు బావులు త్రవ్వించడం జరుగుతోందా అనేది గవర్నమెంటువారు పరిశీలించాలి నేను ఒక ఉదాహరణ మీ దృష్టికి తేవలిచాను. 1959 లో ఖమ్మం తాలూకాలో ప్రొద్దుటూరు గ్రామంలో హరిజనులందరు కలిసి బావి త్రవ్వించుకున్నారు Social Welfare Officer గారికి దరఖాస్తు పెట్టుకుంటే మంజూరు అయింది బావి త్రవ్వుకోవడం జరిగింది అక్కడ స్థానికముగా ఉండే ఆ Village Congress President గారు ఆ బావికై represent చేసి 800 రూపాయలు వారు తీసుకోవడం జరిగింది ఆ తరువాత బావిచుట్టూ గచ్చుతో కట్టించడానికి అని త్రవ్వించి అట్లా వదిలిపెట్టినారు. పనిమాత్రం ఏమి ముట్టుకోలేదు. 1959 లో బావి త్రవ్వించారు 1960 అయిపోయింది. 61 లోకి వచ్చాము ఆ గ్రామహరిజనులంతా Welfare Officer కు report చేస్తే Organiser వచ్చి investigation జరిపి గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చినప్పటికీ యింతమటుకు ముట్టుకోలేదు ఆ డబ్బు ఏమైనదో తెలియదు కాంగ్రెసు ప్రెసిడెంటు అయినవారు యింతవరకు తిరిగి చూడలేదు. ఆ బావి చాలవెడల్పు చేయడంవల్ల పూడిపోయి వాళ్ళకు నీళ్ళు దొరకకుండా పోవడం జరిగింది. ఈ విధంగా హరిజనుల సౌకర్యాల కొరకు allot చేసినడబ్బు హరిజనులు ఎంతవరకు ఉపయోగించుకోవడం జరుగుతున్నదో ప్రభుత్వమే ఆలోచించాలి. Social welfare department తోళ్ళ పరిశ్రమ చేసుకునే హరిజనులకు మనిషికి 500 రూపాయలు చొప్పున Vocational aid యిస్తారు. 4-2-61 వ తేదీన జిల్లా పరిషత్ సమావేశం జరిగింది, జిల్లా పరిషత్ సమావేశంలో grant చేసిన vocational aid 500 రూపాయలు హరిజనులకు యిచ్చే బదులు ఖమ్మం తాలూకా ప్రొద్దుటూరు గ్రామంలోని సి. హెచ్ ధనమ్మ అనే కోమటి కులానికి చెందిన ఆమెకు యిచ్చారు. కోమటికులం back-

ward class అవుతుందా, హరిజన caste అవుతుందా? Schidule castes వారికి backward class వారికి యిచ్చే 50 రూపాయలు vocational aid సి. హెచ్ ధనమ్మకు యివ్వడం జరిగింది. ఇది జాగ్రత్తగా ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను, Backward classesకు హరిజనులకు plough bullocks అని జత ఎడ్లను యిస్తారు. ఖమ్మం తాలూకా లచ్చగూడెం అనే గ్రామంలో తుళ్ళూరు రామరాజు అనే ఆయనకు 30, 40 ఎకరాలు ఉన్న భూస్వామి. 2 అరకలు వ్యవసాయం కలిగినటువంటి ఆయన, ఆయన ఎడ్లనే చూపించి అక్కడ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు certificate యిచ్చి డాక్టర్ certificate లేకుండా కమ్మరి ఆయనచేత కడ్డీ కాల్పించి, ఆ ఎడ్లపైన 'S' అనే ముద్ర వేయించి ఆయనకు రెండు ఎడ్లకు 304 రూపాయలు యిచ్చారు రెండు అరకల వ్యవసాయం కలిగి, 4 బండ్లు, 4 జతల ఎడ్లు, 30, 40 ఎకరాల భూమి కలిగిన భూస్వామిని వెనకబడిన తరగతిలో, హరిజనులలో చేర్చడంలో అర్థం ఉన్నదా? వెనకబడిన తరగతులవారికి హరిజనులకు ఎంతవరకు ఈ డబ్బు చేరుతున్నదో ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రొద్దుటూరు గ్రామంలో రఘుపతి అనే హరిజనుడు ఉన్నాడు. ఆయనకు యిల్లు లేదు. సెంటు భూమి కూడ లేదు. కాంగ్రెసు వాళ్ళకు ఉపయోగపడుతూ ఉంటాడు. దయ దలచి కాంగ్రెసు వాళ్ళు కనీసము బంచిరాయి భూమి కూడ యిప్పించలేదు. రోజూ గుండా యిజం కోసం రెండు రూపాయలు యిస్తూ ఉంటారు. అంతకుతప్ప యింకేమి లేదు ఆయన కమ్యూనిస్టుల యిళ్ళకు పోయి కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యివ్వండి, లేకపోతే మీ తలకాయలు పగలకొడతాను అంటాడు. అది ఒక్కటే ఆయన పని చింతకాని పంచాయితీబోర్డు ప్రెసిడెంటు certificateతో 2 ఎడ్లకు 304 రూపాయలు ఆయనకు యిచ్చారు. ఎటువంటివారికి ఈ డబ్బులు ఉపయోగపడుతున్నాయో మంత్రిగారు ఆలోచించాలి ఇప్పుడు ప్లానింగు మంత్రిగారు వ్రాసుకుంటున్నారు. దీనిని జాగ్రత్తగా ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. చెప్పాలంటే యిటువంటి ఉదాహరణలు చాల ఉన్నాయి. వీటన్నిటిలోకి యిప్పుడు పోవడం లేదు, Medical కు 89,66,000 కేటాయించారు. దీనిలో పంచాయితీ బోర్డుకు 91 వేలు యిస్తారు. కాని కనీసం 25 రూపాయలు మందులుకూడ ఉండవు 91 వేలు ఏ గ్రామం పేరో, ఏబోర్డుపేరో చెప్పి తీసుకుంటారు దొడ్డిదారిన డబ్బు అంతా ఖతమై పోతుంది. గజ్జిపుండ్లు అయితే బోరిక్ పోడరు యిస్తారు దెబ్బ తగిలితే ఐడిన్ వేస్తారు తలకాయ నొప్పి అంటే అనాసిన్ యిస్తారు. అంతకు తప్ప రెండో మందు ఏమి లేదు

ఒక భయంకరమైన వ్యాధి యీనాడు రాష్ట్రమంతటా పిచ్చలపిడిగా వ్యాపించబోతున్నది. అది పోలియోవ్యాధి. చివరికి యం. ఎల్. ఏలకు, మంత్రులకు అందరికి యిది ప్రాకబోతున్నది. మనకు తగిలినా మన మెట్లాగో బయటపడగలం కాని పేదప్రజల గతి ఏమిటి? మేడికల్లులో అప్పుడే 7, 8 మందికి యీ వ్యాధి సోకింది. ఒఫీర హాస్పిటల్ చుట్టూ, ఎక్కడ చూసినా వీళ్ళే అక్కడమాత్రం మందులు లేవు 'మేము ఏమి చేయం గవర్నమెంటు మాకు యివ్వడం లేదు' అంటారు వాళ్ళు మొన్న పత్రికలోకూడ యిదేవిధంగా వచ్చింది పి వి జి. రాజుగారు 'సెంట్రల్ గవర్నమెంట్' అన్నారు డబ్బుగల వారు బెజవాడ మొదలగు ప్రాంతాలకు వెడుతున్నారు, డబ్బులేనివారు యిళ్ళకు వెడుతున్నారు ఆఖరికి పిచ్చికుక్క కరిచినా హాస్పిటల్సులో మందులు ఉండడంలేదు మావద్ద మందులు లేవు, మీరు మీ డబ్బులతో టెలిగ్రాం యివ్వండి పంపిస్తాం, ఎల్లుండికి వస్తాయి' అంటున్నారు ఈ లోపల మనిషి ఏం కావాలి? ఈ విధంగా పిచ్చికుక్క కరిస్తే కూడ మందులు దొరకడంలేదు (*Inturruption by Sri N. C. Seshadri*) వాస్తవమే కాని, టెలిగ్రాం డబ్బులుకూడా వీరే పెట్టుకోవాలి అంటున్నారు. కనీసం అది గవర్నమెంటు అయినా పెట్టుకోవాలిగదా! ఆ పేదలు ఎక్కడ నుండి తీసుక రాగలరు. ఈ విషయాన్ని మనంకూడ యోచించాలి

ఇక, కాన్సర్ వ్యాధి వుంది 'మావద్ద మందులు లేవు, హైదరాబాదు వెళ్ళండి అంటారు. టి బి కి వారవారం శానిటోరియం చూపిస్తారు. ధనుర్వాతానికికూడా గవర్నమెంటు హాస్పిటల్సులో మందులు ఉండడం లేదు అయితే యీ డబ్బు అంతా ఏమవుతున్నట్లు, ఎవరు తింటున్నట్లు? ఈ విషయం అర్థం కావడం లేదు.

నేను చివరిగా యింకొక ముఖ్యమైన విషయాన్ని చెప్పి ముగిస్తాను ఈ సంవత్సరం పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించి 30 లక్షల 10 వేల రూపాయలవరకు కేటాయించారు. అందుకు మా అభ్యంతరమేమి లేదు కాని, రాష్ట్రంలో, ముఖ్యంగా ఖమ్మంజిల్లాలో ప్రజలకు రక్షణ ఏవిధంగా లేకుండా పోయిందో వివరిస్తాను. 1961 సంవత్సరం ప్రవేశించి యింకా మూడు నెలలు కాకముందే ఖమ్మంజిల్లాలో యింతవరకు మూడు హత్యలు, ఎదు దౌర్జన్యాలు జరిగాయి. మొదటిది - గై కొళ్ళపల్లిలో జరిగిన హత్య. ఇది అందరికి తెలిసినదే, అతని పేరు వలపురెడ్డి వెంకయ్య దానినిగూర్చి investigate చేయుటకు యస్ బిని వేశాము అన్నారు.

రెండవది—వ్యక్తి పేరు - లక్ష్మయ్య, మైనంపల్లి పంచాయతీబోర్డులోని ప్యూన్. అతనికి దాదాపు 20 సంవత్సరాల వయస్సు ఉంటుంది. అతని కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలుకుక్కి రైలుక్రింద పడేశారు జనం అంతా అనుకున్నారు. నోట్లో గుడ్డలున్నాయి, యిది ఆత్మహత్య ఎంతమాత్రంకాదు అని అదికూడా investigation లో ఉంది. Police department వారు దర్యాప్తుచేస్తున్నారు అన్నారు. ఖమ్మంజిల్లాలోని వనం కృష్ణాపురం గ్రామం పోలీసుపటేల్, పేరు—తుల్లూరు రామయ్య—కమ్యూనిస్టు సానుభూతిపరుడు పంచాయితీబోర్డు ఎలెక్షన్‌లో తమకు ఓటుచేయలేదని యింటికి పిలిపించి విపరీతంగా కొట్టడం జరిగింది తలకాయ పగిలింది. ఒకచెయ్యి విరిగింది హాస్పిటల్‌కు తీసుకెడితే, అక్కడ మందులు లేవు. ప్రైవేటు డాక్టరువద్ద చికిత్స చేయించుకుంటున్నారు. ఇంతవరకు ఆ కేసు రిజిష్టర్ చేయడం జరగలేదు అలాగే కూసుమాని అనే గ్రామంలో మరొక దౌర్జన్యం జనవరి 10 వ తారీఖున జరిగింది. అక్కడ కాంగ్రెసువారికి 8 సీట్లు, మాకు 4 సీట్లు వచ్చాయి ఆ వాలిగింటికి రాజీనామా యివ్వండి, లేకపోతే తలకాయలు పగులుతాయని బెదిరించడం జరిగింది ఇద్దరిని దెబ్బలు కొట్టారు

మొన్న బయ్యావరంలో జరిగిన సంఘటన మీ అందరికీ తెలుసు. ఇక్కడ adjournment motionగా కూడా వచ్చింది అక్కడకూడ విపరీతంగా దెబ్బలు కొట్టడం జరిగింది. ఇల్లెందు తాలూకాలో రేడియ్య అనే ఒక లంబాడీ అతన్ని విపరీతంగా దెబ్బలుకొట్టి, బావిలో పడేసి అతనే పడిపోయాడన్నారు. రోజు రోజుకు యిటువంటి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. ప్రజలకు రక్షణ ఏ మాత్రం ఉండడంలేదు. మూడునెలలకు మూడు హత్యలు జరిగాయంటే యింకెన్ని జరుగుతాయో అర్థంగాకుండా ఉంది ఎన్నికలు వస్తున్నవి అవి ప్రశాంతంగా జరిపించవలసిన బాధ్యత మంత్రులమీద ఉంది. ఈ గుండాయిజాన్ని యిప్పటికైనా ఆపే ప్రయత్నం జరగాలి. నిన్న శ్రీ మంత్రి కొండా లక్ష్మణ్‌గారు తమ సమాధానంలో ఒకమాట అన్నారు 'అది కావాలి యిది కావాలి' అనేదేగాక, లెండి, లెండి అని ప్రజలను లేపే యం ఎల్. ఏ. లు వున్నారు. ఇక్కడ ఎక్సయిజు డిపార్టుమెంటుకు సంబంధించి ఒక విషయం చెబుతాను 12-12-60 వ తారీఖున యిల్లెందుతాలూకా బొమ్మనపల్లి గ్రామములో దొంగసారాబట్టీలు, దొంగతనంగా తాడిచెట్లను కొడుతున్న విషయాన్ని ప్రత్యక్షంగా తెలియజెయ్యడంకొరకు శ్రీ దొడ్డ నరసయ్య, ఎం. ఎల్. ఏ. గారి అధ్వర్యాన, యిక్కడ కొండా లక్ష్మణ్‌గారికి చెప్పి, యిద్దరు మద్దతుదార్లను, 13 మంది ఆఫీసర్లను, 25 మంది కాన్‌స్టేబిల్స్‌ను తీసుకెళ్లారు, అక్కడ రెండు

రోజులు మకాం చేసి, 13 దొంగసారా బట్టీలను, 111 పర్మిషన్‌లేకుండా తీసుకునే వాళ్ళను పట్టుకున్నారు. కేసు రిజిస్టర్ చేయడంకూడ జరిగింది అని మాత్రం చెప్పారు కాని కేసూ లేదు, రిజిస్టర్ చేయడమూ లేదు కొత్తగూడెంలో పొడ్డ నరసయ్యగారిని దెబ్బలు కొట్టేంతవరకు వెళ్ళింది ఆ పరిస్థితి. అంటే— శాసనసభ్యులకే దిక్కూ-మొక్కూ లేని స్థితి ఏర్పడిందన్నమాట ఈ పరిస్థితిని తొలగించి, రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత మంత్రులపై వుందని తెలియజేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను

*శ్రీ పి. తమ్మిరాజు అధ్యక్షా, చిన్న చిన్న యిర్రిగేషన్ పనులకు సంబంధించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోనడంలేదని మనవిచేస్తున్నాను తూర్పు గోదావరిజిల్లాలో ఏలేరు అనేది ఉంది. అక్కడ ఒక ప్రాజెక్టు నిర్మించడానికి యింతవరకు ప్రభుత్వం చర్య తీసుకోనలేదు ఏలేరు ప్రాజెక్టువలన ఆ ప్రాంతములో పంటలు బాగా పండడమేగాక, అదనంగా 80 వేల ఎకరం సాగులోకి వస్తుంది దీనివలన ఆహార కొరత కొంతవరకైనా తగ్గడానికి అవకాశముంది 1952 లో ప్రకాశంగారి ప్రభుత్వంలో దీని పరిశీలన జరిగింది. అప్పటినుండి యిప్పటివరకు దాన్నిగూర్చి ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు అప్పుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు (అప్పటి ఆర్థికమంత్రి) కూడా పరిశీలించడం జరిగింది.

తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట పండించడానికి అవకాశాలున్నాయి పెద్ద పెద్ద ప్రాజెక్టులు 100 కోట్ల వరకు ఖర్చుచేసి కట్టడంకంటే 2,3 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టులను పూర్తిచేస్తే మంచిది చిన్నవాటి విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించడంలేదు ఈ ఏలేరు ప్రాజెక్టును మూడవ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చాలనేది కాకుండా ఏదో ఒక స్కీములో చేర్చి పూర్తిచేయించాలని కోరుతున్నాను దీనిని కట్టకపోవడంవల్ల వర్షాలు వచ్చినప్పుడు ఎక్కువ నీరు వచ్చి వ్యవసాయాలు కొట్టుకుపోవడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టును కట్టితే రైతులకు చాల ఉపయోగంగా వుంటుంది వరద ముంపు తగలకుండా వుంటుంది అందువల్ల త్వరగాకట్టించాలని ప్రార్థిస్తున్నాను.

పిఠాపురంలో కిర్లంపూడి పంచదారమిల్లు ఉన్నది రోడ్ల సౌకర్యాలులేవు రోడ్లు సరిగాలేవు. బండ్లమీద టన్ను లేక 1½ టన్నుల చెరుకు వేయడం అవి విరిగిపోవడం జరుగుతోంది చెరుకు సెన్సునుంచి రోడ్లు వేయించాలనికోరుతున్నాను. సుగర్ మిల్లు మేనేజిమెంటువారు రైతుకు డబ్బు యివ్వడంలో చాల ఆలస్యం చేస్తున్నారు రైతు చెరుకుతోలిన 14 రోజులలో డబ్బుయివ్వాలని ప్రభుత్వంవారు ఒకబిల్లు పాస్‌చేసినప్పటికీ రైతులు ఎన్నోసార్లు అడిగినాకూడ 1960-61 సీజనుకు డబ్బు యివ్వడంలేదు. చెరకు తోలినాముకదా డబ్బు ఎందుకివ్వరు అని అడిగితే

డబ్బు లేదనితప్ప మరొక సమాధానం చెప్పడంలేదు వ్యవసాయశాఖ మంత్రిగారు తొందరగా డబ్బు యిప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డబ్బు యివ్వకపోవడంవల్ల రైతులు చాల కష్టపడుతున్నారు డబ్బు వడ్డీలకు తెచ్చుకొని చెరుకును ఫ్యాక్టరీలకు తోలిన తరువాత రైతులకు డబ్బు యివ్వకపోతే వారికి కూడిరానినష్టం కలుగుతోంది కాబట్టి త్వరగా డబ్బు యిప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

ప్లానింగు మంత్రిగారు గ్రామ పంచాయతీలకు, సమితులకు అధికమైన అధికారాలిస్తున్నామని అంటూవుంటారు ఈ మధ్యన పంచాయతీలకు ఎరువుల పంపకం పని వప్పచెప్పారు కొన్నిచోట్ల పంచాయతీ సమితులు ప్రెశిడెంటులను కమిటీగావేసి distribution చేయిస్తున్నారు తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని సమితులూ అట్లాగే చేశాయి. పిఠాపురం సమితిమాత్రం పంచాయతీ కమిటీకి యివ్వకుండా గ్రామంలోవున్న పెద్దరైతులను ప్రోగుచేసి కమిటీగా వేసి పంచాయతీ ప్రశిడెంటును కమిటీలో సభ్యుడుగా వేశారంటే అది చెప్ప లేనంత సిగ్గు అని చెప్పక తప్పదు పంచాయతీ ప్రెశిడెంట్లు అందరూకూడ యీ విధంగా వున్నదని 8 మాసాల క్రిందట ప్లానింగు మంత్రిగారికి కాగితం పెట్టుకున్నారు. కాని యిప్పటికీ దానిని మార్పు చేయలేదు పంచాయతీల లోనే అగ్రికల్చర్ కమిటీలను వేశారు కాబట్టి పంచాయతీ ప్రెశిడెంట్లే పిండి పంపకం చేసేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అన్ని పంచాయతీల లోను ప్రెశిడెంట్లే పంపకం చేస్తుంటే ఒక్క పిఠాపురం సమితిమాత్రం యీ రకంగా చేస్తున్నది Opposite party నుంచి M. L A గా రావడంవల్ల ప్రభుత్వంవారే యీ నిర్ణయం తీసుకున్నారని ప్రజలు అనుకొంటున్నారు. అన్ని చోట్ల ప్రెశిడెంట్లు పంపకం చేస్తుంటే మనకు ఇతర కమిటీలు వేసి రాజకీయ మురాల దృష్టితో చేస్తున్నారని ప్రజలు చాల భీభత్సంగా వున్నారు కాబట్టి ప్రెశిడెంట్లే పంపకం చేసేటట్లు చేయాలని కోరుతున్నాను.

పిఠాపురం సమితిలో ఒక hospital కట్టారు. ప్రభుత్వంవారు building కోసం proposal యిచ్చారు. ప్రస్తుతం యిచ్చిన ప్లానే యిచ్చారు. అనేక రకాల కొత్త ప్లానులు వస్తున్నాయి. Building తయారై పోయింది. మరుగు దొడ్డిగానీ, వంట చేసుకోడానికి గదికాని లేవు. Electric lights కు proposal లేదు. ఈ మూడుకూడ శాంక్షను చేయించాలని ప్రభుత్వాన్ని కోరు తున్నాను. ఈ time యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ నేను ముగిస్తున్నాను.

**Sri K Koti Reddy (Lakkireddipalli)* Madam Chirman, while speaking on the Supplementary Demads for Grants which are now under discussion, I may just refer to the fact that the Government have allotted some amount for the development of coffee plantations in the Araku Valley. India stands second in the world in the amount of coffee produced. I do not know if India still holds that position. I am, however, glad that some amount has been provided for in the budget for developing coffee plantations in the Araku Valley. I have only one point to make. We have all varieties of climate in our country—the coldest climate, the hottest climate, and temperate climate. That means India is in a position to produce all sorts of vegetables, fruits and grains In Araku Valley particularly the climate is very temperate and even in summer the weather does not go beyond 80°. I want to make just one suggestion in this connection. I see from the paper that they are producing Sama, Ragi and Rice there. These are grains which are normally produced in our country anywhere Instead of growing these, if the Government pays some attention, some kinds of fruits, which cannot be produced in the other parts of the country, can be very well grown in the Araku Valley. The question is, why can't we concentrate production of some fruits in the Araku Valley? Some years ago I was there and I made enquiries whether strawberries were grown there and I was told 'no'. Strawberries cannot naturally be grown in Cuddapah or even in Hyderabad It is the sweetest fruit which is famous in Switzerland. Everybody who goes to Switzerland eats them in considerable quantity and I was myself one of those who tasted the fruit, which is very sweet and delicious. Among the vegetables, take for instance Tomatoes. They are grown in any part of the country in winter but not in summer. I do not see why vegetables like Tomatoes and Peas should not be grown in the Araku Valley because of its temperate climate and because of its altitude. I would like the Government to make some efforts in this directton before they develop the coffee plantations. I do not object to coffee plantations being developed there but I would certainly like to see some of the fruits and good vegetables being grown in the temperate climate of the Araku Valley.

Another thing is, coming as I do from Rayalaseema, I would like to mention about famine. I would once again request the Finance Minister to take measures with the aid of the Government of India to relieve the people Rayalaseem from recurring famines in that area.

Finally, a word about the Secretariat buildings. I am not sure where the Secretariat buildings are going to be located. I believe survey is being conducted in Hyderabad and Secunderabad. Till the survey is completed I would like Government to put off the proposal. I would like to know whether the Secretariat buildings cannot be put up somewhere round here. After all for Secretariat Offices you can put up a 10-storeyed building or even a 100-storeyed building like the ones in New York and it should not require so much of space. Certainly it is more convenient to have the Secretariat buildings somewhere here. Apart from other things, it will save a lot of inconvenience to the poorer classes and the Office staff. Unless the Government wants to have palatial buildings I would like to see the Secretariat building located somewhere here. Perhaps the animals in the zoo could be removed from heje.

Thank you.

*శ్రీ మహమ్మద్ తహశీల్ (భద్రాచలం-జనరల్). అధ్యక్షా, నేను ఒకటి, రెండు విషయాలు మాత్రమే చెబుతాను. విద్యామంత్రిగారికి సంబంధించినవి మొదట చెబుతాను. ఏజన్సీప్రాంతమైన వెంకటాపురం తాలూకాలో ఎలిమెంటరీ స్కూల్సుకు కచ్చాబిల్డింగులు కట్టారు. రెండు సంవత్సరాల క్రితం ఒక ప్రశ్న వేశాను లింగాపురం స్కూలు చెడిపోయిందని కట్టిన ఆరుమాసాలకే కూలిపోయిందని దాదాపు ఆరువేలరూపాయలు ఖర్చుచేసి కట్టితే ఇట్లా అయిందని దానిపై ఇన్‌క్వయిరీ చేయించాలని నేను అడిగితే పరిశీలన చేయిస్తానని మంత్రిగారు సమాధానం చెప్పారు. అది ఏ స్టేజీలో ఉన్నదో నాకు తెలియదు కాని దానితోబాటు మూడు, నాలుగు స్కూలుబిల్డింగులు అదే తాలూకాలో పడిపోయాయి. కారణం ఏమిటో తెలియదు. పరిచలపల్లి స్కూలు పడిపోయింది, తంగ్రుడుపట్ల స్కూలు పడిపోయింది, గుమ్మడిదొడ్డి స్కూలు ప్రభుత్వం తీసుకొనక పూర్వమే కూలిపోయింది, జగన్నాథపురం స్కూలుకూడ కూలిపోయింది. ఇందుకు కారణం ఏమిటో తెలియడంలేదు పరిశీలన చేసేవారున్నారు కాని ఏమి చేస్తున్నారో అర్థంకావడంలేదు. రెండవ ప్రణాళికలో నిర్మించిన బిల్డింగులు

పడిపోతూంటే మూడవ ప్రణాళికలో మరల వాటినే నిర్మించుకోవలసి వస్తుంది గొఱ్ఱెకు ఎప్పుడూ బెత్తెడేతోక అన్నట్లు ఉంటుంది. ఎక్కడ ప్రారంభం చేశామో అక్కడే ఉంటాము. దీనిని గురించి పరిశీలన చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను ప్రభుత్వోద్యోగులకు ఆరోగ్యంచెడి మందులు తీసుకుంటే వాటి ఖరీదు ఇస్తామని G O P S 284 dated 20–11–1957 లో చెప్పారు అయితే నాకు తెలిసినంతవరకు చాలమంది ఎన్. జీ వోలు D.M.S. ఆఫీసుకు అప్లయి చేసుకుంటున్నారు కాని ఎవరికి సక్రమంగా డబ్బు రావడంలేదు చాల ఆలస్యం జరుగుతోంది కారణం ఏమిటో తెలియదు. D M S. ఆఫీసుకు వెళ్ళిన కాగితం వెనుకకు తిరిగిరావడంలేదు ఒకవేళ త్రిప్పి పంపితే సరిచేసి తిరిగి పంపిన తరువాత అట్లాగే ఉండిపోతున్నాయి ఈ కారణంవల్ల జీ వో వచ్చి నప్పటికి ఉపయోగం లేకుండా పోతున్నది నా నియోజకవర్గంలో అనేకమంది ఆఫీసర్లు పంపించుకున్నారు వారు ఏదైనా ప్రమాదంలో పడతారనే ఉద్దేశంతో వారిపేర్లు చెప్పడానికి నేను సిద్ధంగాలేను. కాని వారెవరికి ఇంతవరకు ఏమీ రాలేదు. D M S ఆఫీసుకువచ్చే అప్లికేషన్లను తొందరగా పరిష్కారం చేయాలనే నేను చెప్పదలచుకున్నది ఈ మధ్య నా ప్రశ్నకు సమాధానంచెబుతూ భద్రాచలం డివిజన్‌లో 23 వాగులకు 74 లక్షల రూపాయల ఖర్చుతో బ్రిడ్జిలు కట్టడానికి ఎస్టిమేట్సు తయారుచేశారని చెప్పారు వీటిని మూడవ ప్రణాళికలో తీసుకుంటామని సమాధానం చెప్పారు గోదావరినదిపై భద్రాచలంవద్ద బ్రిడ్జి నిర్మించేనాటికి వాగులపై వంతెనలు నిర్మిస్తేనే కాని ఉపయోగం ఉండదు మొదటి సంవత్సరంలో తీసుకోవలసిన వాగులు ఎనమూరు, నందిగామ, తోటపల్లి, ఎల్లిపాక, తూరపాక, గిద్దలమందు వాగులపై వంతెనలు తీసుకుని, గోదావరిపై బ్రిడ్జి అయేనాటికి పూర్తిచేస్తే, రెండు తాలూకాలలో సగ భాగానికి కమ్యూనికేషన్సు పూర్తిఅయినట్లు భావించుకోవలసి ఉంటుంది. మిగతా రోడ్లవిషయంలో progress బాగానేఉంది ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను వాటితోబాటు వీటినికూడా తీసుకోవాలని మనవిచేస్తు న్నాను. ఇరిగేషన్ విషయంలో భద్రాచలం నియోజకవర్గం అధ్వాన్నంగా ఉందని చెప్పక తప్పదు చిన్న చెరువులకు మరమ్మతులు జరగడంలేదు వర్షాలు బాగాకురిస్తే ఆకాశవాగులక్రింద బాగా పండుతుంది, లేకపోతే లేదు. భద్రాచలం తాలూకాలో కొత్తూరు - అచ్యుతాపురంవద్ద తోటపల్లి వాగువద్ద ఒక రిజర్వాయరు నిర్మించాలని ఇంజనీర్లు ఇప్పటికి రెండు మూడుసార్లు పరిశీలన చేసినారు. ఆకాశవాగు 1500 ఎకరాలు సాగుఅయేది రిజర్వాయరును నిర్మిస్తే ఖచ్చితంగా మూడువేల ఎకరాలు సాగుఅవుతుంది. దానిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని మూడవప్లానులో చేర్పించే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను

శ్రీ సి. హెచ్. సత్యనారాయణ అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్సు సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేస్తాను మనం ప్రణాళికలను రచించి అమలు చేసుకుంటున్నాము. మనం ప్రణాళికా యుగంలో ఉంటున్నా రివెన్యూ డిపార్టుమెంటు పాతబడిన పురాతన పద్ధతులలో నడుస్తున్నది జిల్లాకలెక్టర్లకు తెలుగు రావాలని లేదు. సామాన్య ప్రజలలో ఇంగ్లీషు వచ్చినవారు చాల తక్కువ నూటికి నలుగురో, అయిదుగురో ఉంటారు మనం స్వాతంత్రం పొంది 15 సంవత్సరాలైనా, మనం తృతీయ ప్రణాళికలోనికి వస్తున్నా, త్రాగడానికి మంచినీళ్ళులేని పరిస్థితిలో ఉన్నాం

పరిషత్తులవారిని అడిగితే సమితులకు మేము యివ్వమన్నాం అంటున్నారు. అట్లా ఉన్నది మంచినీటి బాధ కొప్పల్ ప్రాంతంలో ఉన్నవారికి కొన్నిమైళ్ళదూరం పోతేనేగాని నీళ్ళు దొరకడంలేదు ఇబ్బంది పడుతున్నారు. మంచినీటిబావుల గురించి ఎక్కువ ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను పున్నయ్యగారు చెప్పారు, జిల్లా పరిషత్తు టీచర్సు ట్రాన్స్ఫర్ గురించి అన్యాయాలు జరగలేదని నేనూ ఒప్పుకుంటాను. సమితులలో జరుగుతున్నాయి. షేర్మహమ్మదుపురంలో పదిమంది టీచర్సును ట్రాన్స్ఫరు చేశారు దానిగురించి ప్రభుత్వానికి మనవిచేసి ఉన్నాం ఇంతవరకు దానిగురించి ఎట్టి దర్యాప్తు లేదు. సర్వాధికారాలు వారికి ఉన్నాయని చెబుతున్నారు మంత్రిగారే చూసి సవరణ చేయడానికి శ్రద్ధ తీసుకుంటేనేగాని సమితులలో చాల అన్యాయాలు జరుగుతున్నాయి. కాబట్టి జాగ్రత్తగా చూడాలని కోరుతున్నాను సమితులలో హెల్తు సెంటర్సు పెట్టారు అక్కడ డాక్టర్సు లేరు సుమారు రెండు సంవత్సరాలైనది పదివేల రూపాయలు కట్టేశాము వైద్య సదుపాయాల గురించి చాలకష్టాల పాలవుతున్నాము కనీసం ట్రెయినింగు అవుతున్న డాక్టర్లను విధిగా పల్లెటూర్లలో సర్వీసుచేస్తేనే గాని సెలెక్టు చేయకూడదనే విధానం అనుసరించాలి పల్లెటూర్లలో డాక్టర్లకు ఉచితంగా ఇళ్ళు యిస్తాం అని చెప్పినప్పటికీ డాక్టర్లురాకుండా ఉన్నారు కో-ఆపరేటివు సొసైటీలలో జరుగుతున్న అన్యాయాలు చూస్తే చెప్పడానికి అలవికాదు. లార్జిస్కేలు సొసైటీలు ఆర్గనైజు చేసి సుమారు నాలుగు సంవత్సరాలైనది. ప్రెసిడెంటును నామినేటు చేశారు గవర్నమెంటు. చేసిన తరువాత ఎవరో కొంతమంది వచ్చి మంత్రిగారికి రిప్రజెంటేషను చేశారు ఆ ప్రెసిడెంటును తీసివేసి మరొక ప్రెసిడెంటును వేశారు ఇదివరకు ఏ. సి. సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు పాప పరిహారార్థం భద్రాద్రి రాములవారి కోవెల కడతామని ఒప్పుకొంటున్నట్లుంది మంత్రిగారి వ్యవహారం చూస్తే. కేంద్ర ప్రభుత్వమువారు బ్రహ్మాండమైన ఆశలు

పెట్టుకున్న కో-ఆపరేషన్‌ను యిట్లా వ్యవహారం చేస్తుంటే ఎట్లా బాగుపడు తుంది దేశం బాగుచేస్తామనే ఉద్దేశ్యం ఎట్లా పూర్తవుతుందో అర్థంకాలేదు ఇక హరిజన వెల్ఫేరు ఆఫీసర్సును వేశారు తగువులు పెట్టడమేగాని సమస్యను పరిష్కారం చేయడం వారి చేతకాకుండా ఉంది. మైనరు ఇరిగేషను పనులు సమితులకు యిస్తారని రివిన్యూశాఖవారు పనులు మానేసి మే, జూన్‌లలో ప్రారంభించేలాగుంటే ఏమి పనులు అవుతాయి ఇప్పుడే రివిన్యూ డిపార్టు మెంటుచేతనే మైనరు ఇరిగేషను పనులు ప్రారంభించునట్లు ప్రభుత్వం వెంటనే ఉత్తరువులు జారీ చేయాలని కోరుతున్నాను. నందివాడ ప్రాజెక్టుకు ఫౌండేషన్ స్టోన్ వేస్తాం అంటున్నారు బడ్జెటులో చూస్తే ఎక్కడాలేదు నారాయణ పురం ప్రాజెక్టుకు సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టువలగా పునాదిరాయి వేశారు అప్పుడు వద్దన్నాం, ప్రజలకు అనుకూలంగా ఉండదు అన్నాం. నందివాడ ప్రాజెక్టు వేయండి బాగుంటుందంటే మేము ఇక్కడే వేస్తాం కాంగ్రెసువారు చెప్పారు అని నారాయణపురం ప్రాజెక్టు వేయించారు. కాని యిప్పటికి 7, 8 సంవత్సరాలైంది. ఆ ప్రాజెక్టు పని పూర్తికాలేదు. నందివాడ ప్రాజెక్టు గురించి దీనిలోలేదు. పునాదిరాయి ఏప్రిలులో వేస్తామని బడ్జెటులో తమ పద్దుపైన మాటలాడుతూ ఇరిగేషను మంత్రిగారు చెప్పారు. కాని ఎక్కడా బడ్జెటు పుస్తకాలలో కనిపించదు. ఇలాగ ఎలక్షనుకోసం ప్రాజెక్టులకు పునాదిరాయి వేసి కాలక్షేపాలు చేస్తేకాదు ఆచరణలో నందివాడ ప్రాజెక్టు కావాలి ఆ ప్రాజెక్టు పూర్తిచేస్తే చీపురుపల్లి తాలూకా కవరవ్ అవడానికి అవకాశముంది చీపురుపల్లి తాలూకా రాయసీమకు మించి పోయిన తాలూకా ఆంధ్రప్రదేశ్‌లో కరువు వచ్చిందంటే చీపురుపల్లి తాలూకాలో కొంతవరకు పంటలు పోవడం ఆచారం నందివాడ ప్రాజెక్టు గురించి సప్లిమెంటరీ గ్రాంటులోనైనా పెట్టి పని పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను. ఫేమిన్ గ్రాంటు యిచ్చారు, రోడ్ల మరమత్తులకోసం మూడు లక్షలు ఇచ్చారు. ఇస్తే యింత ఖర్చు పెట్టలేను. 70 వేలు ఉంచుకొని మిగతాది సరెండరు చేస్తానని కలెక్టరుగారు వ్రాశారనీ పూర్తిగా సరెండర్ చేయవలసినదిగా డైరెక్షన్ యిచ్చినట్లుగా యిక్కడకు వచ్చిన మిత్రులవల్ల తెలుస్తోంది. పనులు చాలమట్టుకు ప్రారంభించారు. పూర్తికాలేదు. ఫేమిన్ గ్రాంటు ఇంకా కొన్నాళ్ళవరకు ఉంచేటట్లు పనులు వెంటనే శాక్షను చేస్తూ ఉత్తరువులు యివ్వాలని కోరుతున్నాను. హరిజన వెల్ఫేరు గురించి చాల ఆందోళన ఉంది. హరిజనులు లేకపోతే వెనుకబడిన తరగతులవారైనా హరిజన వెల్ఫేరు ఆఫీ సర్సుగా వేస్తేనేగాని హరిజన సమస్యలలో చాల అనర్థాలు జరుగుతాయి. వెల్సుగురించి సైట్సు గురించి గ్రామాలలో తగువులు పెట్టేశారు. కాని

58 లో గెజిటు పబ్లికేషను అయినప్పటికీ తగువులు పెట్టి హరిజనులకు సైటు యివ్వకుండా చేస్తున్నారు కాబట్టి యిటువంటి అక్రమాలు జరుగకుండా చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) అధ్యక్షా ! ఈ డిమాండును బలపరుస్తూ రెండు విషయాలుమాత్రం మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను రాష్ట్రంలో నేడు వెనుకబడిన తరగతులకు సహాయాలు పంచడంలో అన్యాయాలు జరుగుతున్నాయి వెనుకబడిన స్థితిలేని లక్షాధీనులుకూడా మత ప్రాతిపదికమీద లిస్టు ఆధారం చేసుకుని కాలేజీలలో సీట్లు యితర గ్రాంట్లు పొందుతున్నారు కాబట్టి యిదివరకు పంజాబు రాష్ట్రంలో చేసినట్లుగా ఆర్థికంగా వెనుకబడిన వారికి (వంద రూపాయలో రెండువందల రూపాయలో ఆదాయం లోపువారిని వెనుకబడిన వారుగా నిర్ధారణచేసి సహాయంచేస్తే సద్వినియోగం అవుతుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను గత సమావేశంలో ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు కాబట్టి మళ్ళీ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను తమ ప్రాతిపదిక కాకుండా ఆర్థిక ప్రాతిపదికపైన యీ విషయం ఆలోచించి నిర్ధారణచేస్తే ఉపయోగకరంగా ఉంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను

***श्री रंगनाथ राव बोलनवार** (आदिलाबाद) : मिस्टर स्पीकर सर, हमारे सामने सपलिमेंटरी डिमैंड्स पेश किए गए हैं जिनके बारे में हमारे बहुत से मित्रों ने हाउस और फाइनान्स मिनिस्टर साहब के सामने अपने अपने विचार प्रकट किए। इन डिमैंड्स की लिस्ट बहुत लम्बी चौड़ी है। इस में लान्ड रेवेनिव, डिस्ट्रिक्ट एडमिनिस्ट्रेशन, इरिगेशन, शेड्यूल्ड कास्ट्स एन्ड शेड्यूल्ड ट्राइब्स, तकरीबन पूरे डिमान्ड्स बतलाए गए हैं। यह सही है कि ६०-६१ का बजेट प्राविजन जो था वह सफीशेन्ट (Sufficient) न होने की वजह से यह सपलिमेन्टरी बजेट हमारे सामने पेश किया गया है। हमें इस के सिलसिले में कोई हिचकिचाहट या एतेराज़ नहीं है। खर्च करने की जरूरत है मगर साथ ही साथ हम यह देखना चाहते हैं कि हम जो यह पैसा खर्च कर रहे है या करना चाहते है वह सही तौर पर खर्च हो रहा है या नहीं। यह पैसा हमारे डिवलपमेन्ट के लिए और स्टेन्डर्ड आफ लिविंग (Standard of living) को बढ़ाने के लिए खर्च किया जा रहा है या नहीं, हम को यह देखने की जरूरत है। आप डिस्ट्रिक्ट एडमिनिस्टेशन को देखिए। डिस्ट्रिक्ट एडमिनिस्ट्रेशन के सिलसिले में बहुत से मित्रों ने कहा और खासकर अप्पा राव साहब ने भी जो कहा वह बहुत ही सही है। हमारे आदिलाबाद डिस्ट्रिक्ट में १० डिसम्बर ६० से ५ दिन तक वेस्टर्न ज़ोन में गवर्नर का टूर था। उस समय वहाँ के तहसीलदार और वहाँ के डेप्टी कलेक्टर्स क्या किये। वहाँ पूरे तौर पर आदिलाबाद के तहसीलदार वहाँ के हर एक पटवारी से दो दो सौ रुपये और हर एक पटेल से सौ सौ रुपये वसूल किए। किस लिए? आनरेबल हिज एक्सलेन्सी दी गवर्नर के टूर प्रोग्राम के सिलसिले में खर्च करना पड़ता है

यह बतलाकर वह पैसे हासिल किए। इतना ही नहीं। वहाँ पर कुछ बकरियाँ, अण्डे और मुरगियाँ तक नही छोडे हैं। हर मौजे में आदिलाबाद ताल्लुके में फोरसेबली (Forcibly) कलेक्ट (Collect) किये हैं। इतना ही नहीं वहाँ उनके तहसील आफिस मे रेवेनिव इन्सपेक्टर्स और क्लर्क्स जो हैं उनको जो तनख्वाएं देते हैं वह भी उनकी दस्तखत लेकर कलेक्ट कर लिए जिसके सिलसिले में गवर्नर साहब और रेवेनिव मिनिस्टर साहब के पास जहाँ तक मै समझता हू मेमोरेंडम आये हैं। और गवर्नर साहब से यह सवाल किया गया है कि ऐसा ही एडमिनिस्ट्रेशन रहा तो लोग क्या कहेंगे। यही कहेंगे कि जो निजाम गवर्नमेंट के ज़माने में भी नहीं होता था वह आज हम देख रहे हैं। जो निजाम गवर्नमेंट के जमाने मे नहीं देखने में आया उस समय हम जो क्रिटिसिजम करते थे कि हमरा सोशलिस्ट पेटर्न ऐसा रहेगा, वैसा रहेगा, हमार डेमो-क्रेटिक डीसेंट्रलाइज़ेशन ऐसा रहेगा और हम छोटे और बड़े की विसमता को दूर करने के लिए ऐसा करने वाले हैं, उसके बाद मुझे यह देख कर आश्चर्य होता है और अफसोस होता है। वहाँ की पबलिक ने मिनिस्टर के पास और रेवेनिव बोर्ड के पास और कनसर्न लेजिसलेचर्स् के पास शिकायत पेश किये हैं लेकिन इसपर अब तक कुछ नहीं किया गया। और यह सब हमारे गवर्नर की विज़िट के सिलसिले में होता है।

यह बतलाया जाता है कि हरिजनों और ग़रीब लोगों के अभ्योदय के लिये और उनके एकनामिक और सोशल डेवलपमेंट के लिये उन ग़रीबों और लेन्डलेस पुवर्स को ज़मीन दीजायेगी। लेकिन इस सिलसिले में क्या हो रहा है देखिये उस में जो गड़बड़ चल रही है उस संबन्ध में तहसीलदार को रेड हेन्डेड ट्रेप करने के लिये कलेक्टर के पास मै लोगों की तरफ से अपलीकेशन भिजवाया। और मै खुद भी मिला। लेकिन आजतक इस सिलसिले में कुछ नहीं किया गया। वहाँ ग़रीब और लेन्डलेस लोग जो सरकारी गायरान भूमि पर १५,२० साल से काश्त कर ले रहे हैं उनकी बेदखल करके कांग्रेस से डरकर उन लोगों को जिनकी आमदनी काफ़ी है जिनके पास काफी जमीन भी है उनके बच्चों बग़ैरह के नाम पर उनको जमीनात दे रहे हैं। और उनके नाम पट्टा किया जा रहा है। इस संबन्ध में कई शिकायतें किये जाने के बावजूद उसपर कोयी एकशन नहीं लिया जाता। और गवर्नमेंट कांग्रेस की होने की वजह से उसके लोग प्रेशर डालकर जैसा चाहे करवा ले रहे हैं। यह हाल पूरे स्टेट में है और इस को हमारे दोस्तों को तसलीम करना पड़ेगा। मै यह जो एलीगेशंस ठोस तौर पर कर रहा हूँ, मै समझता हूँ कि मिनिस्टर साहब इस बारे में इनविस्टीगेट कर के इस का उत्तर देंगे तो ठीक रहेगा।

इन डिमेंड्स में शेड्यूल्ड कास्ट्स और शेड्यूल्ड ट्राईब्स के लिये एक डिमेन्ड ६१,५६,६०० रुपये का रखा गया है। आप इस बारे में देखिये कि क्या हो रहा है। हमारे चन्द दोस्तो ने हाउस साइट्स के संबन्ध में कई दिक़तों को बतलाया और बतलाया कि यह मसला कई साल से है इस लिये लेन्ड एक्वीजिशन एक्ट में अमेंडमेंट लाया जाना चाहिये ताकि यह मसला कुछ हद तक हल हो। मै इसपर कुछ अधिक नहीं कहना चाहता। लेकिन मै यह बतलाना चाहता हूँ कि यह हरिजन कालोनीज़

और ट्राइब्स वगैरह का काम किस प्रकार चल रहा है। आप देखिये कि आदिलाबाद ब्लाक समिति मे इस का क्या हाल है। पूरे स्टेट में हरिजन कालोनीज के लिये २५,३० लाख रुपये खर्च किये जाते है। आदिलाबाद ब्लाक समिति में उनके १२५ मकानों के लिये ५९,६० के बजेट में ५० हजार रुपये रखे गये। वह पैसा उठाया गया और वह पैसा सरपंचों के हवाले कर दिया गया। कचलापूर, जुम्मा, तिम्मडी, मोगपूर पल्ली, इन्दरधन, वाघापूर और कुछ ओर मवाज़ेआत है जहाँ मकानात बनाने के लिये यह एमाउंट एलाट किया गया है। मगर इससे मकानात नही बने हैं बल्कि यह रखम सरपंचों के हाथ में देदीगई है। यह लोग पञ्चायत समिति की जो किरदी या एकाऊंट बुक रहती है उस में रकम जमा नही किये हैं बल्कि उसको अपने जेब मे ही रख लिये हैं। इस को देढ दो साल होता है और वे इस रकम से अपना प्राइवेट व्यापार मनीलेंडिंग (Money lending) स्वरूप में चला रहे हैं। मै मिनिस्टर साहब से कहूँगा कि वे इस बारे में जवाब दे। जहाँ यह रकम खर्च भी की गई उस सम्बन्ध में मै आदिलाबाद ताल्लुक़े के सारे गॉव का हाल पेश करना चाहता हूँ। इस बारे में मै, एक स्टार्ड कोश्चन (Starred question) भी दिया था। गवर्नमेंट की तरफ से इसी हाउस में यह एशोरेन्स (assurance) दिया गया था कि इस बारे में इनवेसटिगेट करके सामने रखा जायेगा। वहाँ ५७-५८ के बजेट से १६ हज़ार रुपये खर्च करके ३२ मकानात बनाए गए। इन ३२ मकानों मे से एक साल के अन्दर ३० मकानात गिर गये है। इस से पता चलता है कि आप जो इन लोगों के एकनामिक अपलिफ्ट (economic uplift) के लिए और उनके बेकवर्डनेस (backwardness) को दूर करने के लिए कुछ काम करते भी है तो वह किस तरह चल रहा है, उसमें कैसे इरेगुलेरिटीज (irregularities) है। मै समझता हूँ कि मिनिस्टर साहब इन बातो को इनवेस्टिगेट (investigate) करके पूरे एडमिनिस्टेशन मे एक रेडिकल चेंज लायेंगे। और काम को ठीक ढंग से चलाने की कोशिश करेंगे। इसके लिए हर मिनिस्टर के साथ एक कनसलटेटिव कमेटी हो जैसा कि हमारे कुछ दोस्तों ने सुझाव रखा। एक एडवाइजरी कमेटी (Advisory Committee) या कनसलटेटिव कमेटी हो जो काम को अच्छी तरह से चलाने के लिए मिनिस्टर साहब के पास प्रपोजल्स (proposals) रखे। और उनके द्वारा एड-मिनिस्ट्रेशन भी ठीक ढंग से चल सके। और मिनिस्टर को यह मालूम हो कि कहाँ लूप होल्स (loop holes) हैं कहाँ कमजोरी है और कहाँ लोगों के डिमाइन्ड और जरूरतें क्या क्या हैं। ऐसी कमेटी हो तो काम ठीक ढंग से आगे बढ़ सकेगा।

मै यह भी बतलाना चाहता हूँ कि आदिलाबाद डिस्ट्रिक्ट की आबादी १० लाख है जिस में से हरिजनो और ट्राइब्स की आबादी तीन लाख है। आसिफाबाद उटनूर और बोथ यह पूरा ट्राइबल एरिया है। वहाँ उनके डेवलपमेंट के लिए आठ दस साल पहले हेमनड्राइफ के जमाने में कुछ प्रपोजल्स पेश किये थे। इन में कोल्लावार उटनूर रोड, उटनूर आसिफाबाद रोड, और उटनूर कल्डा रोड के प्रपोज़ल्स भी हैं। तकरीबन दस साल से इन रोड्स के लिए बजेट में प्राविजन प्रोवाइन किया जाता रहा है हर साल बराबर १० लाख, १२ लाख, ६ लाख इस तरह रकम रखीजाती है। लेकिन कोई

काम नही किया जाता। इस बात पर जोर दिया जाता रहा कि जो कन्ट्रेक्टर है उस का कानट्रेक्ट खतम करके किसी दूसरे को कानट्रेक्ट दिया जाए। इस एरिया में रोड्स की सख्त जरूरत है। और इस को जल्द से जल्द पूरा किया जाना चाहिए। बात कुछ ऐसी है कि वहाँ कानट्रेक्टर को कुछ ज़्यादा पेमेंट (Payment) कर देने से वह काम नहीं कर रहा है और अब तक पेनडिंग (Pending) मे है। इस साल भी वहाँ रोड्स के लिए साढ़े नौ लाख रुपये रखे गये हैं लेकिन उनको काम में नहीं लाते हुए अब तक सिर्फ ५० हजार या एक लाख रुपया खर्च किया गया है। यह एरिया बेकवर्ड है और इसी तरह वरंगल और खम्मम के भी बेकवर्ड एरियाज हैं। ऐसे एरियाज के सोशियल और एकनामिक डेवलपमेंट के लिए रोड्स जरूरी हैं। इस पर जल्द से जल्द ध्यान देने की जरूरत है।

यही नहीं बल्कि वहाँ के लोगो से गवर्नमेंट आफीसर्स और वतनदार फोर्स्ड लेबर (forced labour) भी लेते हैं। दूसरी तरफ वहाँ मनी लेन्डर्स ग़रीबो को १० रुपये दिये तो मन्थली साढे बारह रुपये वसूल करते है। साल मे १०० रुपये पर ७५ रुपये सूद वसूल करते हैं। इतना ही नहीं हंगाम के समय उनको ग़रीबों से अनाज भी वसूल करलेने की आदत हैं। वे खल्ले पर जाते है और जवार या कपास जो भी हो वह उन ग़रीबो से खींच लेते हैं। इस तरह से लोग और भी तबाह होते जा रहे है। आप उनके डेवलपमेंट की कोशिश करते है मगर वहाँ मनी लेन्डर्स हैं जिन्हें लोग उटनूर में कंगाल बेंक कहते हैं जो ट्राइब्स और हरिजन लोगो को पूरी तरह लूटने की कोशिश करते है। १०० रुपये देकर उसपर ७५ रुपये बयाज लेते है। यह बहुत ही खराब है। इसके लिए उनको कोआप्रेटिव सूसाइटी या क्रेडिट बेंक की सूरत मे कोई फेसिलिटी दीजाये ताकि यह चीज खत्म होजाये।

यहाँ माइनर इरिगेशन पर भी रखम खर्च की गई हैं। आदिलाबाद जंगल का एरिया है। वहाँ गवर्नमेंट लेन्ड्स काफी हैं। जिन लैंड्स पर जंगल नहीं हो सकते वैसे जमीनात भी काफ़ी है। वहाँ आइडियल तौर पर एक कोआप्रेटिव फारमिंग चलाने की भी ज़रूरत है जो उस एरिया में गवर्नमेंट की तरफ से चलाया जाय और जिस को देख कर लोग भी ठीक ठीक ढंग से उसको अपना सके। और लोग वैसे ही अग्रिकलचर करे। उसके अलावा वहाँ कई छोटे छोटे ब्रीच्ड टेंक्स (breached Tanks) है जिनको दुरुस्त करने के लिए पहले के इरिगेशन मिनिस्टर श्री जे. वी. नरसिंग राव को बार बार कहा गया था। उन टेंक्स को जल्द से जल्द बनाने की कोशिश करनी चाहिए। आदिलाबाद की हालत यह है कि वहाँ केवल ४ प्रतिशत एरिया इरिगेटेड है। आदिलाबाद, बोथ, उटनूर, और मदहोल ताल्लुकों मे इरिगेटेड लैंड्स बहुत ही कम है। वहाँ इरिगेशेन फ़ेसिलिटीज को बढाने की सख्त जरूरत है। इसके लिए कम से कम वहाँ के ब्रीच्ड टेंक्स को रिपेर (repair) किया जाय तो लोगों की एक-नामिक कंडीशन कुछ बेहतर हो सकती है। इतना ही नहीं वहाँ एक सातनाला प्राजेक्ट है और मीमसिरी वागू भी है। यह सातनाला प्राजेक्ट फ़ाइव इयर प्लेन में लेने का एशोरेन्स दिया गया था। मगर गवर्नमेंट ने इसको अब तक नेगलेक्ट (neglect) किया है।

इस के बाद गवर्नमेंट के एजूकेशन डिपार्टमेंट को देखिये। माइनारिटीज के एजूकेशन के बारे में गवर्नमेंट की पालिसी किलयर होनी चाहिये। हमारें आदिलाबाद में उर्दु और मराठी बोलने वाले लोग काफी है। वहाँ डिस्ट्रिक्ट कानफरेन्सेस मे भी उर्दू और मराठी बोलने वालों की शिक्षा का प्रबन्ध बेहतर बनाने के लिये कई बार हुकूमत को तवज्जोह दिलाई गई है। इस बारे में केन्द्रीय सरकार की पालिसी भी किलयर है। मगर स्टेट गवर्नमेंट की इस बारे में कोई किलयर पालिसी नज़र नहीं आती। गवर्नमेट को लिंगुस्टिक माइनारिटीज के एजुकेशन के बारे मे अपनी पालिसी किलयर रखनी चाहिये। और उन लोगो के एजुकेशन का पूरा प्रबन्ध उनकी भाषा में करना चाहिए। वहाँ हालत यह है कि आदिलाबाद में एक मराठी गर्ल्स हाई स्कूल है लेकिन उस में कोई ग्रेजवेट टीचर नहीं है। सिर्फ़ मेटिकुलेट या मिडिल ट्रेन्ड मिसट्रेसेस हैं जिसकी वजह से वहाँ मराठी और उर्दु एजुकेशन का स्टेन्डर्ड गिरा हुआ है। इस सिलसिले में गवर्नमेंट को जल्द ध्यान देना चाहिये।

मै यह भी कहना चाहता हूँ कि फुड प्राइसेस आज कल दिन ब दिन बढती ही जा रही हैं। उसकी वजह से साधारण जनता और खास कर एन. जी. ओज़ बहुत परेशान है। वह अपनी तनखावों मे मेनटेन नहीं कर सकते। इसपर विचार करना चाहिये। कम से कम एन. जी. ओज़ के बच्चो को मैट्रिक तक फ्री एजुकेशन (free education) का प्रबन्ध करना चाहिए तो कुछ हद तक उनकी मुशकिलात में कमी हो सकती है। और उनको रिलीफ मिल सकता है।

इतना कहते हुए मै अपना भाषण समाप्त करता हूँ और मुझे जो अपने विचार प्रकट करने का अवसर दिया गया है उसके लिए अध्यक्ष जी का धन्यवाद।

*శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఈ Supplementary Demands పైన చాల మంది గౌరవసభ్యులు మాట్లాడారు. మంచి విషయాలు కూడ చెప్పారు. ముఖ్యంగా సుబ్బారావుగారు కమ్యూనిస్టు తరఫున మాట్లాడుతూ ఏలేటి రిజర్వాయరు సంగతి చెప్పారు పిఠాపురం మెంబరుకూడ దాన్నిగురించి చెప్పారు. ఏలేటి రిజర్వాయరును మూడవప్రణాళికలో include చేసుకొన్నాం. తర్వాత flood control and irrigation scheme ఉన్నది. ఇది ఆ ప్రాంతానికి చాల లాభంగా ఉంటుంది ఇది మూడవ ప్రణాళికలో include చేసి కొంత డబ్బునుకూడ కేటాయించడం జరిగింది. ఇది technical clearance కొరకు C. W. C. P. వారిదగ్గర ఉన్నది. అది తొందరగా లభించగలదని అనుకొంటున్నాము. ఆ విషయం గురించి చెప్పారు. సరే బాగానే ఉన్నది. ఇక వేరే విషయాలు కమ్యూనిష్టు ధోరణిలో మాట్లాడినారు. మామూలుగా ఆ విధంగా మాట్లాడుతూనే ఉంటారు. తప్పేమి ఉన్నది ! Small savings విషయం వద్దన్నారు. అప్పులు వద్దన్నారు, పన్నులు వద్దన్నారు, మళ్ళీ ఏలేటి రిజర్వా

